అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

మంగళవారం 16-5-2023

సమగ్ర తెలుగు దినపత్రిక

నోయిడాలో కిసాన్ మహాపంచాయత్



వివరాలు 2లో

సంపుటి : 9 | సంచిక : 84 | Published from Khammam, Rangareddy, Hyderabad, Karimnagar | www.navatelangana.com | 12 పేజీలు | వెల : 6.50

ఢిల్లీకి కర్నాటకం

సీఎం పదవిపై వీడని సస్పెన్స్ రేసులో డీకే, సిద్ధరామయ్య



- హస్తినలోనే సిద్ధరామయ్య మకాం
- నేడు ఢిల్లీకి ట్రబుల్ షూటర్?

న్యూఢిల్లీ : కర్నాటక తదుపరి సీఎం ఎవరనేదానిపై ఇంకా సస్పెన్స్ వీడలేదు. సీఎం ఎంపిక నిర్ణయాన్ని కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి అప్పగిస్తూ సీఎల్పీ ఇప్పటికే ఏకగ్రీవ తీర్మానాన్ని చేసింది. దీంతో కర్నాటక రాజకీయం ఢిల్లీకి మారింది. సీఎం ఎంపిక విషయంలో రాష్ట్రానికి వచ్చి ఎమ్మెల్యేల అభిప్రాయాలు తీసుకున్న పార్టీ కేంద్ర పరిశీలకులు నివేదికతో ఢిల్లీ వెళ్లారు. ఆ నివేదికను కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు అందజేసినట్టు తెలిసింది. అయితే సీఎం ఎంపికను ఖరారు చేయడానికి ఖర్గే.. యూపీఏ చైర్‌పర్సన్ సోనియా గాంధీ, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని కలవనున్నారు. నేటి (మంగళవారం) సాయంత్రం వరకు సీఎం ఎవరనేదానిపై స్పష్టత వచ్చే అవకాశం ఉన్నదని పార్టీ వర్గాలు వెల్లడించాయి.

సిద్ధరామయ్య ప్రయత్నాలు

ప్రస్తుతం సీఎం రేసులో మాజీ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, కర్నాటక పీసీసీ చీఫ్ డి.కె. శివకుమార్‌లు ఉన్నారు. కాగా, కాంగ్రెస్ అగ్రనాయకత్వాన్ని కలవడానికి సిద్ధరామయ్య సోమవారం మధ్యాహ్నమే బెంగళూరులోని తన నివాసం నుంచి ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. ప్రస్తుతం ఆయన ఢిల్లీలోనే ఉన్నారు. కాంగ్రెస్ నాయకుడు సుబోధ్ కాంత్ సహాయ్‌తో ఆయన సమావేశమయ్యారు. సీఎం పదవి కోసం సిద్ధరామయ్య తన వంతు 2లో..

కాయ్ రాజా కాయ్

నెట్టింట బెట్టింగ్ దందా



బీసీసీఐ ప్రెసిడెంట్‌గా రోజర్ బిన్నీ, సెక్రటరీగా హోంమంత్రి అమిత్ షా కుమారుడు జై షా బాధ్యతలు స్వీకరించాక ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 16వ సీజన్‌లో ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల పంట పండుతోంది. రూ.కోట్లలో బెట్టింగ్‌లకు పాల్పడుతూ యువత గుల్లవుతోంది. చివరికి మహిళలు సైతం బెట్టింగ్ ఊబిలో కూరుకుపోవడం ఆందోళన కలిగిస్తోంది. ఆఫ్‌లైన్ బెట్టింగ్‌రాయుళ్లపై పోలీసు నిఘా ఉన్నా ఆన్‌లైన్ యాప్‌లపై ఎలాంటి నియంత్రణ లేకపోవడంతో యువత చిత్తవుతున్నారు. రూ.లక్షల్లో అప్పులు తెచ్చి మరీ ఈ బెట్టింగ్‌లకు పాల్పడుతున్నారు. పైగా ఈ యాప్‌లను ప్రముఖ క్రికెటర్లు ప్రమోట్ చేస్తుండటంతో వెర్రి వ్యామోహంలో యూత్ కొట్టుకుపోతుంది. యూపీఐ, జీ పే, ఫోన్ పే, పేటీఎం, వీసా, మాస్టర్ కార్డు.. ద్వారా డిజిటల్ బెట్టింగ్ లావాదేవీలు కొనసాగించే అవకాశం ఉండటంతో బెట్టింగ్ మోజులో పడి యూత్ లూటీ అవుతోంది. ఖమ్మం, కరీంనగర్ వంటి ప్రధాన పట్టణాలతోపాటు ముంబయి, ఢిల్లీ, హైదరాబాద్, విజయవాడ వంటి నగరాలన్నీ ఈ బెట్టింగ్‌లకు కేంద్రాలుగా మారాయి.

- బిన్నీ, జై షా హయాంలో ఆన్‌లైన్ క్రికెట్ యాప్‌ల జోరు
- ఐపీఎల్‌లో కాసుల గలగల... కోట్లలో దోపిడీ
- పోలీసుల నిఘా వైఫల్యం
- మెట్రోసిటీల్లో బుకీలు
- ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ ఎలా వీలైతే అలా..



నవతెలంగాణ-ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

గెట్ బోనస్ పేరుతో అనేక యాప్‌లు పుట్టుకొచ్చాయి. ఒకింత బెట్టింగ్ పెట్టి.. మూడింతలు సంపాదించొచ్చనే ప్రచారంతో ఆకట్టుకుంటున్నాయి. 10 క్రిక్, 7 క్రిక్, ప్లే స్ట్రైయిర్, లీఆన్, కాసినో డేస్, క్రిక్‌బాబా, 4రాబెట్, విన్‌డాడీ, రాజా బెట్స్, మెగా పారీ, 22 బెట్, బ్లూ చిప్, బెట్ టిల్ట్, బెట్ వే, పారీ మ్యాచ్, 1ఎక్స్‌బెట్, బెట్ 818, గురుబాయ్, డ్రీమ్ 11.. ఇవే కాదు ఇంకా వందల సంస్థలు రకరకాల బెట్టింగ్ ఆఫర్‌లతో యూత్‌ను మాయచేసి దోచేస్తున్నాయి. రోజువారీ కూలి పనిచేసుకునే యువత మొదలు ప్రభుత్వ, ప్రయివేటు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగుల వరకు ఈ బెట్టింగ్ మాయలో పడి డబ్బులు పోగొట్టుకుంటున్నారు. చైన్‌సిస్టమ్ ద్వారా ఒకరి నుంచి మరొకరు ఐడీలు తీసుకుని బెట్టింగ్‌కు పాల్పడుతున్నారు. ఇవన్నీ అధికారిక బెట్టింగ్ సంస్థలు కావడంతో యువత ఈ ప్లాట్‌ఫామ్‌ను ఉపయోగించుకొని రూ.వందల నుంచి రూ.లక్షల వరకు కోల్పోతున్నారు.

బురిడీ కొట్టిస్తున్న బుకీలు

ముఖ్యంగా బెట్టింగ్‌లో బుకీల మాయాజాలం కొనసాగుతోంది. బాల్ బాల్‌కు బెట్టింగ్.. మ్యాచ్ ఎవరు గెలుస్తారు..? ఏ బ్యాట్స్‌మెన్ ఎన్ని పరుగులు చేస్తాడు..? ఏ బౌలర్ ఎన్ని వికెట్లు పడగొడతాడు..? ఏ ఓవర్‌లో వికెట్ పడుతుంది..? మొదట బ్యాటింగ్ చేసిన జట్టు ఎన్ని పరుగులు చేస్తుంది..? ఇలా ఒకటేమిటి ఒక్క మ్యాచ్‌కు సంబంధించే అనేక రకాలుగా బెట్టింగ్ తంతు కొనసాగుతోంది. ఇంజినీరింగ్, డిగ్రీ, ఇంటర్మీడియెట్ విద్యార్థులకు రూపాయికి పది రూపాయలు ఇస్తామని చెప్పి బెట్టింగ్ ఊబిలోకి దించుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో యువత పొద్దస్తమానం కష్టపడి సాయంత్రమైతే చాలు బెట్టింగ్ 2లో..

గల్లీ నుంచి ఢిల్లీకి పాకిన దందా...

ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన క్రికెట్‌గా పేరొందిన ఐపీఎల్... ఆటగాళ్లకు, ప్రాంఛైజీలకు కాసుల వర్షం కురిపిస్తుండగా క్రికెట్‌ను ఆరాధించే యువత పాలిట శాపంగా మారింది. గల్లీ నుంచి ఢిల్లీ వరకు ఇది పాకింది. ఎక్కడో ముంబై, ఢిల్లీ, పుణెలాంటి రాష్ట్రాల్లో కూర్చుని మన రెండు తెలుగు రాష్ట్రాల్లోని వారితో ఫోన్‌లో సంభాషిస్తూ రూ. కోట్లలో గుట్టు చప్పుడు కాకుండా ఆన్‌లైన్ ట్రాన్స్‌ఫర్ల ద్వారా బుకీలు కాజేస్తున్నారు. బెట్టింగ్ ద్వారా బుకీలు దోచుకోవడం తప్ప ఒక్కరూ సంపాదించింది లేదు.

యాప్‌లను నియంత్రించలేం..

ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ బెట్టింగ్ ఏదైనా నిఘా పెడుతున్నాం. మా దృష్టికి వస్తే చర్యలు తీసుకుంటున్నాం. అయితే బెట్టింగ్ యాప్‌లపై పోలీసు నియంత్రణ ఏమీ ఉండదు. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా పరిధిలో ఇవి ఉంటాయి కాబట్టి మేము ఏమీ చేయలేం.

- వై.వెంకటేశ్వర్లు, టాస్క్‌ఫోర్స్ ఏసీపీ, ఖమ్మం

నిరుద్యోగులను మోసం చేసిందే మోడీ

తొమ్మిదేండ్లలో 18 కోట్ల ఉద్యోగాలు ఏవీ..?

- బీజేపీ నాయకులకు దమ్ముంటే ఢిల్లీలో నిరుద్యోగ మార్చ్ చేయాలి
- రాష్ట్ర ప్రభుత్వ సుస్థిరపాలనతో పెట్టుబడుల వెల్లువ
- రాబోయే ఎన్నికల్లో 100 సీట్లతో హ్యాట్రిక్ పక్కా
- ఫ్యాక్స్‌కాన్ కంపెనీతో 40 వేల మందికి ఉపాధి : ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్
- రంగారెడ్డి జిల్లా కొంగరకలాన్‌లో ఫ్యాక్స్‌కాన్ కంపెనీ నిర్మాణాలకు శంకుస్థాపన



నవతెలంగాణ- రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని, తొమ్మిదేండ్లలో 18 కోట్ల ఉద్యోగాలు ఇవ్వకుండా నిరుద్యోగులను మోసం చేసిందని ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ విమర్శించారు. రాష్ట్రంలో నిరుద్యోగ మార్చ్ చేస్తున్న బీజేపీ నాయకులు దమ్ముంటే మోడీపై నిరుద్యోగ ...9లో

కార్పొరేట్, మత శక్తులకు గుణపాఠం

- కర్నాటక ఫలితాలపై ఏఐఏడబ్ల్యూయూ ప్రధాన కార్యదర్శి బి.వెంకట్
- 'ఉపాధి', ప్రజాపంపిణీ వ్యవస్థ మెరుగు కోసం దేశవ్యాప్త ఉద్యమం



వివరాలు 9లో..

17న బీఆర్ఎస్ ఎల్పీ సమావేశం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బీఆర్ఎస్ పార్టీ కీలక సమావేశాన్ని మే 17న (బుధవారం) నిర్వహించనున్నది. బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ అధ్యక్షతన పార్టీ శాసన సభాపక్షం, పార్లమెంటరీ పార్టీ సమావేశం కానున్నాయి. ఈ సమావేశానికి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, లోక్‌సభ, రాజ్యసభ సభ్యులు హాజరు కానున్నారు. తెలంగాణ ఆవిర్భావ ఉత్సవాలను పార్టీ శ్రేణులు ఘనంగా జరిపేలా.. ఆ సమావేశంలో కేసీఆర్ దిశా నిర్దేశం చేయనున్నారు. కర్ణాటక ఎన్నికల ఫలితాలపై చర్చించే అవకాశం ఉంది. నవంబర్ లేదా డిసెంబర్ నెలలో ఎన్నికలకు నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉన్నందున ఎన్నికల రోడ్ మ్యాప్‌పై చర్చించవచ్చని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి.

ఆ ఘర్షణలు బీజేపీ కుట్రే

లీసెస్టర్‌లో మైనారిటీలపై దాడులకు ప్రేరేపించారు

- దుష్ప్రచారాలతో విద్వేషాలు రేకెత్తించారు
- 'డెయిలీ మెయిల్' సంచలన కథనం



లండన్ : గత సంవత్సరం బ్రిటన్‌లోని లీసెస్టర్‌లో జరిగిన హింసాత్మక జాతి ఘర్షణలకు బీజేపీయే కారణమంటూ డెయిలీ మెయిల్ పత్రిక సంచలనాత్మక కథనాన్ని ప్రచురించింది. వారాంతంలో ప్రచురితమైన ఈ వార్త ప్రకారం... బీజేపీ ప్రవచించే హిందూ జాతీయతావాదం, మతపరమైన, జాతిపరమైన మైనారిటీలను లక్ష్యంగా చేసుకుంటోంది. సమాజంలో తీవ్ర అశాంతిని సృష్టిస్తున్నది. దీనిలో భాగంగానే... గత వేసవిలో ముస్లిం యువతతో ఘర్షణలకు దిగాల్సిందిగా బీజేపీకి సన్నిహితంగా ఉండే శక్తులు బ్రిటన్‌లోని హిందువులను ప్రేరేపించారు. ఈ శక్తులు క్లోజ్ వాట్సప్ గ్రూపులను ఉపయోగించుకొని, హిందూ నిరసనకారులను సమీకరించి, వారు వీధుల్లోకి వచ్చేలా ప్రోత్సహించారనడానికి ఆధారాలు ఉన్నాయని బ్రిటన్ భద్రతా దళానికి చెందిన సభ్యుడొకరు తెలిపారు. భారత హిందూ జాతీయతావాదులు ప్రైవేటు సోషల్ మీడియా పోస్టులను వినియోగించడం బ్రిటన్ వ్యవహారాలలో జోక్యం చేసుకోవడమే అవుతుందని ఆయన హెచ్చరించారు. 'ఇప్పటి వరకూ ఈ తరహా రాజకీయాలు గుజరాత్‌కే పరిమితమయ్యాయి. తమ పార్టీ అభ్యర్థులు ఎన్నికలలో విజయం సాధించడానికి ప్రధాని నరేంద్ర మోడీ, బీజేపీలు ఈ ఎత్తుగడలు అవలంబించాయి' అని ఆయన వ్యాఖ్యానించారు. భారత్‌తో వాణిజ్య ఒప్పందం ...9లో

ఖర్గేకు సమన్లు

భజరంగ్‌దళ్ కేసులో జారీచేసిన పంజాబ్ కోర్టు



పంజాబ్ : రూ.100 కోట్ల పరువు నష్టం కేసులో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గేకు పంజాబ్ కోర్టు సమన్లు జారీ చేసింది. జులై 10న కోర్టు ముందు హాజరుకావాలని సంగ్రూర్ జిల్లా కోర్టు ఖర్గేను ఆదేశించింది. ఇటీవల జరిగిన కర్నాటక అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఆర్ఎస్ఎస్ అనుబంధ సంస్థ విశ్వహిందూ పరిషత్ యువజన విభాగమైన భజరంగ్ దళ్‌ను నిషేధిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. భజరంగ్ దళ్ అని పేరు పెట్టి, కాంగ్రెస్ తన మ్యానిఫెస్టోలో మెజారిటీ లేదా మైనారిటీ వర్గాల మధ్య శత్రుత్వం లేదా ద్వేషాన్ని ప్రోత్సహించే సంస్థలను నిషేధిస్తామని హామీ ఇచ్చింది. ఈ నేపథ్యంలో నిషేధిత ఇస్లామిక్ సంస్థ పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా (పీఎఫ్ఐ)తో భజరంగ్‌దళ్‌ను పోల్చినందుకు 9లో..

మండుటెండలు

45 డిగ్రీలకుపైనే ఉష్ణోగ్రతలు

నవతెలంగాణ బ్యూరో- హైదరాబాద్

భానుడి ప్రతాపంతో ఎండలు మండిపోతున్నాయి. రాష్ట్రంలోని చాలా ప్రాంతాల్లో 45 డిగ్రీలకు పైనే ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. తీవ్ర ఉక్కపోత ఉండటంతో వాతావరణ శాఖ చెబుతున్నదానికంటే ఒకటెండ్రు డిగ్రీల ఎండ ఎక్కువే ఉన్న భావన కలుగుతున్నది. సోమవారం నాడు నల్లగొండ జిల్లా దామరచర్లలో అత్యధికంగా 45.3 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రత రికార్డయింది. రాబోయే ఐదు రోజుల పాటు ఉష్ణోగ్రతలు ఇదే రీతిలో ఉంటాయనీ, కొన్ని ప్రాంతాల్లో రెండు, మూడు డిగ్రీల ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం కూడా ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఉష్ణోగ్రత 45 డిగ్రీలు దాటడంతో మధ్యాహ్నం పూట వేడిగాల్పులు వీస్తున్నాయి. వీటి తీవ్రత క్రమంగా పెరిగే అవకాశముంది. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లోని సింగరేణి కోల్ బెల్ట్ ఏరియాల్లో ఎండలు ఎక్కువగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో అత్యవసరమైతే గానీ పనుల మీద బయటకు వెళ్లొద్దనీ, చిన్నపిల్లలు, వృద్ధులు విషయంలో ఎక్కువ జాగ్రత్తలు తీసుకోవాలి. ఓవైపు విపరీతమైన ఎండలు, మరోవైపు తీవ్ర ఉక్కపోతతో వడదెబ్బ కేసులు పెరుగుతున్నాయి. మంచిర్యాల జిల్లాలో ఓ కానిస్టేబుల్ వడదెబ్బతో చనిపోయారు.

పేదల ఇండ్లు నేలమట్టం

ఐలాపురం, ఐలాపురం తండాలో వెయ్యి ఇండ్ల కూల్చివేత

- కొనుక్కున్న స్థలాల్లో ఇండ్లు నిర్మించుకున్న పేదలు
- ఇంటి నెంబర్ ఇచ్చి పన్ను వసూలు చేసిన గ్రామ పంచాయతీలు
- ట్రాన్స్‌ఫార్మర్లు, స్తంభాలేసి ఇంటికి మీటర్లు పెట్టిన విద్యుత్ శాఖ
- అసైన్డ్ భూమైతే.. అనుమతులెట్లా ఇచ్చారని బాధితుల ప్రశ్న..



నవతెలంగాణ- మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

వారంతా పేదలు.. కయాకష్టం చేసి దాచుకున్న డబ్బుతో ఇంటి స్థలం కొనుక్కొని ఇల్లు కట్టుకున్నారు.. వారికి గ్రామ పంచాయతీ ఇంటి నెంబర్లు ఇచ్చింది.. ఇంటి పన్ను కూడా చెల్లిస్తున్నారు. విద్యుత్ శాఖ ట్రాన్స్‌ఫార్మర్లు, స్తంభాలేసింది. దరఖాస్తు చేసుకున్న వాళ్లకు ఇంటి మీటర్లు ఇచ్చారు. కాలనీల్లో రోడ్లు వేశారు. గుడి నిర్మాణానికి ప్రజా ప్రతినిధులు శంకుస్థాపన చేశారు. అసైన్డ్ భూమిని వెంచర్లు చేసి ప్లాట్లు అమ్మే సంగతి పంచాయతీ కార్యదర్శి, వీఆర్‌ఓ, వీఆర్‌ఏలకే కాదు సర్పంచ్, రెవెన్యూ అధికారులు, పోలీసులు, ఎమ్మెల్యే వరకు అందరికీ తెలుసు. ఎనిమిదేండ్లు కావస్తున్నా ఏనాడూ అడ్డుకోని అధికార యంత్రాంగం అర్థరాత్రి వచ్చి ఇండ్లను నేలమట్టం చేసింది. దాంతో 2లో..

వేసవి సెలవుల్లో ఇంటర్ తరగతులు...

కార్పొరేట్ విద్యాసంస్థల్లో నిబంధనలు బేఖాతర్

- నారాయణ కాలేజీ యాజమాన్యం మరింత దూకుడు
- ఫస్టియర్ విద్యార్థులకూ బోధన షురూ
- చోద్యం చూస్తున్న ఇంటర్ బోర్డు
- గుర్తింపు రద్దు చేయాల్సిందే : ఎస్ఎఫ్ఐ డిమాండ్







నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో కార్పొరేట్ విద్యాసంస్థలు నిబంధనలకు పాతరేస్తున్నాయి. వేసవి సెలవుల్లో ఇంటర్ విద్యార్థులకు తరగతులు నిర్వహించొద్దంటూ ఇంటర్ బోర్డు ఆదేశాలు జారీ చేసింది. కానీ వాటిని కార్పొరేట్ విద్యాసంస్థలు బేఖాతర్ చేస్తున్నాయి. వేసవి సెలవుల్లో నిబంధనలకు విరుద్ధంగా యథేచ్ఛగా తరగతులను నిర్వహిస్తున్నాయి. హైదరాబాద్‌లోని దిల్‌షుక్‌నగర్, హిమాయత్‌నగర్, అమీర్‌పేట, ఎస్ఆర్ నగర్, మాదాపూర్, కూకట్‌పల్లి వంటి ప్రాంతాల్లోని కాలేజీల్లో తరగతులు సాగుతున్నట్టు సమాచారం. ఈ విషయంలో కాలేజీ నారాయణ విద్యాసంస్థల యాజమాన్యం మరింత దూకుడుగా వ్యవహరిస్తున్నది. అక్రమ పద్ధతులకు పాల్పడుతున్నది. వేసవి సెలవుల్లో ఆడుతూ పాడుతూ గడపాల్సిన విద్యార్థులను తరగతి గదులకే పరిమితం చేస్తూ వారి జీవితాలతో చెలగాటమాడుతున్నది. మానసిక ఉల్లాసం లేకుండా చేస్తున్నది. ఇంటర్ ప్రథమ సంవత్సరం అడ్మిషన్ల ప్రక్రియ సోమవారం నుంచి ప్రారంభమైన విషయం తెలిసిందే. కానీ నారాయణ విద్యాసంస్థలో అడ్మిషన్ల ప్రక్రియ గతేడాది డిసెంబర్ నుంచే ప్రారంభమైంది. ఆకర్షణీయమైన ప్రకటనలు ఇస్తూ విద్యార్థులకు గాలం వేస్తున్నది. ముందే సీటు రిజర్వ్ చేసుకుంటే రాయితీలు కల్పిస్తామంటూ పీఆర్వోల ద్వారా విద్యార్థుల తల్లిదండ్రులకు సమాచారం ఇస్తున్నది. దీంతో విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని సీట్లను ముందే రిజర్వ్ చేసుకుంటున్నారు. అయితే పదో తరగతి ఫలితాలు రాకముందు నుంచే ఇంటర్ ఫస్టియర్ విద్యార్థులకు తరగతులను నిర్వహిస్తున్నట్టు తెలిసింది. గతంలోనూ వేసవి సెలవుల్లో తరగతులు నిర్వహించిన కాలేజీలపై ఇంటర్ బోర్డు చర్యలు తీసుకున్నది. అయినా ఏటా నిబంధనలకు విరుద్ధంగా తరగతులను నిర్వహించడం షరామామూలుగా సాగుతున్నది. బోర్డు నిబంధనలను, ఆదేశాలను ఏమాత్రం లెక్కచేయకుండా ముందుకు సాగుతుండడం గమనార్హం. నిబంధనలను 9లో..

పేదల ఇండ్లు నేలమట్టం

(మొదటిపేజీ తరువాయి)

ప్లాట్‌కొని ఇండ్లు కట్టుకున్న వేలాది మంది రోడ్డున పడ్డారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మండలం ఐలాపురం, ఐలాపురం తండా గ్రామ పంచాయతీ పరిధిలోని సర్వే నెంబర్ 119లో సుమారు 1200 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. గిరిజనులకు అప్పట్లో కొంత భూమిని అసైన్డ్ చేయగా.. వారు ఆ భూముల్ని సాగు చేసుకున్నారు. అమీన్‌పూర్ ప్రాంతం శరవేగంగా అభివృద్ధి చెందుతూ వస్తోంది. మున్సిపాలిటీ పక్కనే ఐలాపురం, ఐలాపురం తండా గ్రామాలున్నాయి. అక్కడ గజం స్థలం ధర రూ.50 వేలపైనే ఉంది. గిరిజనులు తమకు అసైన్డ్ చేసిన భూముల్ని కుటుంబ ఆర్థిక అవసరాలు బాగలేక పిల్లల చదువులు, పెళ్లిండ్ల కోసం అమ్ముకున్నారు. వాటిని కొందరు రియల్టర్లు ప్లాట్లుగా చేసి విక్రయించారు. ఎనిమిదేండ్లుగా ఆ రెండు గ్రామ పంచాయతీల పరిధిలో ప్లాట్ల విక్రయాలు కొనసాగుతున్నాయి. మొదట్లో గజం ధర రూ.2 వేలుండేది. ఇప్పుడు రూ.10 వేలైంది. ఏపీ, తెలంగాణకు చెందిన పలు జిల్లాల నుంచి హైదరాబాద్‌కు వలసలొచ్చి బతుకుతున్న ఆటో, క్యాబ్ డ్రైవర్లు, చిరువ్యాపారాలు చేసే వాళ్లు, కంపెనీలు, ఇండ్లల్లో పనిచేసే వాళ్లు అక్కడ ఇంటి స్థలం కొనుగోలు చేశారు. చాలా ఏండ్ల పాటు ఎవరూ అభ్యంతరం తెలపలేదు. దాంతో వారంతా స్వంత ఇండ్లను నిర్మించుకున్నారు. ఇండ్లు కట్టుకున్న వారిలో 60 శాతం మంది పాలమూరు ప్రాంతానికి చెందిన పేదలే ఉన్నారు.

చీకట్లో ఇండ్లు నేలమట్టం

సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఎ.శరత్ ఆదేశాల మేరకు అమీన్‌పూర్ తహసీల్దార్ దశరథతో పాటు మరో పది మంది తహసీల్దార్లు, పోలీసులు గత శనివారం రాత్రి జేసీబీ, ఇటాచీలను పెట్టి పేదలు కట్టుకున్న ఇండ్లను కూల్చి వేశారు. ఎలాంటి నోటీసులూ, ముందస్తు సమాచారం ఇవ్వకుండానే ఇండ్లను కూల్చివేయడంతో నివాసముండే వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఐలాపురం రోడ్డు వైపున ఉన్న ఇండ్లన్నీ ప్రస్తుతం నేలమట్టమయ్యాయి. ఐలాపురం తండాలో ఇండ్లు కట్టుకున్న నిరుపేదల్లో.. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన ఆటో, క్యాబ్, ఇతర వాహన డ్రైవర్లు ఉన్నారు. వారి సొంత ఊర్లో ఉన్న భూములు ప్రాజెక్టు కింద ముంపునకు పోవడంతో ప్రభుత్వం ఇచ్చిన నష్టపరిహారం డబ్బులు తెచ్చి ప్లాట్లు కొని ఇండ్లు కట్టుకున్నారు. వాళ్ల ఇండ్లను నేలమట్టం చేసే సరికి గుండెలవిసేలా రోధిస్తున్నారు.

ఎనిమిదేండ్లుగా అందరికీ తెలిసే జరుగుతుంది

ఐలాపురం, ఐలాపురం తండా గ్రామ పంచాయతీల్లో అసైన్డ్ భూముల్ని వెంచర్లు చేసి అమ్ముతున్న విషయం అందరికీ తెలుసు. స్థానిక గ్రామపంచాయతీ సర్పంచ్‌లు, అధికార పార్టీ నాయకులు ముందుండి గిరిజన రైతుల భూముల్ని అమ్మిచ్చారనే ఆరోపణలు ఉన్నాయి. మధ్యవర్తులు రియల్టర్లుగా మారి వివిధ ప్రాంతాల నుంచి వలసొచ్చి బతుకుతున్న పేదలను నమ్మించి తక్కువ ధరకే ఇస్తున్నామంటూ కట్టబెట్టారు. పట్టా భూములు గజం ధర రూ.50 వేలు ఉండగా అసైన్డ్ భూముల్లో పది వేలకే వస్తుందన్న ఆశతో పేదలు కష్టపడి పోగేసుకున్న సొమ్ముతో ప్లాట్లు కొన్నారు. భూములు మావే అంటూ రైతులు, మేం అండగా ఉంటాం ఎవరూ రారని చెప్పి స్థానిక నాయకులను నమ్మించి ప్లాట్లను కట్టబెట్టారు. వీఆర్‌ఓ, వీఆర్‌ఎలు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, అసైన్డ్ భూముల అమ్మకాలు జరుగుతుంటే ఏనాడూ అడ్డుకోలేదు. సర్పంచ్, ఎంపీటీసీ, ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎమ్మెల్యే వరకు ప్రజా ప్రతినిధుల సహకారంతోనే ప్లాట్ల క్రయవిక్రయాలు జరిగాయని వారు చెబుతున్నారు.

అసైన్డ్ భూమైతే అనుమతులెట్లిచ్చింద్రు

అసైన్డ్ భూముల్లో ఇండ్లు కట్టుకోవడం నేరమని అధికారులు మా ఇండ్లు కూల్చివేశారు. అసైన్డ్ భూములైతే అనుమతులు ఎట్లా ఇచ్చారని బాధితులు నిలదీస్తున్నారు. ఎనిమిదేండ్లుగా ప్లాట్ల కొనుగోళ్లు జరుగుతున్నా పట్టించుకోలేదు. రెండు గ్రామ పంచాయతీల్లో అసైన్డ్ భూముల్లో కట్టుకున్న ఇండ్లకు గ్రామ పంచాయతీ నుంచి ఇంటి నెంబర్ ఇచ్చింది. పంచాయతీ కార్యదర్శి పంచాయతీ రికార్డుల్లో పేరు నమోదు చేశారు. అట్టి నెంబర్‌తో ఇంటి పన్నులు కూడా చెల్లిస్తున్నారు. ఇల్లు కట్టుకుని కరెంట్ కోసం దరఖాస్తు చేసుకుంటే విద్యుత్ శాఖ అధికారులు ఐలాపురం తండాలో ట్రాన్స్‌ఫార్మర్ వేశారు. కరెంట్ స్తంభాలు నాటి విద్యుత్ లైన్ వేశారు. కాలనీలో రోడ్లు వేసింద్రు.. అని వివరించారు.

59 జీవో కింద క్రమబద్ధీకరణ చేయాలి: నర్సింహ, బాధితుడు, ఐలాపురం తండా

ప్రభుత్వం 59 జీవో కింద తమ ప్లాట్లను కూడా క్రమబద్ధీకరణ చేయాలి. ప్రభుత్వ భూమిలో ఇల్లు కట్టుకుంటే నామినల్ ఫీజుతో రెగ్యులర్ చేస్తున్న ప్రభుత్వం తమ ఇండ్లను మాత్రం ఎందుకు కూల్చి వేస్తుంది. నిరుపేదలమైన తాము తక్కువ ధరకు ప్లాట్లు ఇస్తుంటే కొనుగోలు చేశాం. అప్పులు చేసి ఇళ్లు కట్టుకున్నం. అర్ధరాత్రి వచ్చి కూలగొట్టి రోడ్డున పడేసింద్రు. మాకు కోర్టు వివాదాలు తెల్వదు. ప్రభుత్వం తమకు న్యాయం చేయాలి. వందల కుటుంబాలు వీధిన పడ్డాయి. జీవితాంతం కష్టపడి పోగేసిన సొమ్ముతో కట్టిన ఇంటిని నేలపాలు చేసింద్రు. మా కుటుంబాలు బతికేదెట్ల. అప్పుడే వద్దని చెబితే మేం కొనేవాళ్లం కాదు.

ఎటువంటి అనుమతుల్లేవు: దశరథ, తహసీల్దార్, అమీన్‌పూర్

ఐలాపూర్, తండా భూములు కోర్టు పరిధిలో ఉన్నాయి. అక్కడ ఎలాంటి నిర్మాణాలూ చేయడానికి వీల్లేదు. అక్రమ లేవుట్లలో ప్లాట్లు కొని ప్రజలు ఇబ్బంది పడొద్దు. వివాదాస్పద భూముల్లో ఎలాంటి అనుమతుల్లేకుండా నిర్మాణాలు చేస్తే చర్యలు తీసుకుంటాం.

బాధితులకు న్యాయం చేయాలి: నర్సింహారెడ్డి, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు

ఐలాపురం, ఐలాపురం తండాలోని అసైన్డ్ భూముల్లో ప్లాట్లుకొని ఇండ్లు కట్టుకున్న పేదలకు న్యాయం చేయాలి. అక్కడ ప్లాట్ల విక్రయాలు జరిగింది. ఇండ్లు కట్టుకున్న విషయాలన్నీ అధికారులకు తెలుసు. ఎప్పటి నుంచో నిర్మాణాలు జరుగుతున్నా ఏనాడూ అడ్డుకోలేదు. పైగా ఇంటి నెంబర్, కరెంట్ మీటర్లు ఇచ్చింద్రు. మధ్యవర్తుల మాటలు నమ్మి పేదలు ఇండ్లు కట్టుకున్నారు. వారి ఇండ్లను కూల్చివేయడం వల్ల లక్షల్లో నష్టపోయారు. వారందరికీ న్యాయం చేయాలి. ప్రభుత్వ భూముల కబ్జాలపై కఠినంగా ఉండటమంటే ఇండ్లు కట్టిన తర్వాత కూల్చివేయడం కాదు. ముందే భూముల రక్షణకు చర్యలు తీసుకోవాలి. పేదలకు ఇండ్ల స్థలాలు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం మరో పక్క కట్టుకున్న ఇండ్లను కూల్చివేయడం అన్యాయం.

గ్రూప్ సీ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కేంద్ర ప్రభుత్వ పరిధిలోని వివిధ విభాగాల్లో ఉన్న లోయర్ డివిజన్ క్లర్క్, జూనియర్ సెక్రటరియేట్ అసిస్టెంట్, డాటా ఎంట్రీ ఆపరేటర్ల పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైంది. ఈ మేరకు సోమవారం స్టాఫ్ సెలక్షన్ కమిషన్ ఒక ప్రకటన విడుదల చేసింది. అర్హత, ఫీజు చెల్లింపు తదితర వివరాల కోసం కమిషన్ వెబ్‌సైట్‌లో చూడొచ్చు. ఆన్‌లైన్ దరఖాస్తులకు జూన్ ఎనిమిది వరకు గడువుండగా, అదే నెల 10 వరకు ఫీజు చెల్లించవచ్చు.

భజరంగ'బలి' మొదలు పెట్టిన మోడీ

- మోడీ కంటే భిన్నమైన పరిపాలన రాష్ట్రంలో అందించాలి
- హుస్నాబాద్‌లో కచ్చితంగా సీపీఐ జెండా ఎగరాలి : సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ



నవతెలంగాణ - హుస్నాబాద్ రూరల్

ప్రధాని పదవిలో ఉన్న మోడీ కర్నాటక ఎన్నికల ప్రచారంలో జైభజరంగబలి అనడం సిగ్గుచేటని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ, జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. లౌకిక తత్వానికి కట్టుబడతానని రాజ్యాంగంపై ప్రమాణం చేసిన మోడీ.. ఇప్పుడు మతం పేరుతో తాత్కాలికంగా జనాన్ని రెచ్చగొట్టి ఓట్లు వేయించుకుని అధికారంలోకి రావచ్చేమో కానీ అట్లాంటి అడ్డగోలు గడ్డి తినాల్సిన అవసరం కమ్యూనిస్టులకు లేదని చెప్పారు.

సిద్దిపేట జిల్లా మండల కేంద్రమైన హుస్నాబాద్‌లో సోమవారం రాత్రి జరిగిన సీపీఐ బహిరంగ సభలో వారు మాట్లాడారు. మోడీ గడ్డం ఎంత పెరిగిందో, గ్యాస్ ధర అంత పెరిగిందన్నారు. బీజేపీ అండతోనే దేశంలో కుబేరులు నల్లదనాన్ని తెల్లదనంగా మార్చుకుం టున్నారని విమర్శించారు. జీఎస్టీలో కార్పొరేట్ వాళ్లకు పన్నులు తగ్గించి, సామాన్యులు వాడే వస్తువులపై పన్నుల శాతాన్ని పెంచారన్నారు. పెండ్లి చేసుకొని భార్యను వదిలేసిన ప్రధాని మోడీకి దేశంలో 30 మంది దత్తపుత్రులున్నారని ఎద్దేవా చేశారు. పార్లమెంట్ నుంచి రాహుల్ గాంధీని అన్యాయంగా తొలగిస్తే.. కర్నాటకలో ప్రజలు మోడీని తరలించారన్నారు. గాంధీని చంపిన గాడ్సే నోటి నుంచి వచ్చినవారు మోడీ.. అలాంటి మోడీ పాలనలో దేశమంతా ముక్క చెక్కలు అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ముగ్గురు మహిళలు కనిపించకుండా పోయారని కేరళపై సినిమా తీయించారు.. కానీ 46 వేల మంది గుజరాత్‌లో కనబడకుండా పోయినా ఏమీ చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మన్ కీ బాత్‌లో మోడీ వంద అబద్ధాలు ఆడుతున్నారని, దేశాన్ని కాపాడుకోవాలంటే మోడీ పోవాల్సిందేనని అన్నారు. భూస్వాములకు న్యాయం చేయడానికే ముఖ్యమంత్రి కేసీఆర్ ధరణి పోర్టల్ తీసుకువచ్చాడన్నారు. రాష్ట్రంలో ఉన్న సమస్యలను గాలికి వదిలేసి, కేవలం మోడీపై పోరాడుతున్నామన్న సీఎం కేసీఆర్ వైఖరి సరికాదన్నారు. దేశంలోని బీజేపీ వ్యతిరేక శక్తులను సమైక్యపరిచి, కార్యాచరణ రూపొందించాలన్నారు.కమ్యూనిజం పుట్టింది మనిషి కోసం.. మనిషి బాగుండాలని కోరుకునే సిద్ధాంతం కమ్యూనిజానిదని చెప్పారు. అధికారంలో లేకపోయినా కేంద్రంలో, రాష్ట్రంలో వచ్చిన ప్రతి హక్కు, ప్రతి చట్టం, భూసంస్కరణలు, సింగరేణి ఏదైనా సరే కమ్యూనిస్టుల వల్లనే వచ్చాయని తెలిపారు. దౌర్జన్యాలను సహించని వారెవరైనా కమ్యూనిస్టు అవుతాడన్నారు. కమ్యూనిస్టులది వీర చరిత్ర అన్నారు. కమ్యూనిస్టు పార్టీ నడుస్తా ఉంటదనీ.. నడుస్తూనే ఉంటదనీ, దానికి కాలం చెల్లదు.. కాలానికే దిక్సూచి చూ పెట్టేది కమ్యూనిజం అన్నారు. బతికున్నంతకాలం కమ్యూనిస్టులుగా బతుకుదాం ఎర్ర జెండాను సంతోషంగా ముద్దాడుదామని పిలుపునిచ్చారు. మరో ప్రపంచం ఆకలి దప్పులు లేని, అసమానతలు లేని మరో ప్రపంచం మనకోసం ఉందన్నారు. ఈసారి హుస్నాబాద్‌లో కచ్చితంగా సీపీఐ జెండా ఎగరాలని ఆకాంక్షించారు.

కాయ్ రాజా కాయ్

(మొదటిపేజీ తరువాయి)

వైపు చూస్తోంది. ఆన్‌లైన్‌లో పరిచయమైన ఫ్రెండ్స్ ద్వారా తెలిసిన బుకీలు.. మొబైల్ నంబర్‌లకు ఫోన్లు చేసి ఆ రోజు గేమ్ స్వరూపంపై విశ్లేషణ చేసి బెట్టింగ్‌కు దించుతున్నారు. బెట్టింగ్‌లో అనుభవజ్ఞులైన కొందరికి వీరే తొలుత పెట్టుబడి పెడుతున్నారని సమాచారం. రూ.50వేలు, రూ.లక్ష వరకు బెట్టింగ్‌కు పాల్పడే వ్యక్తి సామర్థ్యానికి అనుగుణంగా ముందస్తు అప్పులు ఇస్తున్నారని తెలిసింది. బెట్టింగ్‌కు పాల్పడిన వ్యక్తి ఆ రోజు మ్యాచ్‌కు రూ.5వేల బెట్టింగ్ పెట్టి రూ.10వేల వరకు రాబడితే దానిలో ఫిఫ్టీ ఫిఫ్టీ ప్రాతిపదికన వీరు ముందస్తు పెట్టుబడి పెడుతున్నట్టు సమాచారం. అది కోల్పోతే మాత్రం ఆ తర్వాత సొమ్మును వడ్డీతో సహా చెల్లించాల్సి ఉంటుంది. ఇలాంటి ఒప్పందాల కారణంగా స్థానిక యువత అప్పుల పాలవుతున్నట్టు సమాచారం.

నెట్టింటే సర్వం..!

శాస్త్రసాంకేతికత అభివృద్ధి దృష్ట్యా గడిచిన కొన్నేండ్లుగా ఆన్‌లైన్‌లోనే సర్వం కానిచ్చేస్తున్నారు. ఒకప్పుడు సంపన్న వర్గాలకే పరిమితమైన ఈ బెట్టింగ్ వ్యసనం ఇప్పుడు పేద, మధ్యతరగతి వర్గాలకూ పాకింది. రోజు కూలీ రూ. 300 నుంచి 500 వరకు సంపాదించే సామాన్యుడు కూడా ఈ రొంపిలో చిక్కుకున్నాడు. రూ. వందకు వెయ్యి... వెయ్యికి పదివేలు అనే బుకీల మాయ మాటలకు ప్రలోభ పడి అప్పుల పాలవుతున్నారు. స్నేహితులు, వడ్డీ వ్యాపారస్తులు, ఆన్‌లైన్ యాప్‌ల్లో అప్పులు తీసుకుని బెట్టింగ్‌కు పాల్పడుతున్న ఉదంతాలున్నాయి. ఖమ్మంలోని కమాన్‌బజార్, కస్బాబజార్‌లోని పలు దుకాణాల్లో పనిచేస్తున్న సేల్స్ గర్ల్స్, కొత్తగూడెం, ఇల్లెందు సింగరేణి పారిశ్రామిక ప్రాంతాల్లోని మహిళలు కొందరు బెట్టింగ్‌కు పాల్పడుతున్నట్టు పోలీసు వర్గాల సమాచారం.

ఢిల్లీకి కర్నాటకం

(మొదటిపేజీ తరువాయి)

ప్రయత్నాలను కొనసాగిస్తున్నారు.

పార్టీ అధిష్టానమే నిర్ణయం తీసుకుంటుంది : డి.కె శివకుమార్

సోమవారం పుట్టినరోజు జరుపుకుంటున్న కర్నాటక కాంగ్రెస్ ట్రబుల్ షూటర్ డి.కె శివకుమార్ సైతం ఢిల్లీకి వెళ్లడానికి సిద్ధమయ్యారు. అయితే, చివరి నిమిషయంలో తన పర్యటనను ఆయన రద్దు చేసుకున్నారు. అనారోగ్యం కారణంగానే ఢిల్లీకి వెళ్లటం లేదని ఆయన చెప్పారు. దీంతో ఆయన ఢిల్లీ పర్యటనను రద్దు చేసుకోవటం రాజకీయాల్లో చర్చకు దారి తీసింది.

ఆ తర్వాత తాను నేడు (మంగళవారం) ఢిల్లీకి వెళ్లడానికి ప్రయత్నిస్తానని బెంగళూరులో ఆయన చెప్పారు. తామంతా ఒకటేననీ, అంతా కలిసే పని చేస్తామని డి.కె శివకుమార్ తెలిపారు. సీఎల్పీ ఏకగ్రీవ తీర్మానం చేసినందున అధిష్టానమే నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని డి.కె శివకుమార్ అన్నారు. తన కర్తవ్యాన్ని నిర్వర్తించానని చెప్పారు. నా నాయకత్వంలో 135 స్థానాలు సాధించానని తెలిపారు. కాగా, సోమవారం రాత్రి ఢిల్లీలోని ఖర్గే నివాసానికి డి.కె శివకుమార్ సోదరుడు డి.కె సురేశ్ చేరుకున్నారు.



సీఎల్పీ ఏకగ్రీవ తీర్మానం

సీఎల్పీ సమావేశం ఆదివారం రాత్రి బెంగళూరులోని ఒక హోటల్‌లో జరిగింది. సోమవారం ఉదయం 1.30 గంటల వరకు ఈ సమావేశం సాగింది. ఈ సమావేశానికి 135 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో పాటు మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి సుశీల్ కుమార్ షిండే, పార్టీ నాయకులు జితేంద్ర సింగ్, దీపక్ బబరియా లు పరిశీలకులుగా హాజరయ్యారు. పార్టీ నాయకులు సిద్ధరామయ్య, డి.కె శివకుమార్, కె.సి వేణుగోపాల్, జైరాం రమేశ్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు ఈ సమావేశానికి హాజరయ్యారు. అయితే, డి.కె శివకుమార్ మద్దతుదారులు సమావేశం జరుగుతున్న హోటల్ బయట 'డి.కె శివకుమార్ సీఎంగా కావాలి' అంటూ నినాదాలు చేశారు. సీఎం ప్రమాణస్వీకారానికి తేదీని ఈనెల 18గా డేట్ ఫిక్స్ చేసిన విషయం విదితమే. దీంతో నిర్దేశిత తేదీ దగ్గర పడుతున్న తరుణంలో సీఎం ఎంపిక ఇంకా ఖరారు కాకపోవటం తీవ్ర ఉత్కంఠను రేపుతున్నది.

నోయిడాలో కిసాన్ మహా పంచాయత్

- రైతులకు న్యాయం చేయాలని డిమాండ్
- ప్రభుత్వం మోసం చేసింది : బృందాకరత్
- పరిష్కారం లభించే వరకు ఉద్యమం కొనసాగుతుంది : హన్నన్ మొల్లా



న్యూఢిల్లీ : గత 21 రోజులుగా ఆందోళన చేస్తున్న గ్రేటర్ నోయిడా రైతులు సోమవారం అఖిల భారత కిసాన్ సభ (ఏఐకేఎస్) ఆధ్వర్యంలో నోయిడా అథారిటీ అధికార కార్యాలయం ఎదుట కిసాన్ మహాపంచాయత్ నిర్వహించారు. ఇందులో 39 గ్రామాల ప్రజలు పాల్గొనగా, అందులో మహిళలు పెద్ద సంఖ్యలో ఉన్నారు. పంచాయతీకి రైతులు జైత్‌పూర్ రౌండ్ బౌట్ నుంచి విప్రో రౌండ్‌బౌట్ మీదుగా పికెట్ ప్రదేశానికి చేరుకున్నారు. మహాపంచాయతినుద్దేశించి సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యురాలు, మాజీ పార్లమెంటు సభ్యులు బృందాకరత్ మాట్లాడారు. స్థానిక రైతులకు ప్రభుత్వం, అధికారులు ద్రోహం చేశారనీ, వారికి సరైన హక్కులు, కనీస సౌకర్యాలు కల్పించలేదని అన్నారు. అధీకృత భూమి కోసం రైతులు ఉద్యమిస్తున్నారనీ, రైతుల హక్కుల కోసం తమ పార్టీ పోరాడుతోందని అన్నారు. ఐద్వా జాతీయ ప్రధాన కార్యదర్శి మరియం ధావలే, ఐద్వా ఢిల్లీ కార్యదర్శి ఆశాశర్మ మాట్లాడుతూ.. రైతుల ఉద్యమానికి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. పోరాటంలో వారికి అండగా నిలుస్తామని చెప్పారు.

పరిష్కారం లభించే వరకు ఉద్యమం కొనసాగుతుంది : హన్నన్ మొల్లా

మహాపంచాయతీని ఉద్దేశించి ఆందోళన చేస్తున్న రైతులతో మాజీ ఎంపీ, ఏఐకేఎస్ ఉపాధ్యక్షులు హన్నన్ మొల్లా మాట్లాడారు. రైతుల డిమాండ్లను గౌరవప్రదంగా పరిష్కరించే వరకు ఉద్యమం కొనసాగుతుందని అన్నారు. కిసాన్ సభ జిల్లా కార్యదర్శి రూపేష్ వర్మ, కన్వీనర్ వీర్ సింగ్ నగర్, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు గంగేశ్వర్‌దత్ శర్మ మాట్లాడుతూ అధికార యంత్రాంగం రైతులకు అన్యాయం చేస్తోందని, రైతు హక్కుల పోరాటానికి కార్మిక సంఘం సిఐటియు అండగా ఉందన్నారు. కిసాన్ మహాపంచాయత్‌లో సిఐటియు నాయకులు రాంసాగర్, లతాసింగ్, పూనమ్ దేవి, ముఖేష్ కుమార్ రాఘవ్, గంగేశ్వర్ దత్ శర్మ, రామ్ స్వరత్, సునీల్ పండిత్, హుకుమ్ సింగ్ తదితరుల ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో సిఐటియు కార్మికులు, కార్మికులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో వీధి వ్యాపారుల కార్మిక సంఘం నాయకులు రామశంకర్‌పాల్, అమిత్ రస్తోగి, హరి గుప్తా నేతృత్వంలో పదుల సంఖ్యలో వీధి వ్యాపారులు కూడా పాల్గొన్నారని రూపేష్ వర్మ తెలిపారు.

ధాన్యం కొనుగోళ్లపై రైతుల ఆందోళన

మిల్లుల్లో దిగుమతి జాప్యంపై ఆవేదన

- తరుగు దోపిడీపై ఆగ్రహం

నవతెలంగాణ - శంకరపట్నం/ భువనగిరిరూరల్

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కాంటా.. మిల్లుల్లో దిగుమతి చేసుకోవడంలో జాప్యం, తరుగు పేరుతో దోపిడీపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అదేవిధంగా రేపు మాపంటూ కాంటాలు వేయకుండా జాప్యం చేయడాన్ని నిరసిస్తూ సోమవారం కరీంనగర్, యాదాద్రిభువనగిరి జిల్లాల్లో రాస్తారోకో చేశారు.





కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండల కేంద్రంలో వరంగల్ - కరీంనగర్ ప్రధాన రహదారిపై రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. కేశవపట్నం వ్యవసాయ మార్కెట్‌లో, ఐకేపీ సెంటర్ల ద్వారా కొనుగోలు చేసిన వడ్లను నాలుగు రోజులుగా మిల్లర్లు దించుకోకుండా ఆలస్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఐకెపి సెంటర్లలో బస్తాకు రెండు కిలోలు అధికంగా తూకం వేస్తున్నారని చెప్పారు. తూకం వేసిన వడ్లను ట్రాక్టర్ల లోడుతో వస్తే మిల్లర్ల యజమానులు దిగుమతిలో జాప్యం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల ఆందోళన సమాచారం తెలుసుకున్న తహసీల్దార్ గూడూరి శ్రీనివాసరావు అక్కడికి చేరుకుని వారితో మాట్లాడారు. ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. దీంతో రైతులు రాస్తారోకో విరమించారు.

తరుగు పేరుతో మిల్లర్ల దోపిడీ

ఆరుగాలం కష్టపడి పండించిన పంటను కోసి ఆరబెట్టి నాణ్యతతో మిల్లులకు పంపిస్తే, మిల్లర్లు దోపిడీ చేస్తున్నారని అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. నాణ్యత ఉన్న ధాన్యాన్ని బి-గ్రేడ్ అంటూ మోసం చేస్తున్నారని యాదాద్రిభువనగిరి జిల్లా బీబీనగర్ మండలం మాదారం గ్రామ రైతులు కలెక్టరేట్ ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడారు. పంట చేతికి వచ్చేసరికి వరుణుడు నేలపాలు చేశాడన్నారు. మిగిలిన వరిని కోసి కొనుగోలు కేంద్రాలకు తరలించామన్నారు. అక్కడ ధాన్యాన్ని తూర్పారబెట్టిన తర్వాత వ్యవసాయ అధికారులు పరిశీలించి ఏ-గ్రేడు సర్టిఫికెట్ ఇచ్చారని చెప్పారు. ఈ ధాన్యాన్ని లారీల్లో 750 బస్తాలను కన్యకాపరమేశ్వరి రైస్‌మిల్లుకు పంపించామన్నారు. ఈ మిల్లుకు మాదారం, రామలింగంపల్లి, ఇంద్రియాల గ్రామాలను కేటాయించారన్నారు. మిల్లర్లు ఈ ధాన్యం బాలేదని, బీ-గ్రేడ్‌గా తీసుకుంటామని ఒకసారి, మరోసారి క్వింటాల్‌కు కిలోల తరుగు తీస్తామని బెదిరిస్తున్నారన్నారు. లారీ లోడ్‌కు 7.50క్వింటాళ్ల తరుగు ఎలా వస్తుందని ప్రశ్నించారు. ఈ విషయమై తాము కలెక్టర్‌కు, డీసీఓకు సమాచారం అందించామన్నారు. మిల్లరు మాత్రం "నువ్వు కలెక్టర్ కార్యాలయానికి వెళ్లావు కదా.. నీ లోడ్ అసలే ఖాళీ చేయబోం" అని బెదిరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మాదారం ఐకేపీ కేంద్రానికి మరో మిల్లును కేటాయించాలని కోరారు. వెంటనే కన్యకా పరమేశ్వరి యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సెంటర్ ఇన్‌చార్జి ఆర్.మంగ, బీబీనగర్ పీఏసీఎస్ చైర్మెన్ మెట్టు శ్రీనివాసరెడ్డి, డైరెక్టర్ మధునాయక్, రైతులు ముత్యాలు, అంజిరెడ్డి, దామోదర్‌రెడ్డి, భగవాన్‌రెడ్డి, కాంతారెడ్డి పాల్గొన్నారు.

వర్సిటీ కాంట్రాక్టు అధ్యాపకులను క్రమబద్ధీకరించండి

సీఎం కేసీఆర్‌కు తమ్మినేని లేఖ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులను క్రమబద్ధీకరించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం డిమాండ్ చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్‌రావుకు సోమవారం ఆయన లేఖ రాశారు. రాష్ట్రంలోని 12 విశ్వవిద్యాలయాల్లో 2,100 ఖాళీలున్నప్పటికీ 1,335 మంది అధ్యాపకులు మాత్రమే పనిచేస్తున్నారని తెలిపారు. 1,335 మంది కాంట్రాక్టు అధ్యాపకులు 25 ఏండ్ల నుంచి విధుల్లో ఉన్నారని వివరించారు. 2015లో రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 16 ప్రకారం వారికి తగిన అర్హతలున్నప్పటికీ నేటికీ ఆ దిశగా అవసరమైన చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు. కొంతమేరకు ధ్రువపత్రాల పరిశీలన పూర్తిచేసినప్పటికీ రెగ్యులరైజేషన్ ప్రక్రియను ప్రభుత్వం పెండింగ్‌లోనే ఉంచిందని తెలిపారు. జీవో నెంబర్ 16 ప్రకారం డిగ్రీ, పాలిటెక్నిక్ కళాశాలల్లోని కాంట్రాక్టు అధ్యాపకుల సర్వీసులను ప్రభుత్వం రెగ్యులరైజ్ చేసిందని గుర్తు చేశారు. కానీ, అదే తరహాలో అర్హులైన విశ్వవిద్యాలయాల కాంట్రాక్టు అధ్యాపకుల సమస్య పరిష్కారం కాలేదని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వ ఉన్నత విద్యాభివృద్ధికి, విద్యార్థులను తీర్చిదిద్దడంలోను, పరిశోధనారంగంలోను వారు ఎనలేని కృషి చేస్తున్నారని తెలిపారు. కావున రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులను తక్షణమే క్రమబద్ధీకరణకు చర్యలు తీసుకోవాలని కోరారు.

19న సుందరయ్య వర్ధంతి సందర్భంగా 38వ స్మారకోపన్యాసం

- ముఖ్య అతిథి లోక్‌సభ రిటైర్డు సెక్రటరీ జనరల్ పీడీటీ చారి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఈ నెల 19న పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సందర్భంగా 38వ స్మారకోపన్యాసాన్ని హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సాయంత్రం 6గంటలకు నిర్వహించనున్నట్టు ఎస్వీకే మేనేజింగ్ కమిటీ కార్యదర్శి ఎస్ వినయ్‌కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎస్వీకే ట్రస్ట్ చైర్మెన్ బీవీ రాఘవులు అధ్యక్షతన 'భారత పార్లమెంటరీ ప్రజాస్వామ్యం-సవాళ్లు, రాజ్యాంగ విలువలు' అంశంపై లోక్‌సభ రిటైర్డు సెక్రటరీ జనరల్ పీడీటీ చారి స్మారకోపన్యాసం చేస్తారని పేర్కొన్నారు.

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిష్కారంలో వివక్ష తగదు

- జాతీయ ఎస్సీ కమిషన్ వైస్‌చైర్మెన్ అరుణ్ హల్దార్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిష్కారంలో ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు తగిన శ్రద్ధ చూపటం లేదనీ, ఇలా వివక్ష చూపటం తగదని జాతీయ ఎస్సీ కమిషన్ వైస్‌చైర్మెన్ అరుణ్ హల్దార్ అన్నారు. సోమవారం హైదరాబాద్‌లోని దిల్‌కుష్ గెస్ట్‌హౌస్‌లో విలేకర్ల సమావేశాన్ని నిర్వహించారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిష్కారం, వివిధ సంక్షేమ కార్యక్రమాల అమలు తీరుపై ఆయన సమీక్షించారు. పలువురు బాధితుల నుంచి వినతి పత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలకు మనసుసుండాల్సేగానీ..కేసుల్ని తక్షణం పరిష్కారం చేయొచ్చన్నారు. వివక్షకు తావులేకుండా న్యాయం వైపే మొగ్గుచూపాలని అధికారులకు సూచించారు. ఎస్సీ, ఎస్టీలకు వ్యతిరేకంగా ఉద్యోగులు ప్రవర్తిస్తే వారి ఉద్యోగానికే ముప్పు వాటిల్లుతుందని హెచ్చరించారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిష్కారంలో సుప్రీం కోర్టు నిర్దేశించిన మార్గదర్శకాలను తూచా తప్పకుండా పాటించాలన్నారు. ఫిర్యాదులు నమోదైన వెంటనే వాస్తవాలను క్షుణ్ణంగా విశ్లేషించి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దళితులపై దాడులు, ఇతర ఘటనలు జరిగిన సమయంలో జిల్లా యంత్రాంగం ఆయా ప్రాంతాలకు వెళ్లి తక్షణమే స్పందిస్తే చాలా కేసులు అక్కడికక్కడే పరిష్కారవుతాయన్నారు. తమిళనాడు రాష్ట్రం సత్వరమే ఈ కేసులను చట్టబద్ధంగా పరిష్కారం చేస్తున్నదని గుర్తుచేశారు.

తమిళనాడు తరహా తాటి ఉత్పత్తుల కేంద్రం

కల్లుగీత కార్పొరేషన్ చైర్మెన్ పల్లె రవికుమార్

- చెన్నైలోని నీరా తయారీ, సీపీపీపీఐ కేంద్రాలను సందర్శించిన బృందం



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మన రాష్ట్రంలోనూ గీత వృత్తి అభివృద్ధి చేసేందుకు తమిళనాడు తరహాలో తాటి ఉత్పత్తులకు సంబంధించిన కేంద్రాలను ఏర్పాటు చేస్తామని కల్లుగీత కార్పొరేషన్ చైర్మెన్ పల్లె రవికుమార్‌గౌడ్ అన్నారు. సెంట్రల్ పామ్‌గర్ అండ్ పామ్ ప్రొడక్ట్స్ ఇన్‌స్టిట్యూట్(సీపీపీపీఐ)లోని ఉత్పత్తుల గురించి తెలుసుకున్నామని తెలిపారు. గౌడ సామాజిక తరగతికి లబ్ది చేకూరేవిధంగా ఈ తరహా కేంద్రాల ఏర్పాటుకు కృషి చేస్తామని చెప్పారు. ఈ పర్యటనకు సంబంధించి ఓ నివేదికను కూడా ప్రభుత్వానికి అందజేస్తామని తెలిపారు. పల్లె రవికుమార్ ఆధ్వర్యంలో బీసీ కమిషన్ సభ్యులు కిశోర్‌గౌడ్, కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ఉదయ్‌ప్రకాశ్ సోమవారం తమిళనాడులో పర్యటించారు. చెన్నై నగర శివారులోని మాధవవరంలో ఉన్న సీపీపీపీఐ, తమిళనాడు పామ్ డెవలప్‌మెంట్ బోర్డు నిర్వహిస్తున్న అగ్మోర్‌లోని నీరా కేంద్రాన్ని సందర్శించారు. తాటి చెట్టు ఆకులు, మట్టలు, కల్లు నుంచి తాటి బెల్లం, తాటి షుగర్, నీరా, అలంకరణ తదితర వస్తువుల తయారీ యూనిట్లను పరిశీలించారు. అక్కడ శిక్షణ పొందుతున్న విద్యార్థులతో స్వయంగా మాట్లాడి అందుకు సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు. సంస్థ అసిస్టెంట్ డైరెక్టర్ ప్రభాకరన్, సీనియర్ ఎగ్జిక్యూటివ్ వీఎస్.రావు రాష్ట్ర బందానికి సంస్థలోని వివిధ యూనిట్ల పనితీరు, ఉత్పత్తుల గురించి వివరించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో కల్లు గీత కార్మికులకు ఆర్థికంగా చేయూతనిచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్దిష్టమైన చర్యలను చేపట్టిందన్నారు. కల్లుగీత కార్మికులకు రూ.5లక్షల బీమా(గీతన్న బీమా) త్వరలో ప్రారంభించనున్నట్టు వెల్లడించారు. రూ.12 కోట్లతో అత్యాధునిక సౌకర్యాలతో హైదరాబాద్‌లో నీరా కేఫ్ ఏర్పాటు చేశామని తెలిపారు. వైన్స్ షాపుల్లో గౌడలకు 15 శాతం రిజర్వేషన్ కలిపించామని గుర్తుచేశారు. కల్లుగీత వత్తిదారుల సంక్షేమం కోసం ప్రత్యేకంగా పెన్షన్ విధానం ప్రవేశపెట్టామని తెలిపారు. రాబోయే రోజుల్లో గౌడ సామాజిక తరగతి సంక్షేమం, భద్రత కోసం మరిన్ని చర్యలు చేపట్టేందుకు కృషి చేస్తున్నామని వివరించారు.

పాండు హత్య కేసులో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయండి

- సిటీ పోలీసులకు జాతీయ ఎస్సీ కమిషన్ ఆదేశం.

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలో లాలాపేటకు చెందిన పాండు హత్య కేసులో ఎస్సీ ఎస్టీ అట్రాసిటి కేసు ఎందుకు నమోదు చేయలేదని సిటీ పోలీసులను జాతీయ ఎస్సీ కమిషన్ వైస్ చైర్మెన్ డాక్టర్ అరణ్ హలార్ నిలదీశారు. సోమవారం హైదరాబాద్‌లోని దిల్‌ఖుష్ గెస్ట్ హౌస్‌లో పలు ఎస్సీ కేసులను విచారించారు. ఈ సందర్భంగా మొదటి కేసుగా పాండు హత్య కేసును దళిత బహుజన ఫ్రంట్ (డీబీఎఫ్) రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన కమిషన్ దృష్టికి తీసుకెళ్ళారు. కమిషన్ వైస్ చైర్మెన్ స్పందిస్తూ హత్య కేసులో ఎందుకు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేయలేదని ప్రశ్నించారు. వెంటనే ఎస్సీ , ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేయలాని ఆదేశించారు. బాధిత కుటుంబానికి నష్టపరిహారం అందించాలని అధికారులను ఆదేశించారు.

రాష్ట్రంలో 102 డయాలసిస్ సెంటర్లు

- పట్నంతో అవసరమే లేకుండా చేశాం: మంత్రి హరీశ్‌రావు ట్వీట్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

డయాలసిస్ సేవల కోసం హైదరాబాద్‌కే వెళ్లాలనే పరిస్థితులకు చరమగీతం పాడామని వైద్యారోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు తెలిపారు. ఈ మేరకు సోమవారం ఆయన ట్వీట్ చేశారు. డయాలసిస్ సెంటర్లను మూడు నుంచి 102కు పెంచామని గుర్తుచేశారు. సిర్పూర్ కాగజ్ నగర్, ఏటూరు నాగారం వంటి మారుమూల ప్రాంతాలకు సైతం డయాలసిస్ సేవలందుతున్నాయని తెలిపారు. ఇన్ఫెక్షన్లు సోకకుండా దేశంలోనే తొలిసారిగా సింగిల్ యూజ్ డయలైజర్ పద్ధతి అనుసరిస్తున్నామనీ, రోగులపై ఆర్థిక భారం పడకుండా ఆసరా పింఛన్, ఉచిత బస్ పాస్ సౌకర్యం కల్పించామని తెలిపారు.

అమ్మకు డాక్టర్ ...నాకు రాజకీయం ఇష్టం

గవర్నర్ తమిళిసై



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

"నాకు రాజకీయాలంటే బాల్యం నుంచే ఇష్టం. అమ్మ బలవంతంతోనే డాక్టరయ్యారు. పాఠశాల ఉపాధ్యాయులు భవిష్యత్తులో ఏమి కావాలనుకుంటున్నారు? అని విద్యార్థులను అడిగినప్పుడు నేను రాజకీయ నాయకురాలిని కావాలనుకుంటున్నానని చెప్పాను. ఇదే విషయాన్ని ఆ టీచర్ మా అమ్మతో చెప్పారు. మా అమ్మ ఇంటికి తీసుకెళ్లి రాజకీయాలంటే కుదరదు. డాక్టర్ కావాల్సిందేనని బలవంతం చేసింది. అమ్మ ఇష్టం మేరకు డాక్టరయ్యాను. నా ఇష్టం మేరకు రాజకీయ నాయకురాలినయ్యాను... " అంటూ రాష్ట్ర గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందర రాజన్ వ్యాఖ్యానించారు.

సోమవారం హైదరాబాద్‌లోని రాజ్‌భవన్ కమ్యూనిటీ హాలులో నేషనల్ బుక్ ట్రస్ట్ (న్యూఢిల్లీ) సహకారంతో రాజ్‌భవన్ ఏర్పాటు చేసిన రీడ్ ఇండియా - లీడ్ ఇండియా కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పఠనం అలవాటు చేసుకోవాలనీ, ఆ అలవాటు విద్యార్థులను నాయకులుగా మారుస్తుందనీ, పోటీ ప్రపంచాన్ని తట్టుకుని నిలబడే శక్తినిస్తుందని తెలిపారు.

తన తండ్రి తనకు బహుకరించిన స్వామి వివేకానంద, తమిళ పద్య కారుడు భారతీయార్ పుస్తకాలు స్ఫూర్తినిచ్చాయని ఆమె చెప్పారు. ఆ పుస్తకాలు తనలో ఆత్మవిశ్వాసాన్ని నింపాయనీ, ఇప్పటికీ ప్రతి రోజు కనీసం ఒక గంట పాటు చదువుకుంటానని తెలిపారు. ప్రతి ఇంట్లో ఒక బుక్ రూం పెట్టుకోవాలని సూచించారు. చదువు ద్వారా వచ్చే జ్ఞానంతో సమాజంలో సంస్కరణలు తెచ్చే శక్తి సిద్ధిస్తుందన్నారు. అనంతరం ప్రధాని మోడీ రాసిన ఎగ్జామ్ వారియర్స్ పుస్తకాలను విద్యార్థులకు పంపిణీ చేశారు.

వీఓఏల సమస్యల్ని పరిష్కరించాలి

- న్యాయమైన డిమాండ్ల కోసం సమ్మె చేస్తుంటే పట్టదా?
- రాష్ట్ర సర్కారు వెంటనే జోక్యం చేసుకోవాలి : సీఐటీయూ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న ఐకేపీ వీఓఏల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జె.వెంకటేశ్, తెలంగాణ ఐకేపీ వీఓఏ ఉద్యోగుల సంఘం (సీఐటీయూ అనుబంధం) రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఎస్వీ.రమ, ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.రాజ్‌కుమార్, ఎం.నగేశ్, సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు వై.సోమన్న డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు సోమవారం హైదరాబాద్‌లోని సెర్ప్ కార్యాలయంలో డైరెక్టర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఏప్రిల్ 17 నుంచి నిరవధికంగా జరుగుతున్న వీఓఏల సమ్మెలో ప్రభుత్వం జోక్యం చేసుకుని వారి న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని కోరారు. గ్రామాల్లో మహిళలు అభ్యున్నతికి పాల్పడటంతో పాటు అనేక సంక్షేమ పథకాల అమలులో వీఓఏలు కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. అలాంటి వారిపట్ల రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరించడం తగదని హితవు పలికారు. వీఓఏలను వెంటనే సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి రూ.26 వేల వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. వారికి రూ.10 లక్షల సాధారణ బీమా, ఆరోగ్య బీమా సౌకర్యాలు కల్పించాలని కోరారు. వారికి సెర్ప్ నుంచి ఐడీ కార్డులివ్వాలన్నారు. గ్రామ సంఘం గ్రేడింగ్‌తో సంబంధం లేకుండా ప్రతి నెలా వేతనాలు వీఓఏల వ్యక్తిగత ఖాతాలకు చెల్లించాలన్నారు. జాబ్‌చార్టుతో సంబంధం లేని ఆన్‌లైన్ పనులు చేయించొద్దని డిమాండ్ చేశారు. వీఓఏలపై మహిళా సంఘాల ఒత్తిడి ఎక్కువగా ఉన్నందున ఎస్‌హెచ్‌జీలకు వీఎల్‌ఆర్, అభయహస్తం డబ్బులు చెల్లించాలని కోరారు. ఎస్‌హెచ్‌జీ, వీఏ లైవ్ మీటింగ్‌లను రద్దు చేయాలనీ, అర్హులైన వీఓఏలకు సీసీలుగా పదోన్నతి కల్పించాలని డిమాండ్ చేశారు.

అరాచక సర్కారుపై జనజైత్రయాత్ర

- నారా లోకేష్ యువగళం పాదయాత్ర
- 100 రోజుల వేడుకలు



నవతెలంగాణ-హైదరాబాద్

యువగళం పాదయాత్ర అరాచక సర్కారుపై జనజైత్రయాత్రగా చరిత్రలో నిలిచిపోతుందని టీడీపీ నేతలు అభిప్రాయపడ్డారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం వందరోజులు పూర్తయిన నేపథ్యంలో పాదయాత్ర విశేషాలతో టీడీపీ నేత కేశినేని శివనాథ్(చిన్ని) ప్రత్యేక సంచిక తీసుకొచ్చారు. శ్రీశైలం నియోజకవర్గం బోయరేవుల క్యాంప్ సైట్ వద్ద సోమవారం యువనేత నారా లోకేష్ ' జనహృదయమై నారా లోకేష్' పేరుతో తెచ్చిన ప్రత్యేక సంచికను టీడీపీ తెలంగాణ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కాసాని కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు రావుల చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ మంత్రి పీతల సుజాత, మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి, మాజీ మంత్రి ఏరాసు ప్రతాప్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బీదా రవిచంద్ర యాదవ్, ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి , శ్రీశైలం నియోజకవర్గం ఇన్‌ఛార్జీ బుడ్డా రాజశేఖర్ రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎంఎస్ రాజు, దూండి రాకేష్, యువగళం మీడియా కో ఆర్డినేటర్ బీవీ. వెంకట రాముడు, తెలంగాణ తెలుగు యువత అధ్యక్షుడు పొగాకు జైరాం చందర్, తెలుగు మహిళా తెలంగాణ అధ్యక్షురాలు బి.షకీలా రెడ్డి, తెలంగాణ రాష్ట్ర యువ నాయకులు కాసాని వీరేశ్, టీటీడీపీ మీడియా కో-ఆర్డినేటర్ బియ్యని సురేష్, భాష్యం ప్రవీణ్, ఇతర నేతలు పాల్గొన్నారు.

రేపే పాలిసెట్

- నిమిషం ఆలస్యమైనా నో ఎంట్రీ
- 1.05 లక్షల మంది దరఖాస్తు
- 296 పరీక్షా కేంద్రాల ఏర్పాటు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో పాలిటెక్నిక్ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే పాలిసెట్ రాతపరీక్ష బుధవారం జరగనుంది. ఇందుకు సంబంధించి అధికారులు సర్వంసిద్ధం చేశారు. ఈ మేరకు రాష్ట్ర సాంకేతిక విద్యా శిక్షణా మండలి (ఎస్‌బీటీఈటీ) కార్యదర్శి డాక్టర్ సి శ్రీనాథ్ సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. బుధవారం ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1:30 గంటల వరకు ఈ ప్రవేశ పరీక్షను నిర్వహిస్తామని తెలిపారు. దీని ద్వారా రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రయివేటు పాలిటెక్నిక్ కాలేజీల్లో ఇంజినీరింగ్, నాన్ ఇంజినీరింగ్ డిప్లొమా కోర్సులతోపాటు వ్యవసాయ, ఉద్యానవన, వెటర్నరీ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాలను కల్పిస్తామని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 296 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. 58,468 మంది అబ్బాయిలు, 47,188 మంది అమ్మాయిలు కలిపి మొత్తం 1,05,656 మంది అభ్యర్థులు ఈ పరీక్షకు దరఖాస్తు చేశారని వివరించారు. పాలిసెట్‌కు హాజరయ్యే అభ్యర్థులు పరీక్ష ప్రారంభానికి గంట ముందునుంచే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. నిమిషం ఆలస్యమైనా పరీక్షా కేంద్రాల్లోకి అనుమతి ఉండబోదని స్పష్టం చేశారు. అభ్యర్థులు వారి వెంట హెచ్‌బీ బ్లాక్ పెన్సిల్, ఏరేసర్, బ్లూ లేదా బ్లాక్ పెన్ తీసుకుని రావాలనీ, హాల్‌టికెట్ మీద ఫొటో ముద్రించని వారు ఒక పాస్‌పోర్టు సైజు ఫొటో, ఆధార్ కార్డును వెంట తెచ్చుకోవాలని సూచించారు. పరీక్షా కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతి ఉండబోదని స్పష్టం చేశారు.

నేటినుంచి మోడల్ స్కూళ్లలో ఇంటర్ ప్రవేశాలు

- ఆన్‌లైన్‌లో దరఖాస్తులకు ఆహ్వానం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని మోడల్ స్కూళ్లలో ఇంటర్ ప్రవేశాలకు మంగళవారం నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు ప్రకటించింది. ఈ మేరకు మోడల్ స్కూళ్ల అదనపు సంచాలకులు సిహెచ్ రమణకుమార్ సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాలకు అర్హులని తెలిపారు. విద్యార్థులకు ఉచిత విద్యనందిస్తున్నామని పేర్కొన్నారు. ఎంపీసీ, బైపీసీ, ఎంఈసీ, సీఈసీ కోర్సుల్లో ఒక్కో గ్రూపులో 40 సీట్ల చొప్పున ఉంటాయని వివరించారు. మంగళవారం నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమవుతుందని తెలిపారు. వాటి సమర్పణకు తుది గడువు ఈనెల 25వ తేదీ వరకు ఉందని పేర్కొన్నారు. పూర్తి షెడ్యూల్‌తోపాటు సమాచారం కోసం **www.tsmodelschools.com** వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు.

వీణవంకలో 45.8 డిగ్రీల ఉష్ణోగ్రత



నవతెలంగాణ - వీణవంక

కరీంనగర్ జిల్లా వీణవంకలో రాష్ట్రంలోనే రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. వీణవంక మండలంలో 45.8 డిగ్రీలకు పైగా గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదైనట్టు వాతావరణ శాఖ అధికారులు వెల్లడిస్తున్నారు. అలాగే, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో పెద్దపల్లి జిల్లా మంథని, పెద్దపల్లి జగిత్యాల జిల్లా సారంగపూర్, ధర్మపురి మండలంలోని జైనలో సైతం 45 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో నమోదైన ఉష్ణోగ్రతల్లోకెల్లా మంథనిలో 45 డిగ్రీలకు పైగా ఉండటంతో ఆ ప్రాంతాలను రెడ్ అలర్ట్‌గా ప్రకటించనున్నారు. ఎండ తీవ్రత మరి కొద్ది రోజులు పెరిగే అవకాశం సైతం ఉందని అధికారులు పేర్కొంటున్నారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఎండవేడిమితో జనం అల్లాడిపోయారు. ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున ప్రజలు వడదెబ్బ తగలకుండా తగు జాగ్రతలు తీసుకోవాలని అధికారులు, వైద్యులు సూచిస్తున్నారు.

కేంద్ర వ్యవసాయ శాఖ కార్యదర్శి భేటీ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కేంద్ర వ్యవసాయ శాఖ కార్యదర్శి మనోజ్‌అహూజా సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారిని సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. జూన్ 15-17తేదీల్లో హైదరాబాద్‌లో నిర్వహించనున్న జీ-20 అంతర్జాతీయ శిఖరాగ్ర సదస్సు ముందస్తు ఏర్పాట్ల సమీక్ష కోసం వచ్చిన మనోజ్ అహూజా, జాయింట్ సెక్రటరీ యోగితారాణాలను సీఎస్ శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో వ్యవసాయ రంగంలో వచ్చిన విప్లవాత్మక మార్పులు, పెద్ద ఎత్తున పెరిగిన వ్యవసాయోత్పత్తుల తదితర వివరాలను మనోజ్ అహూజాకు శాంతికుమారి వివరించారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్‌రావు పాల్గొన్నారు.



ఇంటర్ పరీక్షలో తప్పినందుకు విద్యార్థి ఆత్మహత్య

నవతెలంగాణ-గణపురం


(ఫైల్)

ఇంటర్ పరీక్షలో ఫెయిల్ అయ్యానని మనస్తాపానికి గురైన విద్యార్థి సోమవారం ఉదయం ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలం బస్వరాజ్‌పల్లి గ్రామంలో సోమవారం జరిగింది. వివరాల్లోకెళ్తే... బస్వరాజ్‌పల్లికి చెందిన అంబటి రాకేశ్ (19) హన్మకొండలో ఓ ప్రయివేటు కళాశాలలో ఇంటర్ చదువుతున్నాడు. ఇటీవల విడుదలైన ఇంటర్ పరీక్ష ఫలితాల్లో ఫెయిల్ అయ్యానని మనస్తాపానికి గురై ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుని తల్లిదండ్రులు ఉదయం ఉపాధి పనులకు వెళ్లి వచ్చేసరికి ఉరి వేసుకొని చనిపోయాడు. కుటుంబ సభ్యుల సమాచారం మేరకు ఎస్ఐ అభినవ్ సంఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని భూపాలపల్లి ఆస్పత్రికి తరలించారు.

సంపాదకీయం


తాను తీసుకున్న గోతిలోనే..

విద్వేష,మత రాజకీయాలతో దేశంలో పరిపాలన సాగిస్తున్న బీజేపీ నియంతృత్వానికి దక్షిణాదిన చావుదెబ్బ తగిలింది. కర్నాటకను ఆధారం చేసుకుని దక్షిణాదిన విస్తరిద్దామనుకున్న కాషాయపార్టీ భారీ ఓటమిని చవిచూసింది.అయితే లౌకికవాద స్ఫూర్తితో కన్నడ ఓటర్లు ఇచ్చిన తీర్పుతో కాంగ్రెస్ అధికారాన్ని 'చే'జిక్కించుకుంది. ఇంత పెద్దఎత్తున పరాజయం పాలవడం బీజేపీ కేంద్రనాయకత్వానికి మింగుడుపడని అంశం.

ఇద్దరు ప్రముఖ నేతలు కర్నాటకలో 'డబుల్ ఇంజిన్ సర్కార్' ప్రాముఖ్యతపై పాఠాలు చదువుతుండగా, మణిపూర్‌లో 'లా అండ్ ఆర్డర్'కు ఆటంకం ఏర్పడింది. అక్కడి వర్గాల మధ్య రగిలిన చిచ్చుకు బీజేపీనే ఆజ్యం పోసింది. ఈ చిచ్చులో 60మందికి పైగా అధికారికంగా ప్రాణాలు కోల్పోయిన మోడీ, షా పట్టించుకోలేదు. అక్కడ రాష్ట్రం దగ్ధమవుతుంటే ఇక్కడ వారు ఎన్నికల ప్రచారంలో బిజీగా ఉన్నారు. దీంతో హింసాకాండ పెరిగి 35వేల మందికి పైగా ప్రజలు నిరాశ్రయులయ్యారు.

బలాబలాలు, ఎత్తుగడలు, వ్యూహాలు ఒక ఎత్తయితే అంతకుమించి హిందూమతోన్మాదం పేరుతో రెచ్చగొడుతున్న బీజేపీకీ ఈ ఓటమి చెంపపెట్టు లాంటిది. సర్వేలు, అంచనాలతో రాష్ట్రం చేజారిపోతుందని గ్రహించి మోడీ, అమిత్‌షా, నడ్డా లాంటి ప్రముఖులు ప్రచారం చేసినా ఓటర్లు కాంగ్రెస్‌వైపే మొగ్గారు. ఇక్కడ హింసా, విద్వేషాలకు తావులేదని తేల్చిచెప్పారు కన్నడిగులు.

అయితే బీజేపీ తాను తీసుకున్న గోతిలోనే తానే పడింది. ఆ పార్టీ నిర్ణయాలే ఓటమిని దరిచేర్చాయి. ప్రచార కాలమంతా కూడా మత, విద్వేషాలతోనే సాగింది. ఈవీఎం నొక్కి ఓటు వేసేటప్పుడు గట్టిగా 'జై భజరంగభళి' అనాలని స్వయంగా ప్రధానియే ఓటర్లను పిలుపునివ్వడమంటే ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించడమే. 'కేరళ స్టోరీ' పేరుతో విద్వేషాలు రెచ్చగొట్టాలని చేసిన మంత్రాంగం కూడా ఫలించలేదు. దీనికితోడు కేంద్ర హోంమంత్రి అమిత్‌షా కాంగ్రెస్ టెర్రరిస్టులతో కలిసి పని చేస్తోందని, అది గెలిస్తే అల్లర్లు జరుగుతాయని, ఇండియా మరో పాకిస్థాన్ అవుతుందని చేసిన విద్వేష ప్రచారం ప్రజల్లో పెనుదుమారం రేపింది. ఈ విద్వేష ప్రకటనలు, చర్యలపై కాంగ్రెస్, ఇతర పక్షాలు ఫిర్యాదులు చేసినా ఎలక్షన్ కమిషన్ విస్మరించింది. ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్‌ను రద్దు చేయాలనే నిర్ణయంతో ఎన్నికల ముందు బీజేపీ తన ప్రచారాన్ని ప్రారంభించింది.ఈ చర్య భిన్నత్వంలో ఏకత్వంలా ఉన్న హిందూ, ముస్లింలను రెచ్చగొట్టడమే కదా! రాష్ట్ర, కేంద్ర స్థాయిలలో బీజేపీ ప్రభుత్వం అనవసర కేసులు, ఇతర ప్రతీకార చర్యల ద్వారా పౌర సమాజ గొంతులను నొక్కడానికి అన్నివిధాలుగా ప్రయత్నించింది. హిందూత్వాన్ని విమర్శిస్తూ సోషల్ మీడియా పోస్ట్ చేసినందుకు నటుడు చేతన్ కుమార్‌ను అరెస్టు చేసింది. అతని ఓవర్సీస్ సిటిజన్ ఆఫ్ ఇండియా (ఒసిఐ) కార్డును రద్దు చేసింది.



కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ గుజరాత్ కోర్టు తీర్పుతో లోక్‌సభ నుంచి ఉద్వాసనకు గురయ్యారు. రాహుల్ విషయంలో న్యాయస్థానం, లోక్‌సభ సెక్రెటరీ, స్పీకర్ శీఘ్ర నిర్ణయాలు తీసుకోవటం బీజేపీకే బెడిసి కొట్టింది. ప్రచార సమయంలో అదానీ అవినీతి సమస్యపై మోడీ మౌనం నిరాటంకంగా కొనసాగింది. అలాగే రాష్ట్ర ప్రభుత్వం '40 పర్సంటేజీ సర్కారు' అన్న ప్రతిపక్షాల ప్రచారం జనాల్లో బలంగా నాటుకు పోయింది. ఇంకా ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ (ఈడి), సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సిబిఐ), ఇన్‌కమ్ ట్యాక్స్ (ఐటి) డిపార్ట్‌మెంట్, ఇతర కేంద్ర ఏజెన్సీల ద్వారా ప్రతిపక్షంతో సంబంధం ఉన్న వ్యక్తులను లక్ష్యంగా చేసుకోవడం నిరాటంకంగా కొనసాగింది. ఈ సంస్థల కీలక పదవులకు ఎంపికైన వ్యక్తులు సంస్థలను, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిన సందర్భాలు అనేకం. ఎన్నికలకు రెండు రోజుల ముందు ప్రజా ప్రభుత్వమైన ఢిల్లీ, వర్గ చీలికతో సంక్షోభంలో మునిగిన మహారాష్ట్రల పట్ల గవర్నర్ల సహాయంతో కేంద్రం వ్యవహరించిన తీరు కూడా విద్యావంతుల్లో ఆలోచన కలిగించింది. అజ్ఞాత ఎలక్టోరల్ బాండ్ల ద్వారా సేకరించిన నిధులను బీజేపీ పెద్దఎత్తున కుమ్మరించింది. ఈ రకమైన ఎలక్టోరల్ బాండ్ల రాజ్యాంగ బద్ధత సవాలు చేస్తూ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణను సుప్రీంకోర్టు వాయిదా వేస్తూనే ఉన్నది.

ఇద్దరు ప్రముఖ నేతలు కర్నాటకలో 'డబుల్ ఇంజిన్ సర్కార్' ప్రాముఖ్యతపై పాఠాలు చదువుతుండగా, మణిపూర్‌లో 'లా అండ్ ఆర్డర్'కు ఆటంకం ఏర్పడింది. అక్కడి వర్గాల మధ్య రగిలిన చిచ్చుకు బీజేపీనే ఆజ్యం పోసింది. ఈ చిచ్చులో 60మందికి పైగా అధికారికంగా ప్రాణాలు కోల్పోయిన మోడీ, షా పట్టించుకోలేదు. అక్కడ రాష్ట్రం దగ్ధమవుతుంటే ఇక్కడ వారు ఎన్నికల ప్రచారంలో బిజీగా ఉన్నారు. దీంతో హింసాకాండ పెరిగి 35వేల మందికి పైగా ప్రజలు నిరాశ్రయులయ్యారు. అదే సమయంలో జమ్మూ కాశ్మీర్‌లో ఉగ్రదాడుల కారణంగా భారతసైన్యానికి చెందిన ఐదుగురు స్పెషల్ ఫోర్సెస్ సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు. ప్రచారంలో మునిగిన మోడీ వారి మరణాలను గుర్తించకపోవడం వారి అధికార దాహానికి మచ్చుతునక. అన్నిటికీ మించి బీజేపీ ప్రభుత్వం అనుసరించిన అవినీతి, ప్రజాస్వామిక విధానాలు, కన్నడ ప్రజల ఆగ్రహానికి గురైనాయి. అయితే గమనించాల్సిన విషయం ఏమిటంటే మత విద్వే షాలు లేకుండా ప్రజా సమస్యలు తీసుకునే పార్టీలు, నాయకులు ప్రత్యామ్నాయ పరిష్కార వేదికగా, లౌకిక వాద స్ఫూర్తితో ముందుకెళ్తే గనుక విజయం వారి వెంటే ఉంటుందని నిరూపించారు కన్నడ ప్రజలు. హ్యాట్సాఫ్ టూ కర్నాటక.



పత్రికా స్వేచ్ఛను పరిరక్షించుకోవాలి... ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలి

భారతదేశంలో పత్రికా స్వేచ్ఛ పరిస్థితి ఎలా ఉందో ప్రపంచ పత్రికా స్వేచ్ఛ సూచీ కచ్చితంగా తెలియచేసింది. ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవమైన మే 3వ తేదీన ఈ ఏడాది సూచీ విడుదల చేశారు. రిపోర్టర్స్ వితౌట్ బోర్డర్స్ (ఆర్.ఎస్.ఎఫ్) ఈ సూచీని సిద్ధం చేసింది. మొత్తంగా 180దేశాల జాబితాలో భారత్‌కు 161వ స్థానాన్ని ఇచ్చింది. గతేడాది ఈ సూచీలో భారత్ 150వ స్థానంలో ఉంది. కానీ ఈసారి 11స్థానాలు కిందకి దిగ జారడం ఆందోళన కలిగించే వాస్తవం. "జర్నలిస్టులపై హింస, రాజకీయ పక్షపాతంతో కూడిన మీడియా, మీడియా యాజమాన్యాల కేంద్రీకరణ ఇవన్నీ కలిసి ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంలో పత్రికా స్వేచ్ఛ సంక్షోభంలో ఉందని తెలియచేస్తున్నాయి." ప్రభుత్వ అణచివేత, బెదిరింపులు అనేవి పత్రికా స్వేచ్ఛకు అతి పెద్ద ముప్పుగా ఉన్నాయి. మీడియాను కుదించడానికి, స్వతంత్ర మీడియా సంస్థలను, జర్నలిస్టులను అణచివేయడానికి మోడీ ప్రభుత్వం ప్రతి ఏడాది ఏవో చర్యలు తీసుకుంటూనే వస్తోంది.

గతేడాది మలయాళం వార్తా చానెల్ 'మీడియా వన్'పై నిషేధం విధించారు. అప్ లింక్, డౌన్ లింక్ లైసెన్స్‌ను సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ రద్దు చేసింది. జాతీయ భద్రతను సాకుగా చూపింది. చివరకు సుప్రీం కోర్టు జోక్యం చేసుకుని, ఆ ఆదేశాలను రద్దు చేయడంతో చానెల్‌పై నిషేధం తొలగిపోయింది. మీడియా సంస్థలపై దాడులకు ఈడీ, ఆదాయ పన్ను వంటి కేంద్ర దర్యాప్తు సంస్థలను ఉపయోగించి, వాటిని వెంటాడి వేధించింది. ఇది మీడియాను భయపెట్టడానికి ప్రభుత్వం అనుసరిస్తున్న మరో ఎత్తుగడ. 2002 గుజరాత్ నరమేధంపై ఒక డాక్యుమెంటరీని ప్రసారం చేసిన వెంటనే బిబిసి వార్తా చానెల్ కార్యాలయాల్లో ఐ.టి సోదాలు మొదలయ్యాయి. దానికి ముందు, బిబిసి రూపొందించిన డాక్యుమెంటరీ వీడియో సామాజిక మాధ్యమాల్లో ప్రసారం కాకుండా నిరోధించేందుకు ఐ.టి చట్టాన్ని ప్రయోగించింది.

కేంద్ర లేదా రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఏదన్నా వార్త ప్రచురితమైందని భావిస్తే చాలు. దేశద్రోహంతో సహా క్రిమినల్ ప్రొసీజర్ కోడ్‌లోని వివిధ క్లాజుల కింద జర్నలిస్టులను అరెస్టు చేసే ధోరణి పెరుగుతోంది. రత్నగిరిలో శశికాంత్ వారిషె వంటి క్రిమినల్, మాఫియా కార్యకలాపాల గురించి బట్ట బయలు చేస్తే జర్నలిస్టులు హత్యలకు గురవు తున్నారు. అందువల్లే మొత్తం 180 దేశాల్లో చిట్టచివరి 31స్థానాల్లో ఉన్న దేశాల్లో జర్నలిస్టుల పరిస్థితి 'చాలా దారుణంగా' ఉందని సూచీ పేర్కొంది. భారత్ కూడా ఈ కేటగిరీలోనే ఉంది.

జమ్మూ కాశ్మీర్ కేంద్ర పాలిత ప్రాంతంగా మారి కేంద్ర ప్రభుత్వ అధీనంలోకి వచ్చినప్పటి నుండి అక్కడ మీడియా అణచివేత, సెన్సార్‌షిప్ బాగా పెరిగిపోయింది. కాశ్మీర్‌లో స్థానిక వార్తాపత్రికలపై, ఆన్‌లైన్ మీడియాపై పదేపదే దాడులు జరుగుతున్న నేపథ్యంలో ఇక అక్కడ స్వతంత్ర మీడియాకు స్థానం లేకుండా పోయింది. ఏవో కొన్ని మాత్రమే వార్తా సంస్థలు ఉన్నప్పటికీ వాటిపై భారీగా ఆంక్షలు, సెన్సార్‌షిప్ విధించారు. ఈ ఏడాది మార్చిలో, ఇర్ఫాన్ మెహరాజ్ అనే జర్నలిస్టును ఎన్ఐఎ అరెస్టు చేసింది. యుఎపిఎ లోని ఒక క్లాజుతో సహా ఐపిసి లోని వివిధ నిబంధనల కింద అభియోగాలు మోపారు. ప్రస్తుతం జైల్లో నలుగురు జర్నలిస్టులు ఉన్నారు. వారందరూ ప్రజా భద్రతాచట్టం లేదా యుఎపిఎ కింద నిర్బంధంలో ఉన్నారు.

ప్రధాన స్రవంతిలోని వార్తాపత్రికలు, టెలివిజన్ చానెళ్లను లొంగదీసుకున్న తర్వాత, ఇక చిన్న స్వతంత్ర వార్తా వెబ్‌సైట్‌లు, డిజిటల్ మీడియాపై దాడిని కేంద్రీకరించింది. 2021లో సమాచార సాంకేతిక పరిజ్ఞానం (మధ్యం తర మార్గదర్శకాలు, డిజిటల్ మీడియా నైతిక నిబంధనావళి) కింద నిబంధనలు రూపొందించారు. వార్తా వెబ్‌సైట్లను, డిజిటల్ మీడియాను నియంత్రించడానికి సమాచార, ప్రసార మంత్రిత్వశాఖను ఈ నిబంధనలు అనుమతిస్తాయి. వార్తలు, సమాచార ప్రసారాలపై ప్రభుత్వ నియంత్రణను మరింత కఠినతరం చేశారు. ప్రభుత్వానికి సంబంధించిన వార్తల్లో ఏది బూటకమైన వార్త, ఏది కాదు అని నిర్ణయించే అధికారాన్ని, వాస్తవాలను తనిఖీ చేసే అధికారాన్ని ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో ఆధ్వర్యంలోని కమిటీకి ఇచ్చారు.

కొద్దిమంది కార్పొరేట్లు మీడియాను గుప్పెట్లో పెట్టుకోవడం పత్రికా స్వేచ్ఛకు రెండో పెద్ద ముప్పుగా పరిణమించిందని పత్రికా స్వేచ్ఛ సూచీ నివేదిక పేర్కొంది. ప్రింట్, విజువల్ మీడియాపై ఆధిపత్యం చెలాయిస్తున్న కార్పొరేట్ మీడియా మోడీ ప్రభుత్వానికి భజన చేస్తూ, గోడీ (ఇంటి పెంపుడు కుక్క) మీడియాగా మారిపోయింది. ఈ కార్పొరేట్ల అధీనంలోని టెలివిజన్ చానెళ్లు మోడీ ప్రభుత్వానికి, కరడుగట్టిన హిందూత్వ రాజకీయ ప్రచార బాకాలుగా మారిపోయాయి. ఆ దారిలో వెళ్లకుండా స్వతంత్రంగా వ్యవహరించిన వారిపై దాడులు, వేధింపులు తప్పవు. లేదా అదానీ వంటి మోడీ ఆశ్రిత పెట్టుబడుదారులు ఎన్‌డి టీవీని కబళించిన విధంగానే కబళిస్తాయి.

ఫలితంగా స్వతంత్ర జర్నలిజానికి లభించే స్థానం కుంచించుకుపోతోంది. అధికారంలో ఉన్నవారి తప్పులను ఎత్తిచూపించగల పరిశోధనాత్మక జర్నలిజం మనుగడలో లేకుండా పోతోంది. ఇలా పత్రికా స్వేచ్ఛ గొంతు నులమడం... మోడీ ప్రభుత్వం నిరంకుశంగా ప్రజాస్వామ్యంపైన, ప్రజాస్వామిక హక్కులపైన చేస్తున్న దాడిలో భాగమే ఇదంతా. వార్తలు ఎలా ఉండాలి? వాటిని ఎలా చిత్రీకరించాలి? అన్న అంశాలపై ప్రధాన స్రవంతి మీడియాకు షరతులు నిర్దేశించ గలమన్న ధీమాతో ప్రభుత్వం ఉంది. పత్రికా స్వేచ్ఛకు అత్యంత హాని ఒక వైపు తల పెడుతూ... మరోవైపు దేశంలో ప్రజాస్వామ్యాన్ని పెంపొందిం చడానికి సాయపడటంలో కీలకపాత్ర పోషిస్తున్నందుకు... ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవం రోజున జర్నలిస్టులను అభినంది స్తున్నామని హోం మంత్రిత్వ శాఖకు సారథ్యం వహిస్తున్న అమిత్ షా చెప్పడం అత్యంత విచారకరమైన అంశం.

భారతదేశంలో జర్నలిజం ఉన్న ఇటువంటి క్లిష్టమైన పరిస్థితుల్లో అన్ని రకాల బెదిరింపులు, ఒత్తిళ్లను తట్టుకుని నిలబడి ధైర్య సాహసాలతో, నిజాయితీతో తమ విధి నిర్వహణను సమర్థవంతంగా నిర్వహిస్తున్న అనేక మంది జర్నలిస్టులకు, మీడియా సిబ్బందికి శాల్యూట్ చేయాలి. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడానికి జరుగుతున్న పోరాటంలో పత్రికా స్వేచ్ఛ కోసం జరిగే పోరాటం భాగం కావాలి.

('పీపుల్స్ డెమోక్రసీ' సంపాదకీయం)

ప్రజాభిప్రాయం-సామ్రాజ్యవాదం



ప్రభాత్ పట్నాయక్

కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయానికి చెందిన ఒకానొక సంస్థ ప్రపంచ ప్రజాభిప్రాయాన్ని సర్వే చేసి విడుదల చేసిన నివేదికలో వెల్లడైన విషయాలను 'న్యూయార్క్ టైమ్స్' న్యూస్ సర్వీస్ ప్రచురించింది. "అభివృద్ధి చెందిన ప్రజాస్వామ్య వ్యవస్థలు ఉండే" తూర్పు ఆసియా, యూరప్ దేశాలతోబాటు అమెరికాలో ప్రజల సెంటిమెంటు ఉక్రెయిన్ యుద్ధం విషయంలో రష్యా, చైనాలకు వ్యతిరేకంగాను, అమెరికాకు అనుకూలంగాను అంతకంతకూ బలపడుతున్నట్టు సదరు సర్వేలో వెల్లడైంది. అదే సమయంలో తక్కిన దేశాలలో ప్రజాభిప్రాయం దీనికి పూర్తి విరుద్ధంగా ఉన్నట్టు ఆ సర్వే వెల్లడించింది. ఉక్రెయిన్ యుద్ధానికి ముందు ఒక దశాబ్దం నుంచీ యూరప్, ఆసియా, ఆఫ్రికా ఖండాలలోని అనేక దేశాలలో ప్రజాభిప్రాయం రష్యాకు అనుకూలంగా మారుతూ వచ్చింది. అదే సమయంలో పశ్చిమ (సామ్రాజ్యవాద) దేశాలలో మరింత వ్యతిరేకంగా ఉంటూ వచ్చింది. ఉక్రెయిన్ యుద్ధం వలన ప్రజాభిప్రాయంలో కొత్తగా కలిగిన మార్పు ప్రత్యేకంగా ఏదీ లేదు. చైనా పట్ల ప్రజాభిప్రాయం విషయంలో కూడా ఇదే పరిస్థితి ఉంది.

ఇలా ప్రపంచంలోని రెండు భాగాలలోని ప్రజల సానుభూతి చెరోవైపూ ఎందుకు చీలిపోయి ఉందనే దానికి చెపుతున్న కారణం మాత్రం చాలా పేలవంగా ఉంది. సంపన్న పశ్చిమ దేశాల్లోని అభివృద్ధి చెందిన సమాజాలలో 'ప్రజాతంత్ర, ఉదారవాద భావాలు' కలిగివున్న పాలన ఉందని, మూడో ప్రపంచ దేశాలు 'ప్రజలను అణచివేసే నియంతృత్వ ప్రభుత్వాల' పాలనలో ఉన్నాయని, ఈ రెండు తరహాల ప్రభుత్వాల దృక్పథాలలోనే పూర్తి తేడా ఉందని ఆ నివేదిక పేర్కొంది. అంతేగాక, అవి పాటించే 'మౌలిక విలువలలోనే' పూర్తి తేడా ఉందని చెప్పింది. మూడో ప్రపంచ దేశాల ప్రజలు ప్రజాస్వామ్యం, పౌరహక్కులు, లౌకిక విధానం తదితర విలువల ప్రాధాన్యతను గుర్తించలేరని, అందుచేతనే వారంతా రష్యా, చైనాలను బలపరుస్తున్నారని ఆ నివేదిక తెలిపింది.

ఈ నిర్ధారణను ప్రాతిపదికగా చేసుకుంటే టర్కీ, ఇండియా వంటి "ఔదార్యం లోపించిన" దేశాలను దూరంగా పెట్టేబదులు, వాటిని తనవైపు ఆకట్టుకునేవిధంగా అమెరికా విదేశాంగ విధానం ఉండాలని ఆ నివేదిక సూచించింది. ఈ సూచన సారాంశం బట్టి టర్కీ, ఇండియా వంటి దేశాలలోని ప్రభుత్వాలు పశ్చిమదేశాల విలువలకు భిన్నమైన విలువలను అనుసరిస్తాయని, అంతేగాక, ఆ ప్రభుత్వాలు తమ తమ దేశాల ప్రజానీకపు మనోభావాలకు అనుగుణంగా నడుస్తాయని అనుకోవాల్సి ఉంటుంది. అయితే, ఈ దేశాల ప్రభుత్వాలను అమెరికా ఏనాడూ దూరంగా ఉంచినది లేదు. అంతేకాదు, ఈ మూడో ప్రపంచదేశాలలోని ప్రజలు తమమనోభావాలను ప్రతిబింబించే ప్రభుత్వాలను ఎప్పుడైనా ఎన్నుకుంటే, ఆ ప్రభుత్వాలను కూలదోయడానికి అమెరికా ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ప్రతీసారీ ప్రయత్నిస్తూనేవచ్చింది. మనకు వెంటనే గుర్తుకొచ్చే కొన్ని సందర్భాలు-గ్వాటెమాలా (ఆర్బెంజ్ ప్రభుత్వం), ఇరాన్ (మొస్సాద్ ప్రభుత్వం) ఇండోనేషియా (సుకర్నో), చిలీ (అలెండీ) బ్రెజిల్ (గౌలార్ట్) కాంగో (లుముంబా) బుర్కినా ఫాసో (సంకరా). అంతేకాదు, తమ తమ దేశాలలో జాతీయ విముక్తి పోరాటాలకు నాయకత్వం వహిస్తున్న ప్రజాదరణ కలిగిన నాయకులను హత్యగావించడానికి కుట్రలు పన్నిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఎడ్వర్డో మాండ్లేన్, అమిల్కర్ కాబ్రాల్ వంటి నేతలు ఆ విధంగానే హత్యలకు గురయ్యారు.

ఈ వాస్తవాలతో సంబంధం లేని విశ్లేషణను ఆ సర్వే నివేదిక ప్రకటించింది. మూడవ ప్రపంచ దేశాల ప్రజానీకానికి పశ్చిమ దేశాల ప్రభుత్వాల పట్ల వ్యతిరేకత ఉండడానికి కారణం ఏమిటన్న ప్రశ్నను ఈ విశ్లేషణ పూర్తిగా విస్మరించింది. ఉక్రెయిన్ యుద్ధం విషయంతో సహా మొత్తంగానే పశ్చిమ దేశాల ప్రభుత్వాల పట్ల మూడవ ప్రపంచదేశాల ప్రజలలో వ్యతిరేకత ఉండడానికి కారణం ఆ దేశాల ప్రజలు పశ్చిమదేశాల సామ్రాజ్యవాద దోపిడీకి ప్రత్యక్షంగా గురవుతూ ఉండడమే. ఆ అనుభవాలే వారిలో ఆ వ్యతిరేకతకు కారణమయ్యాయి. ఆ కారణంగానే ఆ దేశాలలోని ప్రభుత్వాలు సైతం, అవెంత నియంతృత్వ లక్షణాలతో ఉన్నప్పటికీ, అవి అమెరికాకు ఎంత సానుకూలమైన వైఖరిని తీసుకుంటున్నప్పటికీ, ఉక్రెయిన్ యుద్ధం విషయంలో రష్యాపట్ల సానుభూతి ప్రకటించవలసి వస్తోంది.

అదే పశ్చిమ సామ్రాజ్యవాద దేశాలలోనైతే, కార్పొరేట్‌ల పెత్తనంలో నడిచే మీడియా నిరంతరం సాగించే ప్రచార హోరు కారణంగా అక్కడి ప్రజానీకం సామ్రాజ్యవాదం తీసుకున్న వైఖరిని సమర్థించే విధంగా ప్రభావితం చేయబడుతున్నారు.

కాని ఆ ప్రజల వాస్తవ జీవితానుభవాల కారణంగా వారి అభిప్రాయాలు కూడా మారుతున్నాయి. ద్రవ్యోల్బణం విపరీతంగా పెరిగిపోయినకారణంగా జీవన ప్రమాణాలు దిగజారిపోయి నానా యాతనలూ పడుతున్న యూరోపియన్ కార్మికవర్గం ఆ ద్రవ్యోల్బణానికి కారణం ఉక్రెయిన్ యుద్ధమే అంటూ విమర్శిస్తున్నారు. ఆ యుద్ధం ఇంతకాలం పాటు సుదీర్ఘంగా కొనసాగడానికి కారణం తమ ప్రభుత్వాలు అనుసరించిన వైఖరే కారణమంటూ నిందిస్తున్నారు.

అయితే, ఇక్కడ ముఖ్యంగా గమనించవలసిన విషయం ఒకటుంది. పశ్చిమదేశాల్లోని రాజకీయ పార్టీలు దాదాపు అన్నీ గుండుగుత్తగా అమెరికన్ ప్రభుత్వ వైఖరిని సమర్థిస్తున్నాయి. రష్యా నుండి జర్మనీకి భవిష్యత్తులో సహజవాయువు సరఫరా జరగకుండా ఉండేందుకు ఆ ఇరుదేశాలనూ కలిపే నార్డ్ స్ట్రీమ్ గ్యాస్ పైప్‌లైన్‌ను పేల్చివేయడం వెనుక అమెరికన్ ప్రభుత్వ కుట్ర ఉంది. ఈ వాస్తవాన్ని అమెరికన్ సెనేటర్ సైమొర్ హెర్ష్ స్వయంగా బైట పెట్టాడు. కాని అది ఏవిధమైన కలకలానికీ దారి తీయనేలేదు. ఆ వార్తను అమెరికన్ మీడియాలోనే గాక యూరపియన్ మీడియాలో సైతం పొక్కనివ్వకుండా తొక్కిపెట్టారు. అక్కడి రాజకీయపార్టీల వైఖరికి ఈ ఉదంతం ఒక మచ్చుతునక.

తాము శ్రామికవర్గ ప్రజానీకపు ప్రతినిధులుగా వ్యవహరిస్తామని చెప్పుకునే పార్టీలు, ఆ కార్మికవర్గపు మద్దతును గణనీయంగా పొందగలుగుతున్న పార్టీలు సైతం ప్రజల ప్రయోజనాలను ఈ విధంగా పూర్తిగా విస్మరించి వ్యవహరించడం మొదటి ప్రపంచయుద్ధం ప్రారంభపుకాలాన్ని గుర్తుకు తెస్తోంది. రెండవ ఇంటర్నేషనల్‌లోని పార్టీలు (సోషల్ డెమాక్రటిక్ పార్టీలు) తమ తమ దేశాలలోని బూర్జువావర్గం చేస్తున్న యుద్ధ ప్రయత్నాలను పూర్తిగా సమర్థించాయి. 1914లో యుద్ధం ఖర్చుల నిమిత్తం రుణాలను పొందడానికి సంబంధించిన నిర్ణయంపై ఓటింగ్ జరుగుతున్నప్పుడు అప్పటికి చాలా బలంగా ఉండిన జర్మన్ సోషల్ డెమాక్రటిక్ పార్టీ (ఆ పార్టీకి ఏకంగా 86దినపత్రికలు ఉండేవి) ఆ బిల్లును బలపరిచింది. ఒకే ఒక్క సభ్యుడు కార్ల్ లీబ్క్‌నెక్ట్ మాత్రమే ఆ పార్టీనుండి బిల్లును వ్యతిరేకించి ఓటు చేశాడు. అతడే ఆ తర్వాత కాలంలో జర్మన్ కమ్యూనిస్ట్ పార్టీని స్థాపించాడు. అనంతరకాలంలో రోజా లక్సెంబర్గ్ తోబాటు అమరుడయ్యాడు.

ప్రస్తుతం రష్యాకు వ్యతిరేకంగా జర్మన్ ప్రభుత్వం ఉక్రెయిన్‌కు అందిస్తున్న మద్దతును బలపరుస్తున్నది కేవలం సోషల్ డెమాక్రాట్లే కాదు, రాడికల్ వామపక్షపార్టీలుగా పరిగణించబడే యూరపియన్ లెఫ్ట్ పార్టీలు కూడా చాలానే ఉన్నాయి. ఈ యుద్ధం రష్యన్ సామ్రాజ్యవాదపు దుందుడుకు వైఖరి ఫలితంగా వచ్చిందని, అందుకే రష్యాకు వ్యతిరేకంగా ఉక్రెయిన్‌కు మద్దత్తునివ్వడమే సరైనదని వాళ్ళు వాదిస్తున్నారు. ఈ యుద్ధం అమెరికన్ సామ్రాజ్యవాద ఆధిపత్యం విస్తరింపజేయడం కోసం మొదలైందనే విషయాన్ని వాళ్ళు విస్మరిస్తున్నారు.

నిజానికి ఈ యుద్ధానికి పూర్వరంగం అమెరికన్ పెత్తందారీ వర్గం పన్నిన కుట్రలు. ఉక్రెయిన్‌లో ప్రజలెన్నుకున్న దేశాధ్యక్షుడు విక్టర్ యానుకోవిచ్‌ని 2014లో ఆ కుట్రలతోనే పదవీచ్యుతుడిని చేశారు. ఆ తర్వాత తూర్పు ఉక్రెయిన్‌లో రష్యన్ భాషను మాట్లాడే ప్రజలు మెజారిటీగా ఉన్న ప్రాంతంలో వారిని అణచివేయడానికి పూనుకున్న నేపథ్యంలో ఘర్షణలు తలెత్తాయి. ఆ తర్వాత మిన్స్క్‌లో రష్యాకు ఉక్రెయిన్‌కు మధ్య కుదిరిన ఒప్పందం గనుక అమలులోకి వచ్చివుంటే ఈ యుద్ధమే జరిగివుండేది కాదు. ఆ ఒప్పందానికి అప్పుడు రష్యా కట్టుబడివున్నప్పటికీ, దానిని అమలుకానివ్వకుండా చెడగొట్టింది బ్రిటిష్, అమెరికన్ ప్రభుత్వాలే. ఆ మిన్స్క్ ఒప్పందం చేసుకున్నది దానిని అమలు చేయడానికి కాదని, రష్యాతో యుద్ధం చేయడానికి తగిన సన్నాహాలు చేసుకోవడానికి ఉక్రెయిన్‌కు కావలసిన వ్యవధిని తీసుకోవడం కోసమే ఆ ఒప్పందం చేసుకోవడం జరిగిందని, ఎంజెలా మెర్కెల్ (అప్పట్లో జర్మనీ అధ్యక్షురాలు) బహిరంగంగానే ఒప్పుకున్నారు (ఆ తర్వాత ఆ ప్రకటన అమెరికన్ ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టిందని గ్రహించి, తన ప్రకటనను వెనక్కి తీసుకున్నారు). మిన్స్క్ ఒప్పందాన్ని ఆమోదించి అమలు చేయడానికి రష్యా అంగీకరించడం సామ్రాజ్యవాద స్వభావం ఔతుందా?

రష్యా ఉక్రెయిన్‌ను ఆక్రమించింది గనుక రష్యా సామ్రాజ్యవాదదేశమే అంటున్నారు. ఆ విధంగా ఆక్రమించడాన్ని ఎవరూ బలపరచనవసరం లేదు కాని, దాని వెనుక పూర్వరంగంలో జరిగిన ఘటనలతో నిమిత్తం లేకుండా ఆ ఒక్కదానినే విడిగా చూడటం సరైనది కాదు. మొత్తం సంఘటనల పరస్పర సంబంధాన్ని చూడవలసిన ఆవశ్యకతను 1915లో లెనిన్ ఈ విధంగా వివరించాడు... "సోషలిస్టుల ఎత్తుగడలను నిర్ణయించడంలో మిలిటరీపరంగా మొదటి దెబ్బ ఎవరు కొట్టారన్నది, తొలుతగా యుద్ధాన్ని ఎవరు ప్రకటించారన్నది అప్రస్తుతం అవుతుంది." అని మొదటి ప్రపంచ యుద్ధం సందర్భంగా ఆమోదించిన తీర్మానంలో పేర్కొన్నారు. ఇప్పుడు పశ్చిమదేశాల సామ్రాజ్యవాదులు తూర్పు వైపుగా తమ విస్తరణను కొనసాగించాలనుకున్న సందర్భంలో ఉన్నాం.

రష్యా ఉక్రెయిన్‌ను ఆక్రమించింది గనుక రష్యా సామ్రాజ్యవాదదేశమే అంటున్నారు. ఆ విధంగా ఆక్రమించడాన్ని ఎవరూ బలపరచనవసరం లేదు కాని, దాని వెనుక పూర్వరంగంలో జరిగిన ఘటనలతో నిమిత్తం లేకుండా ఆ ఒక్కదానినే విడిగా చూడటం సరైనది కాదు. మొత్తం సంఘటనల పరస్పర సంబంధాన్ని చూడవలసిన ఆవశ్యకతను 1915లో లెనిన్ ఈ విధంగా వివరించాడు... "సోషలిస్టుల ఎత్తుగడలను నిర్ణయించడంలో మిలిటరీపరంగా మొదటి దెబ్బ ఎవరు కొట్టారన్నది, తొలుతగా యుద్ధాన్ని ఎవరు ప్రకటించారన్నది అప్రస్తుతం అవుతుంది." అని మొదటి ప్రపంచ యుద్ధం సందర్భంగా ఆమోదించిన తీర్మానంలో పేర్కొన్నారు. ఇప్పుడు పశ్చిమదేశాల సామ్రాజ్యవాదులు తూర్పు వైపుగా తమ విస్తరణను కొనసాగించాలనుకున్న సందర్భంలో ఉన్నాం.



ఆ విధంగా వాళ్ళు తూర్పువైపు విస్తరించాల నుకుంటే అందుకు రష్యా ఎందుకు భయపడాలి? అని ఎవరైనా అడగవచ్చు. ఆ విధంగా విస్తరించడం వెనుక దురుద్దేశం ఉన్నట్టు ఎందుకు అనుకోవాలి? సామ్రాజ్యవాదం ఇతర దేశాలను తన పెత్తనం కిందకు తెచ్చుకోవాలంటే ముందు పెద్ద పెద్ద దేశాలను చిన్న చిన్న ముక్కలుగా బద్దలుచేస్తుంది. ఇదే వైఖరి యుగోస్లావియా విషయంలో మనం చూశాం. ఇప్పుడు రష్యా విషయంలో కూడా అదే వర్తిస్తుంది. రష్యా దగ్గర చాలా విలువైన ఖనిజ సంపద నిక్షేపాలు - ముఖ్యంగా చమురు, సహజవాయువు - ఉండడం వలన వాటిని కొల్లగొట్టుకుపోవాలంటే రష్యాను ముక్కచెక్కలు చేయడం సామ్రాజ్యవాదులకు మరింత అవసరం అవుతుంది. ఒకసారి రష్యాను ముక్కలు చేయగలిగితే, ఆ తర్వాత మధ్య ఆసియాలోని రిపబ్లిక్‌లపై పట్టు చిక్కించుకోవడం మరింత తేలిక అవుతుంది. ఆ దేశాలలో కూడా ఖనిజ నిక్షేపాల సంపద చాలా ఉంది. ఆ తర్వాత వాళ్ళ దృష్టి చైనాను ముక్కలు చేయడం మీద ఉంటుంది. అందుచేత మనదేశానికి తన సమగ్రతను కాపాడుకోవాలంటే సామ్రాజ్యవాదం విషయంలో స్పష్టమైన వైఖరి ఉండడం అవసరం.

అయితే ప్రస్తుతం రష్యా పట్ల దూకుడుగా వ్యవహరించడంతో అమెరికన్ సామ్రాజ్యవాద ఆధిపత్యమే ప్రమాదంలో పడుతోంది. ప్రపంచం మొత్తాన్ని తన పెత్తనం కిందకు తెచ్చుకోవాలనే దాని దురాశే ఇందుకు కారణం. అమెరికా ఆధిపత్యం దెబ్బ తింటోంది గనుక సామ్రాజ్యవాదానికి అసలు ఆ దురాశే లేదనుకోవడం, దాని ప్రమాదాన్ని గుర్తించకపోవడం వలన నష్టం జరుగుతుంది. ఈ విషయాన్ని మూడో ప్రపంచ దేశాల ప్రజలు సరిగ్గానే గుర్తించారు. అందుకే రష్యాకు అంత ఎక్కువ మద్దతు లభిస్తోంది.

(స్వేచ్ఛానుసరణ)

కాకరేపుతున్న కన్నడ తీర్పు




వనం నాగయ్య
9441877695

తెలంగాణలో రజాకార్ల ఫైల్స్ తీసినా ఇదే ఫలితం తప్పదు. కర్నాటకలో సౌత్ ఇండియా స్టోరీ సూపర్ హిట్ దేశ వ్యాప్తంగా ప్రకంపనలు.. విద్వేష కేరళ స్టోరీని తిప్పి కొడుతూ పరిఢవిల్లిన ప్రజాతీర్పు. 'రామమందిరం, బజరంగ్‌బళి కూడా బీజేపీని కాపాడలేకపోయాయి' కర్నాటకలో బీజేపీ ఘోర పరాజయంపై ఇంటర్నేషనల్ హిందూ కౌన్సిల్ ప్రెసిడెంట్ ప్రవీణ్ తొగాడియా మాటలివి.. 'కర్నాటక ఫలితాలు బీజేపీకి మేల్కొలుపు లాంటివి. కర్నాటకలో కాంగ్రెస్ సులభంగా మెజార్టీ సాధించింది. పెట్రోల్, డీజిల్, నిత్యావసరాల ధరల తగ్గింపు, నిరుద్యోగ యువతకు ఉపాధి, పంటలకు గిట్టుబాటు ధరలు కల్పిస్తే 2024 ఎన్నికల్లో బీజేపీకి ఓట్లు పడతాయి' అని సూచించడం దేనికి సంకేతం? ఇప్పుడు దేశంలోని ప్రజలెదుర్కొంటున్న ప్రధాన సమస్యలు కూడా ఇవే కావడం ఇక్కడ గమనించాల్సిన కీల కాంశం... కర్నాటకలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కాంగ్రెస్‌కు మంత్రి కేటీఆర్ శుభాకాంక్షలు తెలియజేశారు. 'కేరళ స్టోరీని కర్నాటక ప్రజలు ఎలా తిప్పికొట్టారో శాసనసభ ఎన్నికల్లోనూ అలాంటి ఫలితాన్నే ఇచ్చారు. నీచమైన, విభజన రాజకీయాలను తిరస్కరించిన కన్నడ ప్రజలకు ధన్యవాదాలు. అదే సమయంలో కన్నడ ఫలితాలు తెలంగాణపై ఎలాంటి ప్రభావం చూపవు. ఇక హైదరాబాద్, బెంగళూరు పెట్టుబడుల ఆకర్షణలో పోటీ పడాలి' అని కేటీఆర్ ట్వీట్ చేశారు. గతంలో ఎన్నడూ లేనంతగా యావత్ దేశ వ్యాప్తంగా ఒక స్పష్టమైన మార్పు సంకేతాన్ని సూచిస్తూ, బీజేపీకి ఘోర పరాభవాన్ని చవిచూపించి కన్నడిగులు ఇచ్చిన తీర్పును ఎందుకు అందరూ స్వాగతిస్తున్నారనేది ఇప్పుడు సర్వత్రా చర్చకు తావిస్తోంది. అంటే కర్నాటక తీర్పులో ఏదో బలమైన సూచన కనిపిస్తోందని మనం గుర్తించాల్సిన అవసరం ఉంది.

తెలంగాణలో రజాకార్ల ఫైల్స్ తెస్తారా..?

ఇప్పటికే జమ్మూకాశ్మీర్‌లోపి పండిట్‌లు, ముస్లింల మధ్య ఉన్నఅంతరాలు అంటూ కశ్మీర్ ఫైల్స్, అభ్యుదయ భావాలకు, లౌకిక వాదానికి పెట్టని కోటలా ఉన్న కేరళ వామపక్ష ప్రభుత్వంపై కేరళ స్టోరీ అంటూ హిందూ మతం నుండి ఒక మతంలోకి మార్పిడులు జరుగు తున్నాయంటూ తీసినట్టుగానే తెలంగాణలోనూ తెలంగాణ సాయుధ పోరాటం నాటి ఘటనలకు ఉటంకిస్తూ రజాకార్ల ఫైల్స్ తీసుకొస్తామన్న చర్చ కూడా జరుగుతోంది. ఇది కూడా రెండు సామాజిక వర్గాల మధ్య విద్వేషాన్ని పెంచేలా ఉండొచ్చని కొందరు అభిప్రాయపడు తున్నారు. ఇక కర్నాటక ఫలితాల గురించి చర్చిస్తే... విభిన్న సమూహాలు, జాతులు, కులాలు, మతాలు, ఆచారాలు, సాంప్రదా యాలు, పద్ధతులు కలిగి ఉండి భిన్నత్వంలో ఏకత్వంలా ఒకే దేశంలోని ప్రజలను విభజించే చర్యలకు ఉపక్రమిస్తున్నారా? మనుషుల మధ్య అంతరాలు సృష్టిస్తున్నారా..? కులమతాలకు ఆజ్యం పోస్తూ లౌకికవాదాన్ని కూకటి వేళ్లతో పెకిలించే చర్యలకు వేగంగా అడుగులు పడుతున్నాయా? పైన చెప్పిన తలపండిన రాజకీయ నాయకులు ఎందుకంతగా స్పందిస్తున్నారో ఇప్పుడు దేశ ప్రజలు క్షుణ్ణంగా గమనిస్తున్నారు. ఇందులో నిజం ఉందా లేదా అనేది కర్నాటకలో కొద్ది నెలలుగా జరిగిన తంతు మనకు కండ్లకు కట్టినట్టు కనిపిస్తోంది. బీజేపీ అధిష్ఠానం కర్నాటక కేంద్రంగా నడిపిన రాజకీయాలు కన్నడిగులను ఎంతలా అసహనానికి గురిచేశాయో ఇక్కడ అర్థం చేసుకోవచ్చు. ఇది వాస్తవం. సాక్షాత్తూ భారత ప్రధాని హనుమాన్ చాలీసా, జై భజరంగభళి అనడం, రోజుల తరబడి రోడ్ షోలు, బహిరంగ సభల్లో పాల్గొనడం, కేంద్ర మంత్రి వర్గంలోని పెద్దలు, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, తెలంగాణ బీజేపీ నేతలు, సినిమా నటులు సైతం బీజేపీకి ప్రచారం చేశారు. కానీ ఫలితాలు భిన్నంగా వచ్చాయి. అంటే ప్రస్తుతం వివిధ రాష్ట్రాల నేతలు స్పందిస్తున్న కీలక అంశాల్లో వాస్తవం ఉందని రుజువవుతోంది. బీజేపీ చేష్టలకు విసిగి వేసారిన మాజీ ముఖ్యమంత్రి, ఉపముఖ్య మంత్రి సైతం అధికార బీజేపీని వదిలి కాంగ్రెస్, జేడీయూలో చేరడం కూడా బీజేపీ వింత పోకడలు, ప్రజా వ్యతిరేక చర్యలకు అద్దం పడుతోంది.



హిజాబ్‌ను వివాదం చేసిన మంత్రికి చెంపపెట్టు ఫలితం...

వివాదాస్పద మంత్రి, కర్నాటక విద్యాశాఖ మంత్రి బీసీ నగేశ్ గతేడాది కర్నాటకలో చెలరేగిన 'హిజాబ్' వివాదం దేశంలో ప్రకంపనలు సృష్టించిన విషయం తెలిసిందే. అయితే హిజాబ్ ధరించి అమ్మాయిలు కాలేజీల్లోకి రాకూడదంటూ బ్యాన్ విధించిన బీసీ నగేశ్ ఎన్నికల్లో ఓడిపోయారు. తిప్టూర్ నుంచి పోటీ చేసిన ఆయన... కాంగ్రెస్ అభ్యర్థి శాదాక్షరి చేతిలో 17,652 ఓట్లతో ఓటమి చవిచూశారు. అంతేకాదు... 2019లో కాంగ్రెస్, జేడీఎస్ నుండి బీజేపీలో చేరిన 17మంది ఫిరాయింపుదారుల్లో సగం మంది ఓడిపోయారు. ఎన్నికల ఫలితాలు వెలువడిన వెంటనే సీన్ రివర్స్ అయింది. ఇప్పటిదాకా బీజేపీ సోషల్ మీ కర్నాటకలో కాంగ్రెస్ విజయంతో ఆ పార్టీ శ్రేణులు సంబరాలు చేసుకుంటున్నారు. సోషల్ మీడియాలో బీజేపీని టార్గెట్ చేస్తూ పోస్టులు పెడుతున్నారు. బీజేపీని సౌత్ తరిమి కొట్టింది. హ్యాష్ ట్యాగ్ ట్రెండ్ అవుతోంది. 'భజరంగ్‌బళి, కేరళ స్టోరీ, కాంగ్రెస్ టెర్రరిస్టులకు లొంగిపోయింది, కర్నాటకను ఇండియా నుంచి విడగొట్టాలనుకుంటున్నారు' అంటూ మోడీ చేసిన ప్రసంగాలు బీజేపీని కాపాడలేకపోయాయని కామెంట్ చేస్తున్నారు. ఇంకా బీజేపీ నుంచి ఏకంగా 12మంది మంత్రులు ఓటమి పాలయ్యారు. వీరిలో సీనియర్ నేతలు శ్రీరాములు, సుధాకర్, మధుస్వామితో పాటు స్పీకర్ విశ్వేశ్వర్ హెగ్డే కగెరి ఉన్నారు. వీరిలో చాలా మంది కాంగ్రెస్ అభ్యర్థుల చేతిలోనే ఓడిపోవడం గమనార్హం. అంతేకాదు గుజరాత్ వ్యూహాలు అంటూ ఊదరగొట్టి గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల తరహాలోనే కర్నాటకలో 75మంది కొత్త వారికి టికెట్లు ఇచ్చింది. ఇందులో సుమారు 20మంది మాత్రమే గెలిచారు. అది కూడా సాధారణ మెజార్టీతో. బీజేపీ టికెట్ నిరాకరించిన 10మంది కాంగ్రెస్, జేడీఎస్ పార్టీల్లో చేరి ఘన విజయం సాధించారు.

కన్నడ ప్రజలను అసహనానికి గురిచేసిన బీజేపీ పోకడలు...

కాంగ్రెస్ విజయంలో బీజేపీపై ప్రజలకు ఉన్న వ్యతిరేకత, కాంగ్రెస్ హామీలు కీలకపాత్ర గృహజ్యోతి: ఇళ్లకు నెలకు 200యూనిట్ల ఉచిత విద్యుత్, గృహలక్ష్మి: ఇంటి మహిళా యజమానికి నెలకు రూ.2,000 ఆర్థిక సాయం, అన్న భాగ్య: పేద కుటుంబాలకు నెలకు ఒక్కొక్కరికి 10కేజీల ఉచిత బియ్యం, యువనిధి: డిగ్రీ చేసిన నిరుద్యోగ యువతకు నెలకు రూ.3,000 శక్తి: ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం లాంటి కీలకమైన మ్యానిఫెస్టోలోని అంశాలు ఇక్కడ బలమైన ఓటు బ్యాంకును టర్న్ చేయగలిగాయి. దీంతో పాటు 20నియోజకవర్గాల్లో రాహుల్ గాంధీ యాత్ర చేపట్టగా, అందులో 15చోట్ల కాంగ్రెస్ విజయం సాధించడం మరో విశేషం. 2018లో ఈ 20 నియోజకవర్గాల్లో 5చోట్లే కాంగ్రెస్ గెలుపొందింది. బీజేపీపై ఉన్న వ్యతిరేకతకు కర్నాటక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ రికార్డు విజయాన్ని నమోదు చేసింది. రాష్ట్ర ఎన్నికల్లో మూడు సార్లకు పైగా 40శాతం పైన ఓటు షేర్ సాధించింది. అయితే, కర్నాటక ఎన్నికల గెలుపులో లింగాయత్ సామాజిక వర్గం కీలకంగా మారనుందని ముందు నుంచి రాజకీయ విశ్లేషకులు అంచనాలు వేసినట్టే లింగాయత్లు ప్రభావితం చేసే 67నియోజక వర్గాల్లో కాంగ్రెస్ పార్టీ ఏకంగా 42చోట్ల గెలుపొందింది. ఇది రాబోవు ఫైనల్ ఎన్నికలకు ఒక సరికొత్త మార్గ నిర్దేశమన్న సంకేతం సర్వత్రా చర్చ జరుగుతోంది. విద్వేషం, మత రాజకీయాలు, మనుషుల మధ్య అంతరాలు, చేసే వారికి సరైన గుణపాఠం తప్పదన్న సంకేతాలు సుస్పష్టంగా కండ్ల ముందు కనిపిస్తున్నాయన్న ప్రచారం దేశవ్యాప్తంగా వినిపిస్తోంది.



అనంతరాములు మృతి బాధాకరం

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని, పాలడుగు

నవతెలంగాణ - బోనకల్

మండల పరిధిలోని పెద్ద బీరవల్లి గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకుడు చింతలచెరువు అనంతరాములు మృతి చెందటం బాధాకరమని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు, పాలడుగు భాస్కరరావు అన్నారు. పెద్ద బీరవల్లి గ్రామంలో అనంతరాములు దశదిన కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమానికి పోతినేని సుదర్శన్‌రావు, పాలడుగు భాస్కరరావు హాజరయ్యారు. అనంతరాములు చిత్రపటానికి వారు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాప సానుభూతి తెలిపారు. వారి వెంట సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చింతలచెరువు కోటేశ్వరరావు, ఆ గ్రామ ఉపసర్పంచ్ చట్టు వీరబాబు తదితరులు ఉన్నారు.



తాపీ వర్కర్స్ కూలి రేట్ల పెరుగుదల

నవతెలంగాణ - ఖమ్మంకార్పొరేషన్

ఖమ్మం నగరంలో అర్బన్ మరియు రూరల్ మండలాలలో తాపీ వర్కర్స్ కూలి రేట్లు పెంచాలని సమ్మె చేస్తున్నారు. పది రోజులుగా అన్ని నిర్మాణాలు ఆగిపోయినాయి. ఖమ్మంనగరంలో ప్రతి రెండు సంవత్సరాలకి ఒకసారి కూలి రేట్లు పెంచుకునే ఆనవాయితీ గత 50 సంవత్సరాలుగా వస్తున్నది. దానిని అనుసరించి నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరగడం వలన ఖమ్మం నగరం చుట్టుపక్కల ఉన్నటువంటి నగరాలలో కూలి రేట్లు అధికంగా ఉండటం వీటన్నింటినీ బేరీజ్ వేసుకొని ఖమ్మం నగరంలోని తాపీ మేస్త్రీల జేసీసీ ఐదు సంఘాలు సోమవారం సమావేశమై తాపీ వర్కర్స్ కూలీరేట్లని సుతారికి 950 రూపాయలుగా మొగ కూలీకి 670 రూపాయలుగా ఆడకూలికి 650 రూపాయలుగా నిర్ణయించడం జరిగింది. ఈ రేట్లు నేటి నుండి రెండు సంవత్సరాల పాటు అమలులో ఉంటాయని, కావున నగరంలోని భవన నిర్మాణ యజమానులు అందరూ సహకరించగలరని అఖిలపక్షం విజ్ఞప్తి చేసింది. ఈ సమావేశంలో సిఐటియు ముదాం శ్రీనివాసరావు, దోనోజు లక్ష్మయ్య, అమరబోయిన లింగయ్య, మేడికొండ నాగేశ్వరరావు, గూడ రాంబ్రహ్మం గౌడ్, పోతం సీతారాములు, పోతం విశ్వనాథం, బెల్లంకొండ లింగయ్య, దోమల నాగరాజు, ఎర్ర మల్లికార్జున్, ఎస్కే షఫీ, సారంగి రమణ, ఏఐటియుసి నుండి గాదె లక్ష్మీనారాయణ, సాధు ఇజ్జగిరి, ఇండిపెండెంట్ యూనియన్ నుండి కుమ్మరి కుంట్ల వెంకట్ నారాయణ, అనిశెట్టి శంకరయ్య, గుడిపాటి ముత్యాలు, తొట్ట ఎల్లయ్య, నాగటి గోపి, సుంకర వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.



వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు గుణపాఠం తప్పదు

మాజీమంత్రి సంభాని

నవతెలంగాణ- కల్లూరు

వచ్చే ఎన్నికల్లో బిఎస్ఆర్ ప్రభుత్వానికి గుణపాఠం తప్పదని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు, మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ అన్నారు. మండల పరిధిలోని హాథ్ సే హాథ్ జోడో యాత్రలో భాగంగా సోమవారం మండలంలోని తాళ్లూరు, వెంకటాపురం, పోచవరం గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా సంభాని చంద్రశేఖర్ కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ చేసి ఇంటి ఇంటికి తిరుగుతూ.. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని తెలుపుతూ రాహుల్ గాంధీ సందేశాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలపై రూపొందించిన కరపత్రాలను ప్రజలకు అందించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పెద్దబోయిన దుర్గాప్రసాద్ పిసిసి సభ్యులు బైరెడ్డి మనోహర్ రెడ్డి, స్టేట్ ఎస్సీ డీపీటీ కన్వీనర్ కొండూరు కిరణ్, వర్కింగ్ ప్రెసిడెంట్ మర్మకట్ల శౌరి, రామకృష్ణ, గోపి, కృష్ణకుమారి, జినుగు భాస్కర్‌రావు, పోతురాజు నరేంద్ర పాల్గొన్నారు.

వరి కొయ్యలకు నిప్పు పెట్టి ఆ మంటల్లోనే...

ప్రమాదపుశాత్తు రైతు మృతి

నవతెలంగాణ -కూసుమంచి



మండలంలోని గైగొళ్ళపల్లి గ్రామ శివారు హత్యాతండా గ్రామంలో ప్రమాదపుశాత్తు రైతు మృతి చెందారు. స్థానికులు తెలిపిన సమాచారం ప్రకారం సోమవారం బాదావత్ మూన్యా నాయక్(55) తన వరి పంట కోసిన తరవాత వరి కొయ్యలకు(పంట వ్యర్థాలను) నిప్పు పెట్టాడు. వెంటనే గాలి తీవ్రత ఎక్కువగా ఉండటంతో మంటలు వేగంగా వ్యాపించాయి. దీంతో రైతు వ్యవసాయ మోటార్ దగ్గర కరెంట్ తీగలకు మంటలు తగులకుండా ఆర్పే ప్రయత్నం చేశాడు. కాని మంటలు ఎక్కువ కావడంతో రైతు బట్టలకు అంటుకుంది. దీనికి తోడు ఎండలు ఎక్కువగా ఉండటంతో రైతు సొమ్మసొల్లి మంటల్లో పడి మృతిచెందినట్లు తెలిపారు.

ముగిసిన ఐటీడీఏ వేసని

శిక్షణా తరగతులు

నవతెలంగాణ-కారేపల్లి

కారేపల్లి మండలం ఉసిరికాయలపల్లి ఆశ్రమ పాఠశాలలో ఉమ్మడి ఖమ్మం జిల్లా విద్యార్థులకు ఐటీడీఏ ఆధ్వర్యంలో 15 రోజులుగా సమ్మర్ సమ్మిట్ పేరిట నిర్వహిస్తున్న శిక్షణా తరగతులు సోమవారంతో ముగిశాయి. గిరిజన విద్యార్థులకు కంప్యూటర్, స్పోకెన్ ఇంగ్లీష్, డ్యాన్స్, యోగా, ఆర్ట్& క్రాఫ్ట్, వ్యాసరచనలలో శిక్షణ ఇచ్చారు. ముగింపు సందర్భంగా ఉసిరికాయలపల్లి ఆశ్రమ పాఠశాల హెచ్ఎం బీ.నామానాయక్ అధ్యక్షతన సభ నిర్వహించారు. ఈ సభకు ఏసీఎంవో ఎల్.రాములు హాజరై విద్యార్థులకు ధృవీకరణ పత్రాలను అందజేశారు. క్రమశిక్షణ కూడుకున్న విద్యతోనే ఉన్నత శిఖిరాలను అధిరోహించవచ్చని అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఏ.రాములు, బీ.వెంకటేశ్వర్లు, బి.రవి, జయమణి, దుర్గా ప్రసాద్, శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

లూర్ధి గిరిమాత

తిరుణాళ్ళ మహోత్సవం

నవతెలంగాణ - ఎర్రుపాలెం

మండల పరిధిలోని బనిగండ్లపాడు గట్టుపై ఉన్న లూర్ధి గిరిమాత తిరుణాళ్ళ మహోత్సవం విచారణ గురువులు ఫాదర్ తలపనేని అంతోని ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లూర్ధిగిరి మాత దేవాలయం లో ఫాదర్స్ తలపనేని రా యప్ప, జయరాజు, ఐజాక్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో సంఘ పెద్దలు, సిస్టర్స్, సంఘస్తులు పాల్గొన్నారు.

ఎర్రమనేని పురుషోత్తంరావు మృతి

నివాళ్లర్పించిన సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా

నవతెలంగాణ-తల్లాడ



కేశవాపురం గ్రామానికి చెందిన సీనియర్ సీపీఐ(ఎం) నాయకులు, మాజీ సర్పంచ్ ఎర్రనేని పురుషోత్తంరావు (65) ఆదివారం రాత్రి మృతి చెందారు. విషయం తెలుసుకున్న సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాదినేని రమేష్, సత్తుపల్లి నియోజకవర్గం ఇంచార్జ్ మాచర్ల భారతి, సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు తాతా భాస్కరరావులు మృతదేహాన్ని సందర్శించి పార్టీ జెండా కప్పి నివాళులర్పించారు. పురుషోత్తం సేవలను కొనియాడారు. నివాళ్లర్పించిన వారిలో మన్నేపల్లి రామారావు, పాటిబండ్ల సత్యనారాయణ, మల్లేపల్లి అర్జున్‌రావు, మన్నేపల్లి నాగయ్య, నారికొండ రవిబాబు, సేవా సతీష్, మల్లేపల్లి శ్రీకాంత్, శ్రీను, సాధన నాగేశ్వరరావు, సూర్యదేవర సత్యనారాయణ, కట్టా నరసింహారావు, హరి వెంకటేశ్వరరావు, నారికొండ వాసులు ఉన్నారు.

గొంగళి పురుగులా ఉన్న ఖమ్మంను..

తొమ్మిదేళ్లలో సీతాకోకచిలుకలా మార్చా

పలు డివిజన్లలో సైకిల్‌పై మంత్రి పువ్వాడ పర్యటన

నవతెలంగాణ-ఖమ్మంకార్పొరేషన్



గొంగళి పురుగులా ఉన్న ఖమ్మంను గత తొమ్మిదేళ్లలో సీతాకోక చిలుకలా మార్చుకున్నామని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. ఖమ్మం నగరాభివృద్ధిలో భాగంగా చేపట్టిన అనేక పనులు, ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు సైకిల్‌పై ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని పలు డివిజన్లలో మంత్రి సోమవారం పర్యటించారు. వాడ వాడ పువ్వాడ కార్యక్రమంలో భాగంగా ప్రజల వద్దకు నేరుగా వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా ఛైర్మన్ బచ్చు విజయ్ కుమార్, ఖమ్మం మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, మున్సిపల్, రెవెన్యూ విద్యుత్ అధికారులతో కలిసి సైకిల్‌పై పర్యటించారు. నగర వీధుల్లో తిరుగుతూ పారిశుధ్యం, విద్యుత్ స్తంభాలు, రోడ్డుకు అడ్డుగా ఉన్న హ్యాండ్ బోర్లు, డివైడర్లు, సెంట్రల్ డివైడర్లలో ఉన్న మొక్కలు, మురుగు కాల్వలు పరిశీలించి అక్కడక్కడ పేరుకుపోయిన చెత్తను తొలగించాలని ఆదేశించారు. మున్సిపల్ కార్యాలయం నుండి బైపాస్ రోడ్డు మీదగా నూతన బస్‌స్టాండ్‌కు చేరుకుని టాయిలెట్స్‌ను పరిశీలించారు. దుకాణదారులతో మాట్లాడి వస్తువుల ధరలు అడిగి తెలుసుకున్నారు. పలువురు ప్రయాణికులను కలిసి వారి ప్రయాణ వివరాలు, అక్కడ ఉన్న సేవలు, సౌకర్యంపై ఆరా తీశారు. 50వ డివిజన్ మామిళ్లగూడెం పెద్ద మార్కెట్‌లోకి వెళ్ళి అక్కడ రైతులు, కూరగాయల వ్యాపారులతో మాట్లాడారు. ప్రతి రోజు అధిక మొత్తంలో కూరగాయల వ్యర్థాలు ఆలస్యంగా తొలగిస్తున్నారని ఫిర్యాదు చేశారు. ఆయా చెత్త తొలగింపు పనులను తక్షణమే పరిశీలించి చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. పివి.నర్సింహారావు పార్క్‌ను పరిశీలించారు. టాయిలెట్స్, గ్రీనేరీ, ఓపెన్ జిమ్‌లను పరిశీలించారు. పార్క్‌లో కరాటే శిక్షణ పొందుతున్న చిన్నారులతో ముచ్చటించారు. బుర్హాన్‌పురం, బస్‌డిపో, మయూరి సెంటర్, త్రీ టౌన్ జూబ్లీపుర ప్రాంతాల్లో పర్యటించారు. 46వ డివిజన్‌లో మరమ్మతులు జరుగుతున్న మయూరి సెంటర్ బ్రిడ్జి పనులను పరిశీలించారు. ఆయా పనుల వివరాలను ఆర్అండ్‌బి ఈఈ శ్యామ్ ప్రసాద్‌ను అడిగి తెలుసుకున్నారు. 35వ డివిజన్ బురద రాఘవాపురం ఎస్సీ కాలనీలో పర్యటించి స్థానిక గహాల వారితో మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మిషన్ భగీరథ పథకం ద్వారా ఏర్పాటు చేసిన త్రాగునీటి ప్రధాన పైప్ లైన్ ను మంత్రి పువ్వాడ ప్రారంభించారు. తాగునీటి ఎద్దడికి శాశ్వత పరిష్కారం కోసం 32వ డివిజన్ గుట్టల బజార్‌లో మిషన్ భగీరథ పథకం ద్వారా పబ్లిక్ హెల్త్ అధ్వర్యంలో నిర్మించిన 2300 కెఎల్ సామర్థ్యం కలిగిన ఓవర్ హెడ్ ట్యాంక్‌ను పరిశీలించారు. గుట్టల బజార్, జహీర్‌పుర, రాజేంద్రనగర్, శ్రీనివాస్ నగర్ బ్రిడ్జి మీదగా చర్చ్ కాంపౌండ్, బోనకల్ క్రాస్ రోడ్, చెరువు బజార్, మాణిక్య నగర్, అబ్దుల్ కలాం నగర్ మీదగా మమత రోడ్ వరకు పర్యటించారు.

ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ మురుగు సమస్యను సైతం పూర్తిగా తొలగించాలనే ఉద్దేశంతోనే డివిజన్‌కు రూ.40 లక్షలు కేవలం డ్రైన్స్ నిర్మాణం కోసమే కేటాయించామని అన్నారు. ప్రస్తుతం నిర్మించిన గోళ్ళపాడు ఛానల్ అండర్ గ్రౌండ్ 13 కి.మి. ఎలా చేశామో, త్వరలో 23 కిలో మీటర్ల మేర అండర్ డ్రైనేజ్ నిర్మాణ చేయాలని తలచామని, ఆయా పనులకు పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ అతి త్వరలో శంకుస్థాపన చేయనున్నట్లు చెప్పారు.

ఈ కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, మునిసిపల్ ఇఇ కష్టాలాల్, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ శైలజ, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ విధానాలతో

గిరిజన హక్కులకు భంగం

అటవీ నియమాల చట్టాన్ని రద్దు చేసే విధంగా చర్యలు తీసుకోండి

జాతీయ గిరిజన కమిషన్ సభ్యులు ఆనంత్ నాయక్‌కి వినతి

నవతెలంగాణ- ఖమ్మం



ఖమ్మం పర్యటన విచ్చేసిన జాతీయ గిరిజన కమిషన్ సభ్యులు ఆనంత్ నాయక్‌ను సోమవారం ఖమ్మం ఎన్ఎస్పి గెస్ట్‌హౌస్‌లో గిరిజన సంఘాలు, ఎన్జీవోలతో నిర్వహించిన సమావేశంలో తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలతో పాటు కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న వ్యతిరేక చట్టాల గురించి వివరించి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా భూక్యా వీరభద్రం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అటవీ నియమాల చట్టం పేరుతో ఉన్న చట్టాలను తూట్లు పొడిచే విధంగా కుట్ర చేస్తుందని, పోడు భూములకు కేంద్ర ప్రభుత్వం చొరవతో అందరికీ హక్కు పత్రాలు ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలని, ప్రైవేట్ రంగంలో గిరిజనకు రిజర్వేషన్ కల్పించే విధంగా కేంద్ర ప్రభుత్వాన్ని సిఫారసు చేయాలని కోరారు. ఐటీడీఏ ద్వారా పెండింగ్లో ఉన్న రోడ్లు కొనిజర్ల మండలం మేకల కుంట నుండి జంపాలనగర్, గద్దల గూడెం నుంచి విక్రమ్ నగర్ తారు రోడ్డు ఆరు సంవత్సరాల క్రితం మంజూరై ఇప్పటికీ పనులు ప్రారంభం చేయలేదని కమిషన్ దష్టికి తీసుకెళ్లారు. ఖమ్మంలో గిరిజనుల అభివద్ధి సంక్షేమం కొరకు ఐటిడిఏ ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టాలని, ఏజెన్సీ గిరిజన చట్టాలను పకడ్బందీగా అమలు చేసే విధంగా గిరిజన హక్కులను కాపాడాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. జిల్లా వ్యాప్తంగా 20 సమస్యలను రాతపూర్వకంగా తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అందజేశారు. కమిషన్ సభ్యులు ఆనంద్ కుమార్ మాట్లాడుతూ గిరిజన సంఘం నేత భూక్యా వీరభద్రం లేవనెత్తిన సమస్యలను జిల్లా అధికారుల రివ్యూ సమావేశంలో అన్ని శాఖల అధికారులతో మాట్లాడి పరిష్కారానికి కృషి చేస్తానని చేసిన సూచనలను కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్రపతికి నివేదిక అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా నాయకులు తేజావత్ కృష్ణకాంత్, ధరావత్ నంద్యా నాయక్, ధరావత్ మాన్ సింగ్ నాయక్, బానోతు శ్రీనివాసరావు, భూక్యా నాగేశ్వరరావు పాల్గొన్నారు.



పలు కార్యక్రమాలకు హాజరైన వాసిరెడ్డి రామనాథం

నవ తెలంగాణ - బోనకల్

మండల పరిధిలోని పెద్దబీరవల్లి గ్రామంలో సోమవారం జరిగిన పలు కార్యక్రమాలకు తెలుగుదేశం రాష్ట్ర ఉపాధ్యక్షులు వాసిరెడ్డి రామనాథం పాల్గొన్నారు. పులగం హనుమంతరావు కుమార్తెల ఓణీల వేడుకకు వాసిరెడ్డి రామనాథం హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన చింతలచెర్వు అనంతరాములు దశదిన కార్యక్రమానికి హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ట్రాక్టర్‌పై నుంచి జారిపడి కాలు విరిగిన యనమద్ది నాగేశ్వరరావుని పరామర్శించారు. కార్యక్రమంలో టిడిపి జిల్లా కమిటీ సభ్యులు సాధినేని హనుమంతరావు, రాష్ట్ర నాయకులు మైనేడి జగన్మోహన్ రావు, జిల్లా నాయకులు మైనేని రవికుమార్, గ్రామ నాయకులు పంది వెంకట్రావు, రావూరి మంగయ్య యనమద్ది వెంకటేశ్వరరావు, ఆదియ్య, కంచెటి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఏఎస్సై, హెడ్ కానిస్టేబుళ్లకు పోస్టింగ్

నవతెలంగాణ- ఖమ్మం

ఇటీవల బదిలీపై వివిధ జిల్లాల నుండి ఖమ్మం జిల్లాకు వచ్చిన వారితో పాటు పదోన్నతి పొంది పోస్టింగ్ కోసం వేచి వున్న ఏడుగురు ఏఎస్సై, తొమ్మిది మంది హెడ్ కానిస్టేబుళ్లకు వివిధ పోలీస్ స్టేషన్లలోని ఖాళీలను భర్తీ చేసేందుకు పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ కౌన్సిలింగ్ నిర్వహించారు. సోమవారం ఖమ్మం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో సీనియారిటీ ప్రకారం ఒక్కొక్కరి నేరుగా మాట్లాడుతూ కౌన్సిలింగ్ నిర్వహించి కోరుకున్న చోట పోస్టింగ్ అవకాశం కల్పిస్తామని పోలీస్ కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో సెక్షన్ సూపరింటెండెంట్ జానకీరామ్ పాల్గొన్నారు.

నేటి నుంచి దోస్త్ అడ్మిషన్లు ప్రారంభం

నవతెలంగాణ- ఖమ్మం

2023-24 వార్షిక విద్యా సంవత్సరానికి డిగ్రీ ప్రథమ సంవత్సరం ప్రవేశాల ఆన్లైన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ నేటి నుంచి ప్రారంభం కానున్నదని ఎస్ఆర్అండ్ బిజిఎన్ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మొహ్మద్ జాకిరుల్లా ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీ ఆన్లైన్ సర్వీసెస్ తెలంగాణ (దోస్త్),-2023లో తొలి దశ రిజిస్ట్రేషన్ మంగళవారం ప్రారంభమై, జూన్ 10వ తేదీ వరకు కొనసాగినున్నదని తెలిపారు. వెబ్‌ఆప్షన్లను ఈ నెల 20వ తేదీ నుంచి జూన్ 11 వ తేదీ వరకు పెట్టుకోవచ్చని తెలిపారు. సెల్ఫ్ రిపోర్టింగ్ కూడా మంగళవారం నుంచి జూన్, 25 వరకు ఉంటుందని సూచించారు. రెండో దేశ రిజిస్ట్రేషన్ రూ.400 రుసుంతో జూన్ 16 నుండి 26 వరకు, వెబ్ ఆప్షన్స్ 27 వరకు విద్యార్థులు ఇవ్వాలని తెలిపారు. జూన్ 30వరకు రెండో దశ సీట్ల కేటాయింపు, జూలై 1నుంచి 5వరకు ఆన్లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్ అనంతరం మూడో దశ రిజిస్ట్రేషన్స్, వెబ్ ఆప్షన్స్ జులై 6వరకు కొనసాగుతాయని తెలిపారు. ఇతర వివరాలకు, సందేహాల నివత్తి కోసం తమ కళాశాలలో గల దోస్త్ హెల్ప్ లైన్ సెంటర్‌ని సంప్రదించాలని సూచించారు. విద్యార్థులు తమ వ్యక్తిగత సమాచారం, ఓటిపిలను అపరిచితులతో పంచుకోవద్దని తెలిపారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు పరిశీలన

నవతెలంగాణ- ఖమ్మం

నగరంలోని 60వ డివిజన్ రామన్నపేటలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు కేతినేని హరీష్, కొండబాల కరుణాకర్, చేతుల నాగేశ్వరరావు పరిశీలించి రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు బాధలను స్వయంగా అడిగి తెలుసుకొన్నారు. కార్యక్రమంలో నాయకులు నాగార్జున శ్రీనివాస్, కూచిపూడి జై చౌదరి, పాలడుగు క్రిష్ణప్రసాద్, చంద్రరవి, ఏపూరి వీరభద్రం, పొట్లపల్లి కోటేశ్వరరావు, చావా నరేంద్ర, బుల్లెట్ శ్రీనివాస్, ఖమ్మంరూరల్ మండల నాయకులు కూచిపూడి హనుమంతరావు, పుసులూరి నాగయ్య వడ్డూరి బాబు పాల్గొన్నారు.

ఆటోపై యూనియన్ స్టిక్కర్ ఉండాలి : ఎస్ఐ

నవతెలంగాణ - వైరా



ప్రతి ఆటోపై యూనియన్ స్టిక్కర్ ఉంటే గుర్తింపు కార్డు లాంటిదని వైరా ఎస్సై వీరప్రసాద్ అన్నారు. సోమవారం స్థానిక మున్సిపాలిటీ పరిధిలో వైరా-ఖమ్మం రూట్‌లో ప్రయాణించే ఆటో స్టాండ్‌లో మైత్రి ఆటో యూనియన్ స్టిక్కర్లు ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటోపై యూనియన్ స్టిక్కర్ ఉండటం వల్ల ఆటోను త్వరగా గుర్తుపట్టడానికి వీలుగా ఉంటుందని, ఆటో యజమానులు డ్రైవర్లందరూ తమ తమ ఆటోలపై యూనియన్ స్టిక్కర్ విధిగా అతికించాలని సూచించారు. కార్యక్రమంలో స్థానిక మైత్రి ఆటో యూనియన్ ప్రెసిడెంట్ పమ్మి రామకృష్ణ, వైస్ ప్రెసిడెంట్ పమ్మి వెంకన్న, పమ్మి ప్రసాద్, కొత్తపల్లి అచ్యుతరావు తదితరులు ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

మొక్కజొన్న కొనుగోలు కేంద్రం వెంటనే ప్రారంభించాలి

మార్క్‌ఫెడ్ అధికారులకు కలెక్టర్ గౌతమ్ ఆదేశం

నవతెలంగాణ-వైరాటౌన్



వైరా మండలంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం వెంటనే ప్రారంభించాలని తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు జిల్లా కలెక్టర్ గౌతమ్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు. స్పందించిన జిల్లా కలెక్టర్ గౌతమ్ వైరా మండలం గొల్లెనపాడు, అష్టగుర్తి, గొల్లపూడి సమీపంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని మార్క్ ఫెడ్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ జిల్లాలో కొన్ని మండలాలలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు లేదని, అక్కడ ఉన్న రైతులు మొక్కజొన్న పంటకు ప్రభుత్వ మద్దతు ధర కోసం ఎదురు చూస్తున్నారని కలెక్టర్ గౌతమ్ దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన కలెక్టర్ గౌతమ్ మొక్కజొన్న పంట సాగు విస్తీర్ణం ఆధారంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు జరిగిందని, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయని మండలాల రైతులు తమ సమీపంలోని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో విక్రయం చేయవచ్చు అని, మొక్కజొన్న పంట తక్కువ సాగు చేసిన మండలాల రైతులకు సమాచారం అందించాలని అదనపు కలెక్టర్ మధుసూదనరావుకు సూచించారు. దళారులు రైతులు దగ్గర కొనుగోలు చేసి ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో విక్రయం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ(ఎం) వైరా మండల కార్యదర్శి తోట నాగేశ్వరరావు, రైతు సంఘం జిల్లా నాయకులు బాణాల శ్రీనివాసరావు, కృష్ణమాచారి, గోలెనపాడు, అష్టగుర్తి గ్రామాలలో రైతులు పాల్గొన్నారు.

త్రివేణి విద్యార్థులను అభినందించిన మంత్రి

నవతెలంగాణ- ఖమ్మం



ఎస్ఎస్‌సి-2023 ఫలితాల్లో 10 జీపీఏ సాధించిన త్రివేణి విద్యార్థులను రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సోమవారం అభినందించారు. ఈసందర్భంగా త్రివేణి విద్యా సంస్థల అధిపతి గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ తమ విద్యార్థులు 56 మంది 10 జీపీఏ, 196 మంది 9.7కిపైగా, 479 మంది 9.0కి పైగా సాధించారని తెలిపారు. అలాగే ఖమ్మం త్రివేణి నుండి 10/10 జీపీఏ సాధించిన విద్యార్థులు 11, 9.8 పైన 20 మంది, 9.7 పైన 36 మంది, 9.5 పైన 50 మంది, 9.3 పైన 66 మంది, 9.2 పైన 79 మంది, 9 పైన 93 మంది, 8 పైన జీపీఏ సాధించిన విద్యార్థులు 157 మంది ఉన్నారు. 100 శాతం ఉత్తీర్ణత సాధించిన త్రివేణి పాఠశాల విద్యార్థులు మరొకసారి ఫలితాల్లో రికార్డు సృష్టించారని తెలిపారు. ప్రతి ఇద్దరిలో ఒకరు 9 జీపీఏ సాధించారని, ఈ అద్భుత ఫలితాలు సాదించన విద్యార్థిని విద్యార్థులను రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందించారు. కార్యక్రమంలో త్రివేణి కృష్ణవేణి సంస్థల అధిపతి వేంకటేశ్వరరావు, సిఆర్వో మురళీకృష్ణ, ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్, అకాడమిక్ ఇంచార్జి ముస్తఫా, ఐఐటీ అకాడమిక్ ఇంచార్జి అశోక్, చార్లెస్, సందీప్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



4న బహిరంగ సభకు భారీ జన సమీకరణ

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని



నవతెలంగాణ- ఖమ్మం

భారతదేశ వ్యాప్తంగా బిజెపి తిరోగమనం ప్రారంభమైందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు తెలిపారు. సోమవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో సిపిఐ జిల్లా విస్తృత స్థాయి కౌన్సిల్ సమావేశం మహ్మద్ మౌలానా అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రానున్న కాలంలో కమ్యూనిస్టు పార్టీని రాష్ట్ర వ్యాప్తంగా విస్తత పరిచేందుకు పార్టీ కార్యక్రమాలను మరింత వేగవంతం చేయాలని రాష్ట్ర సమితి నిర్ణయించిందన్నారు. జూన్ నాలుగున కొత్తగూడెంలో భారీ బహిరంగ సభను నిర్వహించనున్నట్లు తెలిపారు. సిపిఐ బలాన్ని ప్రతిబింభింపజేసే రీతిలో బహిరంగ సభను నిర్వహించనున్నామన్నారు. సమావేశంలో సిపిఐ సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు, సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి, ఎస్ కె జానిమియా పాల్గొన్నారు.

సీఎం కప్- 2023 క్రీడా పోటీలను ప్రారంభించిన మంత్రి

నవతెలంగాణ- ఖమ్మం

సీఎం కప్- 2023 పోటీల్లో భాగంగా మునిసిపల్ పరిధిలో నిర్వహించనున్న క్రీడా పోటీలను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఖో-ఖో, కబడ్డీ, అథ్లెటిక్స్, వాలీ బాల్, ఫుట్ బాల్ క్రీడలను మంత్రి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో వేసవి క్రీడా శిబిరాల్లో 6 వేల పైచిలుకు పిల్లలు నమోదు చేసుకున్నారని, అందులో 50 శాతానికి పైగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్నవారేనని, అందరూ క్రీడా పోటీల్లో పాల్గొనాలని, ప్రతిభను చాటాలని అన్నారు. తీవ్ర ఎండల దష్ట్యా జాగ్రత్తలు తీసుకోవాలని, ఉదయం 6 నుండి 9 గంటల వరకు, సాయంత్రం 5 నుండి 7 గంటల వరకు పోటీలు నిర్వహించాలని, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటుతో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయాలని మంత్రి తెలిపారు. జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ సీఎం కప్-2023 ని మునిసిపల్, మండల స్థాయిల్లో సోమవారం నుండి ప్రారంభించినట్లు 5 విభాగాల్లో పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండల, మునిసిపల్ స్థాయిల్లో ప్రతిభ కనపరచిన వారికి జిల్లా స్థాయికి ఎంపిక చేస్తారని, జిల్లా స్థాయిలో 11 విభాగాల్లో పోటీలు ఉంటాయని, జిల్లా స్థాయిలో ప్రతిభ కనపరచిన వారికి రాష్ట్ర స్థాయికి ఎంపిక చేస్తారని, రాష్ట్ర స్థాయిలో 18 విభాగాల్లో పోటీలు నిర్వహిస్తారని తెలిపారు. కార్యక్రమంలో పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్. వారియర్, నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, జిల్లా విద్యా శాఖ అధికారి సోమశేఖర్ శర్మ, జిల్లా యువజన, క్రీడల అభివద్ధి అధికారి పరంధామ రెడ్డి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ముదిగొండ : క్రీడలు శారీరక, మానసిక ధృడత్వానికి దోహదం చేస్తాయని జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు అన్నారు. ముదిగొండ హైస్కూల్లో సీఎం కప్ క్రీడలను సోమవారం ఆయన లాంచనంగా ప్రారంభించారు. కార్యక్రమంలో దిశా జిల్లా కమిటీ సభ్యురాలు చింతలచెరువు లక్ష్మి,ఎంపీపీ సామినేని హరిప్రసాద్,జడ్పిటిసి పసుపులేటి దుర్గ, రైతు సమన్వయసమితి మండల కన్వీనర్ పొట్ల ప్రసాద్,నేలకొండపల్లి ఏఎంసి డైరెక్టర్ బత్తుల వీరారెడ్డి,డిసిసిబి డైరెక్టర్ వేముల శ్రీనివాస్, గోకినేపల్లి ఎంపిటిసి సభ్యులు పెద్దపొంగు రాంబాబు,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వాచిపల్లి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

ఎర్రుపాలెం : సీఎం కప్పు టోర్నమెంట్ ను మండల అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. మండల కేంద్రమైన ఎర్రుపాలెం జిల్లా పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల నందు ఎంపీపీ దేవరకొండ శిరీష, జడ్పిటిసి శీలం కవిత, ఎస్సై సురేష్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఎర్రుపాలెం సొసైటీ అధ్యక్షులు మూల్పూ రి శ్రీనివాసరావు, సర్పంచ్ మొగిలి అప్పారావు, ఎంపీఓ శ్రీ లక్ష్మి, సూపరిండెంట్ వెంకటేశ్వరరెడ్డి, పంచాయతీ సెక్రెటరీలు పాల్గొన్నారు.

వైరా : సోమవారం వైరా ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో క్రీడలను అధికారులు, మండల స్థాయి ప్రజా ప్రతినిధులతో కలిసి మునిసిపల్ చైర్మన్ సూత కాని జైపాల్ సీఎం కప్ పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ వేల్పుల పావని, జడ్పిటిసి నంబూరి కనకదుర్గ, ఎంపిడిఓ శ్రీదేవి, ఎస్ఐ శాఖమూరి వీర ప్రసాద్ పాల్గొన్నారు.

మధిర : క్రీడలు మానసిక ఉల్లాసానికి, శరీర ధృఢత్వానికి ఉపయోగపడతాయని మండల పరిషత్ అధ్యక్షురాలు మెండెం లలిత, మున్సిపల్ చైర్‌పర్సన్ మొండితోక లత తెలిపారు. సోమవారం స్థానిక టివియం పాఠశాల ఆవరణలో సీఎం కప్ మండల స్థాయి క్రీడల పోటీలను వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎస్.కె సాలార్ సాహెబ్, ఎంఈఓ ప్రభాకర్, మధిర మున్సిపాలిటీ వైస్ చైర్పర్సన్ శీలం విద్యాలత వెంకటరెడ్డి పాల్గొన్నారు.

తిరుమలాయపాలెం : గ్రామీణ ప్రాంత ఉంటున్న యువతీ యువకులలో ఉన్న క్రీడా నైపుణ్యాన్ని ప్రోత్సాహించడంతో పాటు వారిలోని నైపుణ్యాన్ని వెలికితీసేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ సీఎం కప్ -2023 కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ఎంపీపీ బోడ మంగీలాల్ నాయక్ తెలిపారు. సోమవారం మండల పరిధిలోని పిండిప్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాల అవరణలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడశాఖ అధ్వర్యంలో నిర్వహిస్తున్న సీఎం కప్ - 2023 మండల స్థాయి క్రీడా పోటీలను ఎంపీపీ బోడ మంగీలాల్ నాయక్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జయరాంనాయక్, ఎంపీఓ రాజేశ్వరి, తహశీల్దార్ పుల్లయ్య, ఎస్ఐ శ్రీనివాస్, సర్పంచ్ నామ ప్రసాద్, ఎంపిటీసీ పూలుగుజ్జు వెంకటేశ్వర్లు, కో ఆప్షన్ సభ్యులు సైఫూద్దీన్, తిరుమలాయపాలెం సర్పంచ్ కొండబాల వెంకటేశ్వర్లు, జడ్పీటీసీ సభ్యులు బెల్లం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కల్లూరు : గ్రామీణ ప్రాంతంలో ఉన్న క్రీడాకారులను ప్రోత్సహించి వారిని క్రీడాకారులుగా తయారు చేయడం కోసమే ప్రభుత్వం ఎన్నో సౌకర్యాలు కల్పిస్తుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య అన్నా రు. సీఎంకప్-2023 కల్లూరు మండల స్థాయి పోటీలను అటహాసంగా స్థానిక శాసన సభ్యులు శ్రీ సండ్ర వెంకట వీర య్య సోమవారం స్థానిక గ్రీన్ఫీల్డ్ స్టేడియంలో జండా ఊపి ప్రారంభించారు . కార్యక్రమంలో కల్లూరు మండల ప్రజా ప్రతినిధులు ఎంపీపీ బీరవల్లి రఘు, జడ్పిటిసి కట్టా అజయ్ కుమార్, రైతు సమన్వయ సమితి సభ్యులు లక్కినేని రఘు, పసుమర్తి చంద్రరావు, కాటమనేని వెంకటేశ్వరరావు, మేకల కష్ణ, మండల పార్టీ నాయకులు పెడకంటి రామకష్ణ, అధికార యంత్రాంగం కల్లూరు మండలం ఎంపీడీవో బానోతు రవికుమార్, తహసిల్దార్ బాబ్జి ప్రసాద్ ఎస్సై రఘు ఎంఈఓ దామోదర ప్రసాద్ పాల్గొన్నారు.



వేంసూరు : జిల్లా క్రీడలు యువజన క్రీడా శాఖ ఆధ్వర్యంలో మండల స్థాయిలో నిర్వహిస్తున్న క్రీడల నిర్వహణలో ప్రచారంలో అధికారుల నిర్లక్ష్యానికి గ్రామీణ ప్రాంతాలలోని క్రీడాకారులు నిరాశ చెందుతున్నారు. కొన్ని గ్రామపంచాయతీలో క్రీడాకారులకు సమాచారం లేకపోవడంతో సోమవారం మొక్కుబడిగా క్రీడలను ప్రారంభించారు. కలెక్టర్ ఆదేశాలు మేరకు ఉదయం ఆరు గంటలకు క్రీడలను ప్రారంభించాల్సి ఉండగా 11 గంటల వరకు ప్రారంభించడంతో వచ్చిన కొద్దిపాటి క్రీడాకారులు ఎండకు తట్టుకోలేక పోయారు. సీఎం ట్రోఫీ కప్పుపై ఇప్పటికే కలెక్టర్ సమీక్ష జరిపి మండల స్థాయిలో కమిటీలు వేసినప్పటికీ గ్రామాలలో తీసుకెళ్లడంలో అధికారుల వైఫల్యం ఉన్నట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై ఎంపీడీవో రమేష్‌ను వివరణ కోరగా క్రీడాకారులు తక్కువగా వచ్చిన మాట వాస్తవమేనని, లోపం ఎక్కడ జరిగిందో తెలుసుకొని మరొకసారి ఈ విధంగా జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటామని అన్నారు



తల్లాడ : సీఎం కప్-2023 పోటీలను సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సోమవారం ప్రారంభించారు. అనంతరం ఎంపీడీవో రవీందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో ఎంపీపీ డి శ్రీనివాసరావు, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు మోహన్‌రెడ్డి, డి.భద్రరాజు, డి.వెంకట్‌లాల్, సర్పంచ్ పి.సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మంరూరల్ : క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని ఖమ్మం రూరల్ ఎంపీపీ బెల్లం ఉమ,జెడ్పీటీసీ యండపల్లి వరప్రసాద్ అన్నారు.మూడు రోజుల పాటు నిర్వహించనున్న సీఎం కప్' మండల స్థాయి క్రీడలను మండల పరిధిలోని ఎం.వెంకటాయపాలెం గ్రామంలో సోమవారం వారు ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీవో అశోక్ కుమార్, ఎంపీవో శ్రీనివాసరావు, సర్పంచ్ మందటి సంధ్యారాణి, ఎంపీటీసీ నండ్ర ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి అనురాధ, సిబ్బంది, నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు..

మొక్కజొన్న కొనుగోలును రైతుల సద్వినియోగం చేసుకోవాలి

జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు

నవతెలంగాణ- ముదిగొండ



మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలలో మొక్కజొన్నలు విక్రయించి రైతుల మద్దతు ధర పొంది సద్వినియోగం చేసుకోవాలని జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు అన్నారు. మండల పరిధిలో పమ్మి, వనంవారికిష్టాపురం గ్రామాలలో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను సోమవారం ఆయన లాంఛనీయంగా ప్రారంభించారు. కార్యక్రమంలో ముదిగొండ సొసైటీ చైర్మన్ తుపాకుల యలగొండస్వామి, ఎంపీపీ సామినేని హరిప్రసాద్, జడ్పిటిసి పసుపులేటి దుర్గ, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ పోట్ల ప్రసాద్, ఎంపీటీసీ సభ్యురాలు దమ్మాలపాటి సరస్వతి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వాచేపల్లి లక్ష్మారెడ్డి, వల్లాపురం గ్రామ సర్పంచ్ అమడాల జక్కర్, బిఆర్ఎస్ పార్టీ బంక మల్లయ్య, పచ్చా సీతారామయ్య పాల్గొన్నారు.

నేడు యడవల్లిలో కంటి వెలుగు ప్రారంభం

నవతెలంగాణ-ముదిగొండ

మండల పరిధిలో యడవల్లి గ్రామ పంచాయతీలో మంగళవారం ప్రజా ప్రతినిధులచే కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్నట్లు పిహెచ్సి వైద్యాధికారి అంకం అరుణాదేవి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గ్రామంలోని ప్రతి ఒక్కరూ కంటి వెలుగు శిబిరం ఉపయోగించుకోవాలని ఆమె కోరారు.

నేటి యువతకు త్రినాధ్ ఆదర్శం

- సత్తుపల్లి స్వచ్ఛంద సంస్థల సమన్వయకర్త చిత్తలూరి

- కమాండెంట్ త్రినాధ్‌కు సత్కారం

నవతెలంగాణ-సత్తుపల్లి

సత్తుపల్లి మండలంలో సామాన్య రైతుకుటుంబంలో జన్మించి, కష్టపడి చదివి, ప్రభుత్వ కొలువు సాధించి నేడు ఎస్పీ హెూదాలో ఉన్నత స్థాయి కమాం డెంట్‌గా ఎదిగిన నరుకుళ్ళ త్రినాధ్‌ను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని సత్తుపల్లి మండల స్వచ్ఛంద సంస్థల సమన్వయకర్త చిత్తలూరి ప్రసాద్ అన్నారు. సోమవారం హైదరాబాద్‌లోని పోలీస్ డైరక్టరేట్ కార్యాలయంలో త్రినాధ్‌ను కలుసుకున్న చిత్తలూరి ప్రసాద్, సృజనా సాహితీ సమాఖ్య బాధ్యులు బొల్లేపల్లి మధు సూదనరాజులు ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సత్తుపల్లి ప్రాంతానికి చెందిన వారు ఎవరైనా సహాయం కోరితే తనకున్న పరిధిలో వారికి రాజధానిలో వైద్య, విద్య, భద్రత తదితర సహాయాలు చేశారని త్రినాధ్‌ను కొనియాడారు.

ముగిసిన రెండు జిల్లాల స్థాయి జూనియర్ కబడ్డీ పోటీలు

నవతెలంగాణ-ఎర్రుపాలెం

క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగా పంచుకోవాలని బహుమతుల దాత కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాజుల దేవరపాడు గ్రామపంచాయతీ సర్పంచ్ వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి క్రీడాకారులకు సూచించారు. ఎర్రుపాలెం మండల పరిధిలోని రాజుల దేవరపాడు గ్రామంలో హనుమాన్ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన ఖమ్మం జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎన్టీఆర్ రెండు జిల్లాల స్థాయిలో జూనియర్ కబడ్డీ పోటీలు సోమవారంతో ఘనంగా ముగిసాయి. బహుమతులను దాత వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి గెలుపొందిన జట్లకు అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బండారు నరసింహారావు, వేమిరెడ్డి జగన్మోహన్ రెడ్డి, బండార్ రామారావు, మగినం కృష్ణ, మల్లెల వెంకటేష్, మల్లెల వెంకట్రావు, పాశం రవి, బాజీ, పుల్లారెడ్డి, చిన్న పుల్లారెడ్డి పాల్గొన్నారు.

BEFORE THE CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS AT KHAMMAM
DISPUTE NO. 41 OF 2019

M/s.Kapil Chits (Telangana) Private Limited, H.NO.15-13-289/1/1, Stambhadri Branch, Bypass Road, Khammam District, Represented by its Branch Foreman, S.Venkateswara Reddy, S/O. Rami Reddy, Hindu, aged about 42 years,Occ. Foreman Of above.
.........DISPUTANT
VERSUS
Mr.Peetikaparambilchacko Varughese, & 3 Others
To
Opponent No.1. Peetikaparambilchacko Varughese, S/o Chacko, Age: 52 Years, Occ: Auto Driver, R/o H.No.10-06-26/4, Mamillagudem, Khammam Town & District.
Opponent No.2. Kodavatikanti Rama Chandra Murthy, S/o K.V.G.V. Subramanyam, Age: 51 Years, Occ: Head Constable, R/o H.No.12/124/21, Plot.No.2, Ayodya Nagar, Nagole, Rangareddy-500068.
Opponent No.4. Shaik Abdul Aleem, S/o Abdul Azeez, Age: 58 Years, Occ: Own House Holder, R/o H.No. 9-9-28, Ramalayam Vari Veedhi, Sakali Veedhi, Khammam Town & District.
........OPPONENTS

Whereas the disputant file the above Arbitration/ Dispute for the recovery of the money of Rs. 66,923/- against you and others and where as the above Arbitration/ Dispute is posted to **30-05-2023** for your appearance.
Take Notice that in default of your appearance in person before the Deputy Registrar of Chits/Arbitrator, Khammam on the above said date at 11:30 AM the matter will be determined setting you exparte.
Chit Arbitrator,
Deputy Registrar of Chits,
Khammam.

BEFORE THE CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS AT KHAMMAM
DISPUTE NO. 82 OF 2021

M/s.Kapil Chits (Telangana) Private Limited,H.NO.1-7, R.V.Complex 1st Floor, Madhira,Khammam District, Represented by its Branch Foreman, P. Anvesh, S/o, Venkateswar Rao, Age: 32 Years, Occ. Foreman Of above.
.........DISPUTANT
VERSUS
Mr.Pillutla Saidulu, & 2 Others
To
Opponent No.1. Pillutla Saidulu, S/o Sriramulu, Age: 75 years, Occ: Pension Holder, R/o. H.No. 1-917/2, Near Govt. Hospital, Sundaraiah Nagar, Madhira, Khammam District.
Opponent No.2. Kurapathi Bhavani Shankar Raju, S/o. Ramakrishna Raju, Age: 43 years, Occ: SGT., UPS Nagavarapupadu, R/o. H. No. 1-117/18/1, Siddareddy Nagar, Near, Excise Polistaion, Madhira (M), Khammam District. .507203
Opponent No.3. Nandru Surya Prakash Rao, S/o. Lingaiah, Age: 49 years, Occ: Record Asst. ZPPS., Madupalli, Madhira, R/o. H. No. 3-57, SC-Colony, Babpuji Road, Madhira Mandal, Khammam District. 507203.
........OPPONENTS

Whereas the disputant file the above Arbitration/ Dispute for the recovery of the money of Rs. 70,342/- against you and others and where as the above Arbitration/ Dispute is posted to **30-05-2023** for your appearance.
Take Notice that in default of your appearance in person before the Deputy Registrar of Chits/Arbitrator, Khammam on the above said date at 11:30 AM the matter will be determined setting you exparte.
Chit Arbitrator,
Deputy Registrar of Chits,
Khammam.

BEFORE THE CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS AT KHAMMAM
DISPUTE NO. 74 OF 2018

M/s.Kapil Chits (Kosta) Private Limited,H.NO.1-7, R.V.Complex 1st Floor, Madhira,Khammam District, Represented by its Branch Foreman, CH.Narasimha Rao, S/o, Gurulingam, Age:32 Years, Occ. Foreman Of above.
.........DISPUTANT
VERSUS
Mr.Challa Upender, & 2 Others
To
Opponent No.2. Talari Swarna Martha Bai, W/o. Giridhar Prem Kumar, Age about 45 years,
Occ: M.P.H.C,R/o.H.No.3-200, Jayanagar Colony, Ballepalli, Khammam District.
........OPPONENTS

Whereas the disputant file the above Arbitration/ Dispute for the recovery of the money of Rs. 30,005/- against you and others and where as the above Arbitration/ Dispute is posted to **30-05-2023** for your appearance.
Take Notice that in default of your appearance in person before the Deputy Registrar of Chits/Arbitrator, Khammam on the above said date at 11:30 AM the matter will be determined setting you exparte.
Chit Arbitrator,
Deputy Registrar of Chits,
Khammam.

BEFORE THE CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS AT KHAMMAM
DISPUTE NO. 108 OF 2016

M/s.Kapil Chits (Kosta) Private Limited,H.NO.1-7, R.V.Complex 1st Floor, Madhira,Khammam District, Represented by its Branch Foreman, CH.Narasimha Rao, S/o, Gurulingam, Age:32 Years, Occ. Foreman Of above.
.........DISPUTANT
VERSUS
Mr. Marsakatla Nageswar Rao, & 5 Others
To
Opponent No.3. Katukuri Prasada Rao S/o Rajappa, Age: 40 Years, Occ: ZA, ZPSS, Kurnavalli, R/o H.No.9-23/3, YSR Marg, Wyra Post Mandal, Khammam District.
........OPPONENTS

Whereas the disputant file the above Arbitration/ Dispute for the recovery of the money of Rs. 4,50,108/- against you and others and where as the above Arbitration/ Dispute is posted to **30-05-2023** for your appearance.
Take Notice that in default of your appearance in person before the Deputy Registrar of Chits/Arbitrator, Khammam on the above said date at 11:30 AM the matter will be determined setting you exparte.
Chit Arbitrator,
Deputy Registrar of Chits,
Khammam.

BEFORE THE CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS AT KHAMMAM
DISPUTE NO. 216 OF 2019

M/s.Kapil Chits (Kosta) Private Limited, SMC Complex, Mamatha Road, Rotary Nagar Branch, Khammam Town & District, Represented by its Branch Manager Cum Foreman,
.........DISPUTANT
VERSUS
Mr.Adalath Venkata Naga Kiran, & 3 Others
To
Opponent No.3. Voruganti Kittu, S/o Anjaiah, Age: 41 Years, Occ: Business, R/o H.NO:5-176, Chilkur, Suryapeta District.
Opponent No.4. Vutukuru Venu Gopal Rao, S/o Purushotham Rao, Age: 43 Years, Occ:Business, R/o H.No.7-32/3, Sai Prabath Nagar, Pedda Thanda, Khammam District.
........OPPONENTS

Whereas the disputant file the above Arbitration/ Dispute for the recovery of the money of Rs. 42,824/- against you and others and where as the above Arbitration/ Dispute is posted to **30-05-2023** for your appearance.
Take Notice that in default of your appearance in person before the Deputy Registrar of Chits/Arbitrator, Khammam on the above said date at 11:30 AM the matter will be determined setting you exparte.
Chit Arbitrator,
Deputy Registrar of Chits,
Khammam.

BEFORE THE CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS AT KHAMMAM
DISPUTE NO. 249 OF 2021

M/s. Kapil Chits (Kosta) Private Limited, H.NO.11-5-7/3/1, 2nd Floor, Wyra Road Z.P.Center, Khammam Town & District, Represented by its Foreman, G.Raju S/o Kumara Swamy, .Age: 35 Years, Occ: Foreman Of above,
.........DISPUTANT
VERSUS
Mrs. Azmeera Laxmi, & 7 Others
To
Opponent No.1. Azmeera Laxmi, D/O. Seetha, Age: 40 years, OCC: House Wife, R/O.H.No.8-1-264/3, Prashanthi Nagar, Khammam Town & District.
Opponent No.2. Azmeera Laxman, S/O. Mangya, Age: 47 years, OCC: MRI-II at DY Tahasildar, Kusumanchi, R/O.H.No.8-1-264/3, Prashanthi Nagar, Khammam Town & District.
Opponent No.4. Turaka Veerabhadram, S/O. Thirapathaiah, Age: 44 years, OCC: V.R.O at Palair, Kusumanchi, R/O.H.No.1-4-67, Saradhi Nagar, Khammam Town & District.
Opponent No.6. Gopoju Raja Ratnam, S/O. Janaiah, Age: 45 years, OCC: V.R.O at Chowtapalli Kusumanchi, R/O.H.No.4-146, Beerolu Village, Thirumalayapalem Mandal, Khamma District.
Opponent No.7. Mohammad Ayub Khan, S/O. Ahmad Khan, Age: 55 years, OCC: V.R.O at Rajupeta, Kusumanchi, R/O.H.No.11-1-127, Beside Raithu Bazar, Sriram Nagar, Khammam Town & Dist.
........OPPONENTS

Whereas the disputant file the above Arbitration/ Dispute for the recovery of the money of Rs. 25,315/- against you and others and where as the above Arbitration/ Dispute is posted to **30-05-2023** for your appearance.
Take Notice that in default of your appearance in person before the Deputy Registrar of Chits/Arbitrator, Khammam on the above said date at 11:30 AM the matter will be determined setting you exparte.
Chit Arbitrator,
Deputy Registrar of Chits,
Khammam.

BEFORE THE CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS AT KHAMMAM
DISPUTE NO. 101 OF 2016

M/s.Kapil Chits (Kosta) Private Limited,H.NO.1-7, R.V.Complex 1st Floor, Madhira,Khammam District, Represented by its Branch Foreman, CH.Narasimha Rao, S/o, Gurulingam, Age:32 Years, Occ. Foreman Of above.
.........DISPUTANT
VERSUS
Mrs.Loka Lakshmi, & 5 Others
To
Opponent No.1. Loka Lashmi, W/o.Satya Narasimha Rao, Occ: Business, R/o.Beside Sidda Reddy Bazar, Jammibanda, Khammam Town & Dist.
Opponent No.5. Yelavarthi Sarat Babu, S/O Rama Mohan Rao, Occ: Prop: Lakshmi General Stores. R/o.D.No. 6-993/1, Santhi Nagar, Jaggayyapeta, Krishna District.
........OPPONENTS

Whereas the disputant file the above Arbitration/ Dispute for the recovery of the money of Rs. 46,974/- against you and others and where as the above Arbitration/ Dispute is posted to **30-05-2023** for your appearance.
Take Notice that in default of your appearance in person before the Deputy Registrar of Chits/Arbitrator, Khammam on the above said date at 11:30 AM the matter will be determined setting you exparte.
Chit Arbitrator,
Deputy Registrar of Chits,
Khammam.

BEFORE THE CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS AT KHAMMAM
DISPUTE NO. 80 OF 2021

M/s. Kapil Chits (Telangana) Private Limited, H.NO.11-5-7/3/1, 2nd Floor, Wyra Road Z.P.Center, Khammam Town & District, Represented by its Foreman, A.V.Rajendra Kumar, S/O. Venkateswarlu, Hindu, aged about 52 years, Occ: Foreman Of above,
.........DISPUTANT
VERSUS
Shaik Gousiya Begam, & 4 Others
To
Opponent No.1. Shaik Gousiya Begam, W/O. Khadar Ali, Age: 29 years, OCC: House Wife, R/O.H.No.5-2-188, Mustafa Nagar, Khammam Town & District.
Opponent No.3. Shaik Mansoori Ali, S/O. Mahaboob Ali, Age: 53 years, OCC: Head Constable-886, DTC Khammam, R/O. H.No.5-2-188, 3-38, Musthafa Nagar, Khammam Town & District.
Opponent No.4. Mohammad Abdul Saleem, S/O. Abdul Hameed, Age: 36 years, OCC: Track MNTR-IV, DKJ, R/O. H.No.3-1-120, Laxi Talkies Road, Dornakal, Mahabubabad District.
Opponent No.5. Shaik Khadar Ali, S/O. Ahmed Ali, Age: 31 years, OCC: Collection Asst. Kapil Chits Kosta Pvt.Ltd. ZP Centre Branch, Khammam, R/O.H.No.5 -2-188, Musthafa Nagar, Khammam Town & Dist.
........OPPONENTS

Whereas the disputant file the above Arbitration/ Dispute for the recovery of the money of Rs.1,91,225/- against you and others and where as the above Arbitration/ Dispute is posted to **30-05-2023** for your appearance.
Take Notice that in default of your appearance in person before the Deputy Registrar of Chits/Arbitrator, Khammam on the above said date at 11:30 AM the matter will be determined setting you exparte.
Chit Arbitrator,
Deputy Registrar of Chits,
Khammam.

BEFORE THE CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS AT KHAMMAM
DISPUTE NO. 118 OF 2021

M/s. Kapil Chits (Kosta) Private Limited, D.NO.2-3-117, Ist Floor, Near Rajiv Gandhi Statue, Gandhichowk, Khammam Town & District, Represented by its Foreman, CH. Thirupathi Rao, S/o. Venkateswarlu, Age: 34 years, Occ: Foreman Of above.
.........DISPUTANT
VERSUS
Vasamsetty Upender, & 4 Others
To
Opponent No.2. Kasparaju Nagaraju, S/O. Yadagiri, Age: 40 years, OCC: Typist I.E.E. I & CADD, IB Division, Kothagudem, R/O.H.No.10- 5-91/16, Mamillagudem, Khammam Town & District.
Opponent No.3. Banothu Champla, S/O. Dharma, Age: 38 years, OCC: Asst.Branch Manager, Kapil Chits Gandhichowk, R/O.H.No.3-37, Arekodu, Khammam Rural, Khammam District.
........OPPONENTS

Whereas the disputant file the above Arbitration/ Dispute for the recovery of the money of Rs. 36,093/- against you and others and where as the above Arbitration/ Dispute is posted to **30-05-2023** for your appearance.
Take Notice that in default of your appearance in person before the Deputy Registrar of Chits/Arbitrator, Khammam on the above said date at 11:30 AM the matter will be determined setting you exparte.
Chit Arbitrator,
Deputy Registrar of Chits,
Khammam.

BEFORE THE CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS AT KHAMMAM
DISPUTE NO. 368 OF 2016

M/s.Kapil Chits (Kosta) Private Limited, H.NO.1-7, R.V.Complex 1st Floor, Madhira, Khammam District, Represented by its Branch Foreman, CH.Narasimha Rao, S/o, Gurulingam, Age:32 Years, Occ. Foreman Of above.
.........DISPUTANT
VERSUS
Mr.Burugu Jaya Raju, & 6 Others
To
Opponent No.1. Burugu Jaya Raju, S/o.Raja Ratnam, Age: 45 Years, Occ: Teacher, Patha Kacharam, R/o. Uppalamadaka Post & Village, Wyra Mandal, Khammam District.
Opponent No.3. Rallabandi Venkata Durga Maheswara Raju, S/o. Venkata Narasa Raju, Age: 56 years, Occ: Teacher, MPPS, Zinkalagudem, R/o. H.No.1-17, Main Road, Tatipudi Post, Wyra Mandal, Khammam District.
Opponent No.5. Kukkamalla Premanandam, S/o. Musalaiah, Age: 45 years, Occ: Teacher, UPS, Nukalampadu, R/o. H.No.1-172, Raja Nagar, Thallada Post & Mandal, Khammam District.
Opponent No.6. Katukuri Prasada Rao, S/o. Rajappa, Age: 41 years, Occ: Teacher, ZPSS, Kurnavalli, R/o. C/o. Shanthi Nagar Board, Wyra Post & Mandal, Khammam District.
........OPPONENTS

Whereas the disputant file the above Arbitration/ Dispute for the recovery of the money of Rs. 2,41,422/- against you and others and where as the above Arbitration/ Dispute is posted to 30-05-2023 for your appearance.
Take Notice that in default of your appearance in person before the Deputy Registrar of Chits/Arbitrator, Khammam on the above said date at 11:30 AM the matter will be determined setting you exparte.
Chit Arbitrator,
Deputy Registrar of Chits,
Khammam.

BEFORE THE CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS AT KHAMMAM
DISPUTE NO. 248 OF 2021

M/s. Kapil Chits (Kosta) Private Limited, H.NO.11-5-7/3/1, 2nd Floor, Wyra Road Z.P.Center, Khammam Town & District, Represented by its Foreman, G.Raju S/o Kumara Swamy, .Age: 35 Years, Occ: Foreman Of above,
.........DISPUTANT
VERSUS
Mr. Daravath Rambabu, & 5 Others
To
Opponent No.1. Daravath Rambabu, S/O, Bhadru, Age: 39 years, OCC: Private Employee, St.Thamas BED College, R/O.H.No.4-127, Balapeta, Ballepally Grama Panchayat Collectorate, Khammam District.
Opponent No.2. Soyam Subhadra, S/O, Rambabu, Age: 35 years, OCC: S.G.T, Teacher MPP Bayyaram, Khammam, R/O.H.NO.4-127, Balapeta, Ballepally Grama Panchayat Collectorate, Khammam District.
Opponent No.4. Lakavath Ramesh, S/O, Bheelya, Age: 34 Years, OCC: SGT, MPUPS, Lachagudem, MP Tekulapally, Khammam, R/O.H.No.1-10, Dubbathanda, Tekulapally, Khammam District.
Opponent No.5. Bhukya Ramesh, S/O, Mangaiah, Age: 42 years, OCC: LPT,UPS, Sathani Gudem, Kamepally, Khammam, R/O.H.No.4-151, Balapeta Village, Ballepally, Khammam District.
........OPPONENTS

Whereas the disputant file the above Arbitration/ Dispute for the recovery of the money of Rs. 46,485/- against you and others and where as the above Arbitration/ Dispute is posted to **30-05-2023** for your appearance.
Take Notice that in default of your appearance in person before the Deputy Registrar of Chits/Arbitrator, Khammam on the above said date at 11:30 AM the matter will be determined setting you exparte.
Chit Arbitrator,
Deputy Registrar of Chits,
Khammam.

BEFORE THE CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS AT KHAMMAM
DISPUTE NO. 290 OF 2017

M/s. Kapil Chits (Kosta) Private Limited, H.NO.11-5-7/3/1, 2nd Floor, Wyra Road Z.P.Center, Khammam Town & District, Represented by its Foreman, G.Raju S/o Kumara Swamy, .Age: 35 Years, Occ: Foreman Of above,
.........DISPUTANT
VERSUS
Mr.Pidathala Nageswara Rao, & 5 Others
To
Opponent No.3. Banoth Krishna, S/o.Somla, Age 44 years, Occ: Police Constable-13, R/o. Police Quarters, Wyra Post & Mandal, Khammam District.
Opponent No.4. Pasumarthi Sarveswar Rao, S/o. Narasimha Rao, Age 35 years, Occ: Kirana & General Stores, R/o.H.No.1-75, Main Road, Gollagudem, Thallada Mandal, Khammam District.
Opponent No.5. Ejjagani Krishnarjuna Rao, S/o. Kasaiah, Age 33 years, Occ: Mahalaxmi Fancy, R/o. Shop No.1, Mahalaxmi Fancy & General, Ramalayam Street, Wyra Post & Mandal, Khammam Dist.
Opponent No.6. Ramisetti Pichaiah, S/o.Narasimha Rao, Age 51 years, Occ: Police Constable-184, R/o.Q.No.16, Police Quarters, Wyra Post & Mandal, Khammam District.
........OPPONENTS

Whereas the disputant file the above Arbitration/ Dispute for the recovery of the money of Rs. 1,58,922/- against you and others and where as the above Arbitration/ Dispute is posted to **30-05-2023** for your appearance.
Take Notice that in default of your appearance in person before the Deputy Registrar of Chits/Arbitrator, Khammam on the above said date at 11:30 AM the matter will be determined setting you exparte.
Chit Arbitrator,
Deputy Registrar of Chits,
Khammam.

www.praja.khammam@gmail.com
నవతెలంగాణ
7 ఖమ్మం
మంగళవారం 16, మే 2023






డిప్లొమా ఫలితాలలో సత్తా చాటిన 'మిస్ట్'

నవతెలంగాణ-సత్తుపల్లి

2022-23 విద్యా సంవత్సరంలో గత ఏప్రిల్ నెలలో జరిగిన డిప్లొమా మూడవ సంవత్సరం 5వ సెమిస్టర్ పరీక్షలలో సత్తుపల్లి మండలం కొత్తూరు గ్రామంలోని మదర్ థెరిస్సా ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబర్చి ఉత్తమ ఫలితాలు సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చలసాని హరికృష్ణ తెలిపారు. ఈసీఈ విభాగానికి చెందిన నేరేళ్ల హన్సిక 10 ఎస్‌జీపీఏ, షేక్ కరిష్మా 10 ఎస్‌జీపీఏ, బొట్టు తేజస్వి 10 ఎస్‌జీపీఏ, జే.తేజోమై 10 ఎస్‌జీపీఏ, జి.కీర్తినందన 9.87 ఎస్‌జీపీఏ, మహ్మద్ అమీరాఅన్‌జుమ్ 9.87 ఎస్‌జీపీఏ, ఎం.తరుణశ్రీ 9.87 ఎస్‌జీపీఏ, గాయం నాగకార్తీక్ 9.87 ఎస్‌జీపీఏ, కె.హారతి 9.73 ఎస్‌జీపీఏ, ఎ.పావని 9.73 ఎస్‌జీపీఏ, మహ్మద్ అంజుమ్9.73 ఎస్‌జీపీఏలు సాధించారన్నారు. మెకానికల్ విభాగానికి చెందిన ఎం.శశాంక్ 8.8 ఎస్‌జీపీఏ, జె.ఉమామహేశ్వరరావు8.67 ఎస్‌జీపీఏ, బి.హేమంత్‌కుమార్ 7.47 ఎస్‌జీపీఏలు సాధించారని తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ చలసాని సాంబశివరావు, ఛైర్మెన్ కంచర్ల సత్యనారాయణ, ఇంజినీరింగ్ డీన్ డాక్టర్ జాకీర్ హుస్సేన్, డిప్లొమా డీన్ డాక్టర్ ఎంవీ రామచంద్రరావు, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు అభినందించారు.

ఫిర్యాదులపై విచారణ జరిపి చర్యలు తీసుకోండి : సీపీ

నవతెలంగాణ-ఖమ్మం

ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న గ్రీవేన్స్ కార్యక్రమం పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన బాధితుల ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించిన పోలీస్ కమిషనర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదులో వృద్ధాప్యంలో వారసులు పట్టించుకోకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని పలు ఫిర్యాదు వచ్చాయి. అదేవిధంగా భూ వివాదాలు , కుటుంబ , వ్యక్తిగత సమస్యలతో పాటు ఆర్థిక లావాదేవీలు , భార్యభర్తల సమస్యలపై వచ్చిన బాధితుల ఫిర్యాదులను పరిశీలించారు. ఫిర్యాదలపై క్షేత్రస్థాయిలో విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకొవాలని సంబంధిత పోలీస్ స్టేషన్ల ఎస్‌హెచ్‌ఓ అధికారులకు ఆదేశించారు.




దుబ్బతండాలో మన పల్లె మన ఎమ్మెల్యే ప్రారంభం

వైరా ఎమ్మెల్యేకు తగిలిన నిరసన సెగ

ఓట్ల కోసం వస్తారూ.. పాట్లు పట్టించుకోరా

నవతెలంగాణ-కారేపల్లి

వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్ నిర్వహించిన మన పల్లె మన ఎమ్మెల్యే కార్యక్రమంలో నిరసన సెగ తగిలింది. సోమవారం కారేపల్లి మండలం దుబ్బతండాపంచాయతీలో వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్ పర్యటించారు. మొదటగా ఎమ్మెల్యేకు బీఆర్ఎస్ కార్యకర్తలు మేళతాళాలతో ఘనంగా స్వాగతం పలికారు. గ్రామంలో ఇంటింటికి తిరిగి అప్యాయంగా పలకరిస్తూ సమస్యలు అడిగి తెలుసుకునే ప్రయత్నం చేశారు. ఫించను వస్తుందా, రైతు బంధు పడిందా, కళ్యాణలక్ష్మి అందిందా అంటూ ప్రభుత్వ పథకాల అమలు తీరును గ్రామస్తులను అడిగారు. ఈ సందర్భంగా కొందరు గ్రామస్తులు సమస్యలపై నిలదీశారు. నాల్గేండ్లలో గ్రామంలో ఒక్క రోడ్డు కూడా వేయలేదని, రేషన్ కార్డులు ఇవ్వలేదని, ఒక్కసారి కూడా గ్రామానికి రాలేదంటూ గ్రామస్తులు ప్రశ్నల వర్షం కురిపించారు. సమస్యలు తెల్పండి తప్పకుండా పరిష్కరిస్తానంటూ ఎమ్మెల్యే గ్రామస్తులను సముదాయించారు. ఈసందర్భంగా బీఆర్ఎస్ కార్యకర్తలకు గ్రామస్తులకు మధ్య కొంత వాగ్వివాదం జరిగింది. ఓట్ల కోసం వస్తున్నారు. కాని ఇన్నేళ్ల మా పాట్లు మాత్రం పట్టించుకోరా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే డౌన్‌డౌన్ అంటూ వ్యతిరేక నినాదాలు చేశారు. కారేపల్లి ఎస్సై పుష్పాల రామారావు కలుగ జేసుకోని ఏమైన సమస్యలుంటే వినతి పత్రం ఇవ్వాలని తప్పు రెచ్చగొట్టే పనులు చేయవద్దని హెచ్చరించారు.

కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పెద్దబోయిన ఉమాశంకర్, ఎంపీపీ మాలోత్ శకుంతల, వైస్‌ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, సొసైటీ ఛైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, ఎంపీటీసీ దారావత్ పాండ్యానాయక్, సర్పంచ్ బానోత్ భద్రి నాయకులు తోటకూరి పిచ్చయ్య, అజ్మీర వీరన్న, అంగోత్ మత్రు, బానోత్ పద్మావతి, ఎర్రబెల్లి రఘు, తొగరు శ్రీను, బిందె రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కారేపల్లిలో క్రీడలు ప్రారంభించిన ఎమ్మెల్యే

కారేపల్లిలో సీఎం కప్ క్రీడా పోటీలను వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్ సోమవారం ప్రారంభించారు. కారేపల్లి హైస్కూల్‌లో క్రీడాపోటీలను నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలోని యువతలో దాగిన క్రీడా నైపుణ్యాలను వెలికి తీయటానికి సీఎం కప్ పేరుతో క్రీడా పోటీలను ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు. దీనిని సద్వినియోగం చేసుకోవటం ద్వారా రాష్ట్ర స్థాయి పోటీలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాలోత్ శకుంతల, వైస్‌ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, ఎంపీడీవో చంద్రశేఖర్, సీఐ నూనె వెంకటేశ్వర్లు, ఎస్సై పుష్పాల రామారావులు పాల్గొన్నారు.



సాయిస్ఫూర్తి ప్రిన్సిపాల్‌కు 'భారత సేవారత్న'

- అవార్డును అందించిన ప్రైడ్ ఇండియా

- అభినందనలు తెలిపిన ఎంపీ బండి

నవతెలంగాణ-సత్తుపల్లి

సత్తుపల్లి మండలం గంగారంలోని సాయిస్ఫూర్తి ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వూటుకూరి శేషారత్నకుమారికి ప్రైడ్ ఇండియా సంస్థవారు భారత సేవారత్న అవార్డును ప్రదానం చేశారు. విద్య, సామాజిక రంగాల్లో సేవలందిస్తున్నందుకు గుర్తింపుగా నీతి ఆయోగ్, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వశాఖ, ప్రైడ్ ఇండియా అవార్డ్స్ -2023 వారి సంయుక్త ఆధ్వర్యంలో ఈ అవార్డును శేషారత్నకుమారి అందుకున్నారు. ప్రిన్సిపాల్‌కు భారత సేవారత్న అవార్డు రావడంపై కళాశాల గౌరవ ఛైర్మెన్, హెటిరో డ్రగ్స్ అధినేత, రాజ్యసభ సభ్యులు డాక్టర్ బండి పార్థసారథిరెడ్డి, విపాసన ఎడ్యుకేషనల్ ట్రస్టీ బండి అన్విద వర్చువల్ రియాలిటీ సిస్టం ద్వారా ప్రిన్సిపాల్ వీఎస్ఆర్ కుమారికి అభినందనలు తెలిపారు. గౌరవ ప్రదమైన అవార్డును అందుకున్న సందర్భంగా ప్రిన్సిపాల్‌కు సాయిస్ఫూర్తి ఇంజినీరింగ్ కళాశాల కరస్పాండెంట్ దాసరి ప్రభాకరరెడ్డి, డైరెక్టర్ డాక్టర్ చెన్నుపాటి విజయకుమార్ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శేషారత్నకుమారి మాట్లాడుతూ సమాజం పట్ల తాను నిర్వహించిన బాధ్యతలకు గుర్తింపుగా ఈ అవార్డు రావడంతో తన బాధ్యతలను ఇంకా విస్తృత పర్చాల్సి ఉంటుందన్నారు. ప్రతిష్టాత్మకమైన ఈ అవార్డు రావడానికి అనేక అంశాలను అవార్డు ప్రధాతలు పరిగణలోకి తీసుకోవడం జరిగిందన్నారు. కళాశాల చీఫ్ కౌన్సెలర్ కోటగిరి వెంకటజవహర్, ట్రైనింగ్ ప్లేస్‌మెంట్ అధికారి డీఎన్వీ కృష్ణారావు, వివిధ విభాగాధిపతులు కోట రామకృష్ణప్రసాద్, కె.భాస్కర్ ముత్యాలు, డాక్టర్ ఎస్కే యాకూబ్, డాక్టర్ పాముల శేఖర్‌బాబు ప్రిన్సిపాల్‌కు అభినందనలు తెలిపారు.

ప్రమాదాలకు నిలయంగా కల్వర్టుల నిర్మాణం

ప్రజల ప్రాణాలు హరిస్తున్నా పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ - ఎర్రుపాలెం

గత రెండు నెలల క్రితం సిపిఎం ఆధ్వర్యంలో పెద్ద గోపవరం నుండి భీమవరం గ్రామం వరకు రోడ్డు విస్తర ణ పనుల లో భాగం గా గత నాలుగు సంవత్సరాల క్రి తం నాణ్యత ప్రమాణాలు పాటించకుండా తూ తూ మంత్రం గా రోడ్డు పనులను పూర్తి చేశారని, అసంపూర్తి గా కల్వర్టు నిర్మాణం చేపట్టి వదిలి వేయడం వలన క ల్వర్టు దగ్గర ప్రమాదాలు జరుగుతూ ఇప్పటికీ నలుగు రు మృతి చెందినా రోడ్డు భవనాల శాఖ అధికారులు పట్టించు కోక పోవడం తో ప్రజల ప్రాణాల తో చెలగాట మాడు తున్నారని, చని పోయిన వారి బాధిత కుటుం బాలకు నష్ట పరిహారం చెల్లించాలిని ప్రభుత్వాన్ని డి మాండ్ చేస్తూ రెండు నెలల క్రితం ధర్నా నిర్వహించిన ఆర్ అండ్ బి అధికారులు మొద్దు నిద్ర పోతున్నారని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి జిల్లా కమిటీ సభ్యు లు దివ్వెల వీరయ్య విమర్శించారు. మార్చి 14 వ తా రీఖున ఎర్రుపాలెం మండల పరిధి లోని అయ్యవారి గూడెం గ్రామ సమీపంలో గల ప్రమాదం జరిగి చని పో యిన కల్వర్టు దగ్గర ఆనాడు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా వీరయ్య మాట్లాడుతూ అయ్యవారిగూ డెం - భీమవరం గ్రామాల మధ్య గల రోడ్డు మార్గంలో అసంపూర్తి గా ఉన్న కల్వర్టు దగ్గర ప్రమాదాలకు నిల యం గా మారిందని వాటిని వెంటనే పూర్తి చేయాలని కాంట్రాక్టర్ పై తగు చర్యలు చేపట్టాలని డిమాండ్ చే శారు.నిర్మాణం లో ఉన్న కల్వర్టుల దగ్గర హెచ్చరిక బో ర్డులు ఏర్పాటు చేయాలని, చని పోయిన బాధిత కు టుంబాలకు గాయపడిన వారి కుటుంబాలకు నష్ట పరిహారం చెల్లించాలని, త్వరత గతిన కల్వర్టులు పనులు పూర్తి చేసి ప్రమాదాలను నిలవరించాలని, మరొక ప్రా ణం బలి కాకుండా చూడాలని, ప్రభుత్వాన్ని, ఆర్‌అండ్‌బి అధికారులను డిమాండ్ చేశారు.ఆ నాడు మార్చి 14వ తారీఖు నాడు చేస్తున్న ధర్నా విషయాన్ని తెలు సుకున్న స్థానిక ఎస్సై సురేష్ పోలీసు బృందంతో ఆ ప్రాంతానికి చేరుకొని సమస్యను అడిగి తెలుసుకున్నారు. ఆర్‌అండ్‌బి అధికారులతో చర్వాణి ద్వారా చర్చలు జరిపి, నాయకులతో సంప్రదించి అనంతరం ధర్నా ను విరమింప చేశారు. ధర్నా విరమింప జేసి నేటికీ రెం డు నెలలు కావస్తున్న అధికారులు స్పందించి ఇప్పటికీ ఎటు వంటి నిర్మాణ పనులు చేపట్ట లేదని హెచ్చరిక బోర్డులు కూడా ఏర్పాటు చేయ లేదని ప్రజల ప్రాణాల కు రక్షణ లేకుండా వ్యవ హరిస్తున్న అధికార తీరును విమర్శించారు.ఆనాటి ధర్నా లో ఇచ్చిన హామీని తుం గలో తొక్కి ఇంత నిర్లక్ష్యం వహిస్తున్న అధికారుల పై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఇప్పటి కైనా అధి కారులు స్పందించి పై సమస్యలు పరిష్కరించ కుంటే ప్రజలను సమాయత్తం చేసి మధిర ఆర్ అండ్ బి కా ర్యాలయం నందు పెద్ద ఎత్తున సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని హెచ్చరించారు.

www.praja.khammam@gmail.com
నవతెలంగాణ
8 ఖమ్మం
మంగళవారం 16, మే 2023

అర్జీదారుల సమస్యలకు త్వరితగతిన పరిష్కార మార్గం చూపాలి

గ్రీవెన్స్‌డే లో కలెక్టర్ గౌతమ్

నవతెలంగాణ-ఖమ్మంకార్పొరేషన్

అర్జీదారుల సమస్యలకు త్వరితగతిన పరిష్కార మార్గం చూపాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ జిల్లా స్థాయి అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ భవన సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన "గ్రీవెన్స్ డే" లో కలెక్టర్ అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించి తగు చర్య నిమిత్తం సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.

తెలంగాణ రైతు సంఘం వైరా మండల కమిటీ సభ్యులు బాణాల శ్రీనివాసరావు, టి.నాగేశ్వరావులు వైరా మండలంలో మొక్కజొన్న సాగు అధికంగా చేయడం జరిగిందని, అకాల వర్షాల తాకిడికి పండిరచిన పంటకు తీవ్ర నష్టం వాటిల్లిందని, మండలంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి తమను ఆదుకోవాల్సిందిగా సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్‌ను ఆదేశించారు. తల్లాడ మండలం తల్లాడ గ్రామ పంచాయితీ పరిధి మల్లారం రోడ్, 3 వ వార్డు నివాసులు బాలబారతి రోడ్, కొత్తగూడెం వెళ్ళు మార్గంలో చాపల దుకాణం, చికెన్ షాపుల వ్యర్థాలను వేయడం వల్లన, దుర్వాసన, రైస్ మిల్లు నుండి డస్ట్ వెలువడడం వల్ల అనారోగ్యానికి గురికావడం జరుగుతున్నదని, డ్రైనేజి వ్యవస్థను మెరుగుపర్చగరలని, చెత్తకుండీలు ఏర్పాటు చేసి పరిష్కార మార్గం చూపగలరని సమర్పించిన దరఖాస్తును పరిశీలించి తగు చర్య నిమిత్తం జిల్లా పంచాయితీ అధికారిని ఆదేశించారు. తిరుమలాయపాలెం మండలం సీతారాంపురం గ్రామనికి చెందిన గుంటి నాగేశ్వరరావు తనకు తాళ్ళచెర్వు రెవెన్యూ పరిధిలో సర్వేనెం.230/అ2/1లో 2 ఎకరాల 29 కుంటల వ్యవసాయ భూమి వారసత్వంగా వచ్చిన భూమిని వేరొకరి పేరున ఎక్కించడం జరిగిదని తన భూమిని తనకు ఎక్కించగలరని సమర్పించిన దరఖాస్తును విచారణ చేసి నివేదిక సమర్పించాల్సిందిగా తిరుమలాయపాలెం తహశీల్దారను ఆదేశించారు. ఖమ్మం నగరం పంపింగ్‌వెల్‌రోడ్‌కు చెందిన సోపాల ధనలక్ష్మీ తన కూతురు సోపాల జననికి తలలో గడ్డ ఉండడం వల్ల కాళు ్ల చచ్చుబడి, కంటిచూపు కూడా లేక మంచానికే పరిమితం అవ్వడం జరిగినదని, ఆర్థిక స్తోమత లేదని, తన కూతురు పేరున డబుల్ బెడ్‌రూమ్ మంజూరు చేయగలరని సమర్పించిన దరఖాస్తును పరిశీలన చేసి తగు చర్య నిమిత్తం జిల్లా రెవెన్యూ అధికారికి సూచించారు. రఘునాథపాలెం మండలంకు చెందిన పద్మశాలి, గౌడ కమ్యూనిటీలకు సర్వేనెం. 17/పి నందు కుంటల భూమిని కేటాయించడం జరిగినదని, అట్టి భూమి ప్రక్కన ఉన్న చిన్న (శివ) ప్రభుత్వం కేటాయించిన భూమి తనదని ఆక్రమించడం జరిగినదని, అట్టి భూమిని తిరిగి మాకు ఇప్పించగలరని సమర్పించిన దరఖాస్తును పరిశీలన చేసి తగు చర్య నిమిత్తం అదనపు కలెక్టర్‌కు సూచించారు. ఖమ్మం నగరంకు చెందిన కె.రమ్యశ్రీ తాను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో అకౌంటెంట్ కమ్ డి.ఈ.ఓ జాబ్ కొరకు దరఖాస్తు చేసుకోవడం జరిగినదని దానిలో భాగంగా 75 శాతం ఓ.సి ఉమెన్ కోటా క్రింద మెరిట్‌లో ఉండడం జరిగినదని, తనకంటే తక్కువ శాతం ఉన్న వ్యక్తిని సెలక్ట్ చేయడం జరిగినదని విచారణ చేసి తనకు న్యాయం చేయగలరని సమర్పించిన దరఖాస్తును పరిశీలన చేసి తగు చర్య నిమిత్తం జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారికి సూచించారు. "గ్రీవెన్స్ డే" లో అదనపు కలెక్టర్లు స్నేహలత మొగిలి, ఎస్.మదుసూదన్, జిల్లా రెవెన్యూ అధికారి శిరీష, వివిధ శాఖల జిల్లాస్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.



బీజేపి కుట్రలను కర్నాటక ఓటర్లు తిప్పికొట్టారు

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు



నవతెలంగాణ-తల్లాడ

కర్నాటక రాష్ట్రాన్ని కైవసం చేసుకునేందుకు బీజేపీ కేంద్ర ప్రభుత్వం ఎంత దిగజారాలో అంత దిగజారిందని, ఎన్ని ఎత్తులు వేయాల్లో అన్ని ఎత్తులు వేసి కర్ణాటక ఓటర్లు ఇచ్చిన తీర్పుతో బొక్క బోర్లా పడిందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. దొడ్డ కృష్ణయ్య భవన్లో సోమవారం సత్తుపల్లి నియోజకవర్గస్థాయి సిపిఎం సభ్యుల వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సమావేశంలో నున్నా మాట్లాడుతూ ప్రధానమంత్రి మోడీ ఏడుసార్లు కర్ణాటక అసెంబ్లీ ఎలక్షన్లలో ప్రచారం నిర్వహించారన్నారు. కేంద్ర మంత్రి అమిత్ షా, కిషన్ రెడ్డి, నాయకులు బండి సంజయ్, పార్లమెంట్ సభ్యులు అనేకమంది ప్రచారంలో పాల్గొని అసెంబ్లీ ఎన్నికలను పార్లమెంట్ ఎన్నికలలాగా ప్రచారం నిర్వహించారన్నారు. ఎన్ని కుయుక్తులు పన్నినా కర్ణాటక ఓటర్లు బిజెపి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పారన్నారు. కేరళ రాష్ట్రంలో 32 వేల మంది మహిళలు అదృశ్యం అయ్యారని అతస్య ప్రచారం చేస్తే గుజరాత్ రాష్ట్రంలో 41,683 మహిళల అదృశ్యమయ్యారని నేషనల్ క్రైమ్ బ్యూరో ప్రకటించడం బిజెపి ప్రభుత్వానికి చెంప పెట్టులాంటిదన్నారు. మతతత్వం కులతత్వాలను రెచ్చగొట్టి ప్రజలను మోసం చేసి ఓట్లు పొందాలని ప్రయత్నం చేసి అభాస పాలయ్యారన్నారు. బీఆర్ఎస్ పార్టీతో ఎలాంటి ఎన్నికల పొత్తులు కుదరలేదని, పొత్తులు కుదిరితే రెండు, మూడు సీట్లు ఇస్తారని, పొత్తు కుదరని పక్షంలో జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో పోటీ చేస్తామన్నారు. జూన్ నెలలో ప్రజా సమస్యలపై పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్‌తో పొత్తు ఉన్నా ప్రజా సమస్యలపై పోరాడాల్సిందే అన్నారు. నవ తెలంగాణ పత్రిక ప్రాధాన్య తను గుర్తించాలని, పార్టీ సభ్యులందరూ అధ్యయనం చేయాలన్నారు. కార్యక్రమంలో సత్తుపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ మాచర్ల భారతి, సిపిఎం సీనియర్ నాయకులు తాతా భాస్కరరావు, మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు, షేక్ మస్తాన్, నల్లమోతు మోహన్‌రావు, చల్లా నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



మాజీ సైనికుల సంక్షేమానికి చర్యలు

జిల్లా కలెక్టర్ విపి. గౌతమ్

నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

మాజీ సైనికుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నదని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. ఐడిఓసిలోని సమావేశ మందిరంలో జిల్లా సైనిక బోర్డు సమావేశాన్ని కలెక్టర్ సోమవారం నిర్వహించారు. మాజీ సైనికులు, మరణించిన సైనికుల కుటుంబాల సంక్షేమానికి ప్రభుత్వం పలు రాయితీలు, ఆర్థిక సహకారం, పథకాలు అమలుచేస్తున్నదని తెలిపారు. మునిసిపల్, పంచాయతీల నుండి ఆస్తి పన్ను మినహాయింపు విషయమై వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. బకాయిల మొత్తానికి మినహాయింపు ఉత్తర్వులు సంబంధిత అధికారులు జారీచేసేలా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. గ్యాలంటరీ అవార్డ్ గ్రహీత ఎస్. రోశయ్య కు నగదు గ్రాంట్ చెల్లింపుకు చర్యలు చేపట్టాలన్నారు. గన్ లైసెన్స్ కోసం దరఖాస్తు చేసిన మాజీ సైనికుల దరఖాస్తుల పరిష్కారం వెంటనే అయ్యేలా చూడాలన్నారు. మాజీ సైనికులు, వారిపై ఆధారపడిన వారికి ప్రత్యేకంగా ఉద్యోగ మేళా నిర్వహించాలన్నారు. జిల్లాను ఒక యూనిట్‌గా తీసుకొని డబల్ బెడ్ రూం ఇండ్ల కేటాయింపులో మాజీ సైనికులకు 2 శాతం కేటాయింపులు చేపట్టాలన్నారు. స్వయం ఉపాధికల్పనకు, పోటీ పరీక్షలకు సన్నద్ధంపై శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. మాజీ సైనికులకు కల్పిస్తున్న సంక్షేమ కార్యకమాలపై విస్తృత అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు స్నేహలత మొగిలి, ఎస్.మధుసూదన్, జిల్లా రెవిన్యూ అధికారి ఆర్. శిరీష, జిల్లా ఇంచార్జ్ సైనిక సంక్షేమ అధికారి శ్రీరామ్, జిల్లా వైద్య ఆరోగ్యాధికారి డా. బి.మాలతి, డిఆర్డీవో విద్యాచందన, డిపివో అప్పారావు, డిపిఆర్వో ఎంఎ.గౌస్, నాన్ అఫీషియల్స్ కె.నవీన్, ఎస్.ఎం.అరుణ్, వై.రామకృష్ణ, కె.నరేష్, ఎల్.భాస్కర్, పి.రవి మారుతి, అధికారులు, జిల్లా సైనిక సంక్షేమ శాఖ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



షేక్ జిలాని జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-ఖమ్మం

స్థానిక కస్బా బజార్‌లో గల 38వ డివిజన్ కార్పొరేటర్ గారి కార్యాలయంలో బిఆర్ఎస్ జిల్లా యువజన నాయకులూ షేఖ్ జిలాని జన్మదినం సందర్భంగా నగర యువకుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేయించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ షేఖ్ ఖమర్, 38 వ డివిజన్ కార్పొరేటర్ మహమ్మద్ శౌకత్ అలీ, అల్ మేవా జిల్లా అధ్యక్షులు షేఖ్ యాకుబ్ పాషా, డివిజన్ నాయకులు రియాసత్, సాయి, అర్జున్, వీరాజు కృష్ణ, రాము రాహిల్, హరి, పవన్ , సతీష్ ఉపేందర్ , హరిలాల్ , రూపక్ , ప్రవీణ్ రవి తదితరులు పాల్గొన్నారు.

రియంబర్స్మెంట్ పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

నవతెలంగాణ-ఇల్లందు

ఏరియాలోని వివిధ గనులు విభాగాలలో పనిచేస్తున్న ఉద్యోగులు గృహ నిర్మాణ రుణ వడ్డీ రియంబర్స్మెంట్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని జీఎం షాలెం రాజు తెలిపారు. స్థానిక కార్యాలయంలో సోమవారం జరిగిన సమీక్షా సమావేశంలో మాట్లాడారు. గృహ నిర్మాణ రుణ వడ్డీ రియంబర్స్మెంట్ పథకం ద్వారా రియంబర్స్మెంట్ ప్రయోజనం పొందుతున్న ఉద్యోగులు 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి వడ్డీ రియంబర్స్మెంట్ కోసం నిర్దేశించిన ప్రొఫార్మాతో మే 31 లోపు వడ్డీ వివరములతో కూడిన దరఖాస్తులను సమర్పించాలని తెలిపారు. అదేవిధంగా కొత్తగా గృహ నిర్మాణ రుణ వడ్డీ రియంబర్స్మెంట్ పథకం ద్వారా రాయితీ పొందాలనుకునే ఉద్యోగులు తమ దరఖాస్తులను ప్రత్యేక ఫారంలతో గృహ రుణం సంబంధిత బ్యాంకు ద్వారా జారీ చేయబడిన సంవత్సరంలోపు దరఖాస్తులను సంబంధించిన గని/విభాగం కార్యాలయంలో అందజేయగాలరని తెలిపారు.

బీఆర్ఎస్ నాయకుని పై చర్యలు చేపట్టండి

నవతెలంగాణ-మణుగూరు

ఇల్లందులో సింగరేణి అధికారిపై దాడి చేసిన బీఆర్ఎస్ నాయకుడు పై చర్యలు తీసుకోవాలని సింగరేణి అధికారుల సంఘం డిమాండ్ చేసింది. మంగళవారం మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్ వినతి పత్రం అందజేసిన ఏరియా సింగరేణి అధికారులు అందజేశారు. ఇల్లందు ఏరియా జవహర్ ఖని ఓపెన్ కాస్ట్ గని రక్షణ అధికారి ఇన్ ఛార్జ్ మేనేజర్ శివప్రసాద్ పై దాడి చేసిన బీఆర్ఎస్ నాయకుడు, సింగరేణి కార్మికుడు నాదెండ్ల శ్రీనివాస్ రెడ్డి పై క్రమశిక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఏరియా అధికారుల సంఘం అధ్యక్షులు డి.లలిత కుమార్ మాట్లాడుతూ సింగరేణి సంస్థ పట్ల అంకిత భావంతో పనిచేస్తున్న అధికారిపై డ్యూటీలో తమ ఆటలు సాగటం లేదని నెపంతో శివ ప్రసాద్‌ను దుర్భాష లాడటమే కాకుండా ఇంటికి వెళ్లి మరీ బెదిరింపులకు దిగటం భౌతిక దాడికి పాల్పడటాన్ని ఏరియా అధికారుల సంఘం తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పీకే ఓసి ప్రాజెక్ట్ అధికారి తాళ్లపల్లి లక్ష్మీపతి గౌడ్, అధికారులు జే.వి.రమణ, బి.శ్రీనివాసచారి, ఎం.నర్సిరెడ్డి, ఎస్.రమేష్, వెంగళరావు, అనురాధ, సంధ్య రాణి, దండమూడి రాంబాబు, బి.వెంకటేశ్వర్లు, బి.రాజేశ్వరరావు, ఎం.లింగబాబు, నరసింహ స్వామి, కె.సుదర్శన్ రెడ్డి, సురేష్, దాసరి రాజశేఖర్, షబ్బీ రుద్దీన్, ఎండి మదార్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.





ఆట అమ్మాయిలకు శక్తినిస్తుంది

అదితి చౌహాన్... మహిళల సూపర్ లీగ్‌లో ఆడిన మొదటి భారతీయ మహిళా ఫుట్‌బాల్ క్రీడాకారిణిగా చరిత్రలో నిలిచిపోయారు. ఇది ఆమె జీవితంలో ఓ గొప్ప మలుపు. ప్రస్తుతం ఎంతో మంది యువతులు ఈ క్రీడలోకి వచ్చేలా ప్రోత్సహిస్తున్న ఆమె తన ఫుట్‌బాల్ ప్రయాణం గురించి, వెస్ట్ హామ్ లేడీస్ యునైటెడ్‌లో తన పని గురించి, తన అభిరుచి ప్రాజెక్ట్ అయిన షీ కిక్స్ ఫుట్‌బాల్ అకాడమీ గురించి ఇలా పంచుకుంటుంది.

2017లో అదితి వెస్ట్ హామ్ లేడీస్ యునైటెడ్ తరపున ఆడుతున్నప్పుడు మోకాలి గాయం అయింది. దాంతో ఆమె ఉమెన్స్ సూపర్ లీగ్ సీజన్‌కు దూరంగా ఉంది. "గాయం తర్వాత ఏ ఫుట్‌బాల్ క్రీడాకారిణి జాతీయ జట్టులోకి తిరిగి రాలేదు. కానీ నేను మాత్రం అలా చేయలేదు. గాయం తగ్గిన తర్వాత తిరిగి ఆడడం మొదలుపెట్టాను" అని చౌహాన్ చెప్పారు.

మరోసారి గాయం

చెన్నైలో ఈ ఏడాది ఫిబ్రవరిలో నేపాల్‌తో స్నేహపూర్వక మ్యాచ్ ఆడుతున్నప్పుడు ఆమెకు మరోసారి గాయం అయ్యింది. శస్త్రచికిత్సకు ముందు ఓ వెబ్‌సైట్‌తో తన భావాలను పంచుకుంది. ఏప్రిల్ 26న ప్రారంభమైన ఇండియన్ ఉమెన్స్ లీగ్ తప్పిపోయినప్పటికీ మరో బలమైన పునరాగమనం చేస్తాననే నమ్మకంతో ఉంది. "నేను మైదానంలోకి తిరిగి వచ్చా నంటే, భారతదేశం కోసం మళ్లీ ఆడటం ప్రారంభించానంటే నాకు ఉన్న అతిపెద్ద ప్రేరణ నమ్మకం" ఆమె చెప్పారు. గోల్ కీపర్‌గా గత 14 ఏండ్లగా భారత జట్టు కోసం ఆడిన అదితి జాతీయంతో పాటు క్లబ్ సర్క్యూట్‌లో మహిళల ఫుట్‌బాల్‌లో అత్యంత గుర్తింపు తెచ్చుకున్న వారిలో ఒకరు. 2018-19, 2021-22లో ఇండియన్ ఉమెన్స్ లీగ్(IWL)లో గోకులం కేరళ FCకి రెండు విజయాలు అందించారు.

ఫుట్‌బాల్ మొదటి ఎంపిక కాదు

వాస్తవానికి అదితికి ఫుట్‌బాల్ మొదటి ఎంపిక కాదు. ఆర్మీ కుటుంబంలో పుట్టిన ఆమె దేశం చుట్టూ తిరి గారు. తైక్వాండో ప్రాక్టీస్ చేస్తున్న అన్నయ్య ప్రభావం ఆమెపై ఉండేది. అదితి నాల్గవ తరగతి చదువుతున్న పుడు చదువు కోసం పిల్లల్ని ఢిల్లీకి పంపాలని కుటుంబం నిర్ణయించుకుంది. "చిన్నప్పటి నుండి బయటి ఆటలు ఆడటానికే ఇష్టపడే దాన్ని. స్కూల్లో కూడా అన్ని రకాల క్రీడల్లో చురుగ్గా ఉండేదాన్ని. అంతర్ జిల్లా బాస్కెట్ బాల్, అథ్లెటిక్స్, షాట్‌పుట్, డిస్కస్ త్రో, జావెలిన్ ఆడేదాన్ని. అండర్-19 మహిళల ఫుట్‌బాల్ జట్టు కోసం ట్రయల్‌కు హాజరు కావాలని నా కోచ్ చెప్పడంతో బాస్కెట్‌బాల్ వైపు మొగ్గుచూపాను" అదితి అన్నారు.

మూడో ఛాయిస్‌గా ఎంపికైంది

రైలులో ప్రయాణించవచ్చు అనే ఆసక్తితో అదితి ఫుట్‌బాల్‌కు ఒప్పు కున్నారు. ఆమె అప్పటికే అథ్లెటిక్ కావడంతో గోల్‌కీపర్‌గా ప్రయత్నించమని కోచ్ సూచించాడు. ట్రయల్స్‌లో ఆమె మూడో ఛాయిస్‌గా ఎంపికైంది. ఫుట్‌బాల్ ఆడటం ప్రారంభించినప్పుడు మహిళల జాతీయ ఫుట్‌బాల్ జట్టు గురించి ఆమెకు ఏమీ తెలియదు. పెద్దగా ప్రోత్సాహం కూడా ఆమెకు లభించలేదు. అదితి నిర్ణయం పట్ల తల్లిదండ్రులు కూడా భయపడిపోయారు. "క్రీడలు ఆడాలనుకుంటే సింగిల్‌గా ఆడేవు ఎందుకు ఎంచుకోకూడదని మా నాన్న నన్ను అడిగారు. నాకు కుటుంబం మద్దతు ఇవ్వలేదు. వారికి అవగాహన లేకపోవడమే అతిపెద్ద సవాలు. తదుపరి దశ ఏమిటి, దాని గురించి ఎలా వెళ్లాలి, ఎలాంటి శిక్షణా సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయో మాకు తెలియదు" అని చౌహాన్ చెప్పారు.

వెస్ట్ హామ్ యునైటెడ్‌లో...

అదితి తనంతట తానుగా అన్ని విషయాల గురించి తెలుసుకుంది. ఇప్పటి వరకు అదే కొనసాగిస్తున్నారు. లక్ష్యం గోల్‌కీపర్‌కి మొదటి ఎంపికగా ఉండాలి. ఆమె 14 ఏండ్లు ఆడిన తర్వాత భారత సీనియర్ మహిళల జట్టులో చోటు సంపాదించారు. మధ్యలో యూనివర్శిటీ ఆఫ్ లాఫ్‌బరోలో స్పోర్ట్స్ మేనేజ్‌మెంట్ చదవడానికి ఆమె యూకే వెళ్లారు. వెస్ట్ హామ్ యునైటెడ్‌లో చేరారు. మహిళల సూపర్ లీగ్‌లో ఆడిన మొదటి భారతీయ మహిళా ఫుట్‌బాల్ క్రీడాకారిణిగా నిలిచింది.

అత్యున్నత స్థాయికి చేరేలా...

అదితి ఏర్పాటు చేసిన ఫౌండేషన్ వెనుకబడిన బాలికలు ఫుట్‌బాల్ ప్లేయర్‌లుగా మారడా నికి మద్దతు ఇస్తుంది. "గత ఏడాది జనవరి నుండి మేము నిరుపేద కుటుంబాలకు చెందిన 30 మంది బాలి కలకు ఉచిత ఫుట్‌బాల్ కోచింగ్ ఇస్తున్నాము. మేము వారికి ఉచిత రవాణా కూడా ఏర్పాటు చేస్తాము. ఢిల్లీ క్లబ్ సర్క్యూట్‌లో ఆడే షీ కిక్స్ FC అనే క్లబ్‌ను కూడా నమోదు చేసాము" అని ఆమె పంచుకున్నారు.



ఉచిత ఫుట్‌బాల్ కోచింగ్

"క్లబ్ పోటీ వాతావరణాన్ని సృష్టిస్తుంది. జాతీయ జట్టు లేదా ఇతర వృత్తి పరమైన క్లబ్‌లచే స్కౌట్ చేయ డానికి, సామాజిక, ఆర్థిక మార్పు కు అవకాశాలను తెరవడానికి బాలికలకు వేదికను అందిస్తుంది. ఆట ఆడపిల్లలను శారీరకంగా సవాలు చేస్తుంది. మానసికంగా ఒక స్టాండ్ తీసుకోవడానికి, అభిప్రాయాలను ఏర్పరచుకోవడానికి వారికి శక్తిని స్తుంది. ప్రతి అమ్మాయి అత్యున్నత స్థాయికి చేరుకోక పోవచ్చని అర్థం చేసుకున్నాను. అయితే క్లబ్ కొనసాగించడం అంత సులభం కాదు. అందుకే మేము ప్రోగ్రామ్‌కు నిధులు సమకూర్చడానికి క్రౌడ్‌ఫండింగ్ స్పాన్సర్‌లను చూస్తున్నాము" అని ఆమె అంటున్నారు.



అవగాహన కల్పించేందుకు

"ఆట నన్ను మంచి వ్యక్తిని చేసింది. ఎందుకంటే నేను నా సొంతంగా జీవించడం నేర్చుకున్నాను. నాకు కావల్సినవి నేనే చూసుకో గలుగుతున్నాను. ఒక సైకిల్ కొన్నాను. దాంతో రైలు ప్రయాణంలో డబ్బు ఆదా చేసుకోవచ్చు" అని ఆమె జతచేస్తున్నారు. ఆమె గాయం నుండి తిరిగి కోలుకొని వచ్చిన తర్వాత భారతదేశంలో మహిళల ఫుట్‌బాల్‌లో అట్టడుగు స్థాయిలో పెద్దగా మార్పు రాలేదని ఆమె గ్రహించారు. క్రీడపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో 2019లో షీ కిక్స్ ఫుట్‌బాల్ అకాడమీని ప్రారంభించారు.

వేసవిలో జుట్టు ఆరోగ్యంగా ఉండాలంటే..



కాలాలు మారే కొద్ది ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం కనిపిస్తుంది. ఇందుకు తగిన జాగ్రత్తలు పాటించడం తప్పనిసరి... ఆరోగ్యం అంటే కేవలం శరీరమే కాదు, జుట్టు పైనా శ్రద్ధ వహించాలి. కొన్ని అలవాట్లు మంచివి అయినట్లే, కొన్ని చెడ్డవి కూడా ఉంటాయి. కొన్ని మంచి అలవాట్లు అయినప్పటికీ కాలాన్ని బట్టి వాటి ప్రభావం మారుతుంది. అలాంటి కొన్ని అలవాట్ల గురించి తెలుసుకుందాం...

- వేసవిలో ఉండే ఎండ వల్ల జుట్టు పొడిబారిపోతుంటుంది. అందువల్ల విటమిన్లు, ప్రోటీన్లు అధికంగా ఉండే ఆహారాన్ని తీసుకోవాలి. లేదంటే జుట్టు మృదుత్వాన్ని కోల్పోతుంది.
- బయటకు వెళ్లాల్సి వస్తే టోపీలు, స్కార్ఫ్‌లు వంటి ధరించడం వల్ల ఎండ నుంచి రక్షణ పొందవచ్చు.
- వేసవి తాపానికి ఎక్కువ మంది స్విమ్మింగ్ చేయడానికి ఆసక్తి చూపుతారు. ఆ సమయంలో జుట్టు ఎక్కువ సేపు నీటిలో నానుతుంది. అంతేకాదు, అటువంటి నీటిలో క్లోరిన్ తక్కువ pH కలిగి ఉంటుంది. దీని వల్ల జుట్టు పొడిగా, బలహీనంగా, పెళుసుగా తయారవుతుంది. ఇటువంటి సమయంలో అవసరమైన మాయిశ్చరైజర్స్ రాసుకోవడం వల్ల కొంత వరకు జుట్టను సంరక్షించుకోవచ్చు.
- వేడి నీటితో స్నానం చేయడం శరీరానికి చాలా ఉపశాంతిగా అనిపిస్తుంది. కానీ వేడి నీళ్ళు జుట్టులోని సహజ నూనెలను కరిగిస్తాయి. అదనంగా, అధిక ఉష్ణోగ్రతలు తలపై ఉన్న సేబాషియస్ గ్రంధులను ప్రేరేపిస్తాయి. వాతావరణ ఉష్ణోగ్రతల వల్ల పొడిబారి, ఉన్న జుట్టు వేడి నీటి స్నానం వల్ల మరింత దెబ్బతినే అవకాశం ఉంది. ఒకవేళ వేడి నీటితో తలస్నానం చేసినప్పటికీ మళ్ళీ చల్లని నీటితో తలకు కడగడం వల్ల కొంత మాయిశ్చరైజర్‌లా పని చేస్తుంది. అంతేకాదు, తలస్నానం చేసిన తర్వాత జుట్టుకు ఉన్న తడిని తొలగించడానికి టవల్‌తో రుద్దుతుంటాం. దీని వల్ల కూడా సమస్య వస్తుంది. ఇందుకు కాటన్ టవల్‌తో నెమ్మదిగా తుడవాలి.
- తల దువ్వడానికి చెక్క దువ్వెనలు ఉపయోగించడం వల్ల జుట్టు చిక్కులు త్వరగా విడివడతాయి.
- హెయిర్ డ్రయర్స్ వాడటం వల్ల జుట్టు మృదుత్వాన్ని కోల్పోతుంది. ఇవి జుట్టును పెళుసుగా మారుస్తాయి. సహజంగా ఆరబెట్టుకునేందుకు మాత్రమే ప్రయత్నించాలి.
- వేసవిలో పొడవాటి జుట్టు అనేక సమస్యలను సృష్టిస్తుంది. అలాంటి జుట్టు ఉన్నవారు ఎక్కువగా బిగుతుగా జుట్టును పట్టేసి ఉంచినట్లు చేయకూడదు. అంతేకాదు జుట్టు చిట్లకుండా జాగ్రత్తలు పాటించాలి.
- హెయిర్ కండిషనర్స్ లాంటి ఉత్పత్తులు వాడుతున్నట్లయితే వేసవి కాలానికి అవి సరిపోతాయా లేదా అని ఒకసారి పరిశీలించుకోండి. అవసరమైతే అలాంటి ఉత్పత్తులు ఏవైనా ఉంటే మార్చడానికి వెనుకాడకండి. తేలికపాటి ఉత్పత్తులతో వేసవిలో జుట్టు సంరక్షణ చేసుకోవడం వల్ల మృదుత్వాన్ని కాపాడుకోవచ్చు.

ఇలాంటి చిన్న చిన్న జాగ్రత్తలతో వేసవిలో జుట్టు సంరక్షణ చేసుకోవచ్చు.

కార్పొరేట్, మత శక్తులకు గుణపాఠం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కర్నాటక ఎన్నికల్లో ప్రజలిచ్చిన తీర్పు కార్పొరేట్, కమ్యూనల్ శక్తులకు పెద్ద గుణపాఠం అని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తన విధానాలను మార్చుకోకుంటే దేశవ్యాప్తంగా అధోగతి పాలు కావడం ఖాయమని స్పష్టం చేశారు. ఉపాధి హామీ చట్టానికి నిధులు పెంచాలనీ, ప్రజాపంపిణీ వ్యవస్థను బలోపేతం చేయాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్త ఉద్యమం చేయబోతున్నట్టు ప్రకటించారు. సోమవారం హైదరాబాద్‌లో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి.నాగయ్య అధ్యక్షతన ఆ సంఘం సమావేశాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ రూ300 కే వంట గ్యాస్ బండ, మహిళలకు 2000 రూపాయల పింఛన్, ప్రజా పంపిణీ వ్యవస్థను బలపరచడం, ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయడం, నిరుద్యోగ భృతి కల్పన వంటి వాటికి ప్రజలు ఆమోదం తెలిపారని చెప్పారు. ఈ దేశానికి ప్రత్యామ్నాయ విధానాలు తప్ప కార్పొరేట్ విధానాలు కాదని కన్నడ ప్రజలు తేల్చిచెప్పారన్నారు. కర్నాటకలో కొత్తగా ఏర్పడే కాంగ్రెస్ ప్రభుత్వం.. ఇచ్చిన హామీలను చిత్తశుద్ధితో అమలు చేయాలని కోరారు. ప్రజల మధ్య మతవిద్వేషాలను రెచ్చగొట్టి లాభ పడాలని చూసిన బీజేపీకి ప్రజలు తగిన బుద్ధి చెప్పారన్నారు. ప్రజలను కులం, మతం పేరుతో విడగొట్టి రాజకీయ లబ్ది పొందాలనుకోవడం ప్రజాస్వామ్యం వ్యవస్థలో సాధ్యం కాదని ఈ ఫలితాల ద్వారా స్పష్టమైందన్నారు. కర్ణాటక ప్రజల తీర్పు ప్రజాస్వామ్య శక్తులకు , బీజేపీయేతర ప్రభుత్వాలకు గొప్ప ఊపు ఇచ్చిందని అన్నారు. సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్ రాములు, రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.ప్రసాద్, బి.పద్మ, మచ్చా వెంకటేశ్వర్లు, నారి ఐలయ్య, పొన్నం వెంకటేశ్వరరావు రాష్ట్ర సహాయ కార్యదర్శులు వీరన్న, కందుకూరి జగన్, రాళ్ల బండి శశిధర్, మేకల ఆంజనేయులు, ములకలపల్లి రాములు ఎం వెంకటయ్య పాల్గొన్నారు.

ఖర్గేకు సమన్లు

(మొదటిపేజీ తరువాయి)

'భజరంగ్ దళ్ హిందుస్థాన్' సంస్థ అధ్యక్షుడు హితేష్ భరద్వాజ్... మల్లిఖార్జున ఖర్గేపై పరువు నష్టం కేసు వేశారు. ఈ కేసులో ఖర్గేకు పంజాబ్ కోర్టు సమన్లు జారీ చేసింది. కాగా, కర్నాటక అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా.. కాంగ్రెస్ తన మ్యానిఫెస్టోలో బజరంగ్ దళ్‌ను సిమి, అల్-ఖైదా వంటి దేశ వ్యతిరేక సంస్థలతో పోల్చిందని పిటిషనర్ హితేష్ తెలిపారు. దీనిపై సీనియర్ డివిజన్ బెంచ్ విచారణ చేపట్టింది. జులై 10న కోర్టుకు హాజరు కావాలని సివిల్ జడ్జి రమణదీప్ కౌర్ ఏఐసీసీ అధ్యక్షుడికి సమన్లు జారీ చేసింది.

రేపటి నుంచి వందేభారత్‌కు 16 కోచ్‌లు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

వందేభారత్ రైళ్లలో బుధవారం నుంచి 16 కోచ్‌లు ఏర్పాటు చేస్తున్నట్టు దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్‌జైన్ తెలిపారు. ప్రస్తుతం 8 బోగీలతో నడుస్తున్న సికింద్రాబాద్-తిరుపతి-సికింద్రాబాద్ రైళ్లలో 16 కోచ్‌ల ఏర్పాటుతో మార్పు ఉంటుందని చెప్పారు. రైలు ప్రయాణంలో భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. సోమవారంనాడిక్కడి రైల్ నిలయం లో ఆయన జోన్ ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జోన్ పరిధిలో జరుగుతున్న పలు అభివృద్ధి పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. అమృత్‌భారత్ స్టేషన్ స్కీం ద్వారా చేపడుతున్న రైల్వేస్టేషన్ల అభివృద్ధిపై పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు.

నేడు ఈ-గరుడ ఎలక్ట్రిక్ ఏసీ బస్సులు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

హైదరాబాద్-విజయవాడ మార్గంలో 50 ఎలక్ట్రిక్ ఏసీ బస్సులను నడపాలని టీఎస్‌ఆర్టీసీ నిర్ణయించింది. దానిలో తొలి విడతగా 10 బస్సులను మంగళవారం మియాపూర్‌లో మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ప్రారంభిస్తారు. ఆయనతో పాటు టీఎస్‌ఆర్టీసీ చైర్మెన్ బాజిరెడ్డి గోవర్ధన్, మేనేజింగ్ డైరెక్టర్ వీసీ సజ్జనార్ కూడా పాల్గొంటారు. హైదరాబాద్-విజయవాడ మధ్య ప్రతి 20 నిముషాలకు ఒక బస్సును నడుపనున్నట్టు ఆర్టీసీ అధికారులు తెలిపారు. ఈ ఎలక్ట్రిక్ బస్సులకు 'ఈ-గరుడ' అని పేరు పెట్టారు. రాబోయే రెండేండ్లలో 1,860 ఎలక్ట్రిక్ బస్సులను కొనుగోలు చేయాలని టీఎస్‌ఆర్టీసీ నిర్ణయించిన విషయం తెలిసిందే.

శాక్స్ ఉద్యోగులకు అందని జీతాలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

నెల ప్రారంభమై పక్షం రోజులు గడుస్తున్నా రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీలో ఉద్యోగులకు జీతాలందలేదు. మూడు నెలల నుంచి ప్రతి నెలా జీతాలు ఆలస్యంగా ఇస్తుండటంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్టు ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ప్రతి నెలా ఐదో తేదీలోపు ఇచ్చే జీతాలు కొంత కాలంగా 20వ తేదీ వచ్చినా అందడం లేదని సమాచారం.

దీంతో ఉద్యోగుల ఇంటి అద్దె, హెూమ్ లోన్లు, ఇతర ఈఎంఐలు కట్టలేక డిఫాల్టర్లుగా మిగిలిపోవాల్సి వస్తున్నది. జాతీయ ఎయిడ్స్ నియంత్రణ ఆర్గనైజేషన్ (న్యాకో) నిబంధనల మేరకు ఉద్యోగులకు ప్రతి నెలా ఐదో తేదీలోపు జీతాలివ్వాల్సి ఉంటుంది. దానికి అంతకు ముందు నెలలో 20వ తేదీ తర్వాత జిల్లాల వారీగా హాజరు పట్టికను రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థకు చేరుతుంది. ప్రతి నెలా 30వ తేదీ వరకు జీతాలకు సంబంధించిన ఫైల్‌ను సిద్ధం చేస్తారు.

మరుసటి నెల ఒకటో తేదీ అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఫైల్‌పై సంతకం చేసి, ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆమోదంతో జీతాల ఫైల్ బ్యాంకుకు పంపించడం ఆనవాయితీ.

అయితే కొత్తగా వచ్చిన అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ మూడు నెలల నుంచి ఈ ప్రక్రియను పాటించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడమే జీతాల ఆలస్యానికి కారణమని తెలుస్తున్నది. సొసైటీ పరిధిలో 750 మందికి పైగా పని చేస్తున్నారు. వీరిలో డాక్టర్లు, స్టాఫ్ నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్లు, కౌన్సిలర్లు, ఫార్మసిస్టులు, కేర్ కో ఆర్డినేటర్ వంటి కేడర్లలో ఉండి రోగులకు సేవలందిస్తున్నారు.

ప్రభుత్వాస్పత్రుల్లో, ఐసీటీసీ, పీపీటీసీపీ, బ్లడ్ బ్యాంక్, ఏఆర్‌టీ సెంటర్లు తదతర విభాగాల్లో ఉంటూ హెచ్‌ఐవీ మందుల సరఫరా తదితర సేవలందిస్తున్నారు. ఇప్పటికైనా ప్రాజెక్ట్ డైరెక్టర్ జోక్యం చేసుకుని పరిస్థితిని చక్కదిద్ది సకాలంలో జీతాలు అందేలా చూడాలని ఉద్యోగులు కోరుతున్నారు.

నిరుద్యోగులను మోసం చేసిందే మోడీ..

(మొదటిపేజీ తరువాయి)

మార్చ్ చేయాలని సవాల్ విసిరారు. పేపర్లు లీక్ చేసి విద్యార్థులు, యువతను ఇబ్బందులకు గురి చేసిన పార్టీ బీజేపీ అని విమర్శించారు. రాష్ట్రానికి పెట్టుబడులు వస్తున్నాయంటే సుస్థిరమైన ప్రభుత్వం సమర్థవంతమైన నాయకత్వం వచ్చినట్టని, వచ్చే ఎన్నికల్లో 100 సీట్లతో సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ కొడతారని ధీమా వ్యక్తం చేశారు. రంగారెడ్డి జిల్లా కొంగర కలన్ గ్రామంలో సోమవారం 'ఫ్యాక్స్‌కాన్ కంపెనీ'కి విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డితో కలిసి కేటీఆర్ శంకుస్థాపన చేశారు. అనంతరం బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి అధ్వర్యంలో ఏర్పాటుచేసిన బహిరంగ సభలో పాల్గొని కేటీఆర్ మాట్లాడారు.

ఫ్యాక్స్‌కాన్ కంపెనీ తెలంగాణలో పెట్టుబడి పెట్టించేందుకు మార్చి 2న సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నట్టు తెలిపారు. రెండున్నర నెలల్లో ప్లాంట్‌కు భూమి పూజ నిర్వహించడం సంతోషకరమైన విషయం అన్నారు. ఫ్యాక్స్‌కాన్ కంపెనీ దేశంలోని పలు రాష్ట్రాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తుంది కానీ తెలంగాణ ప్రభుత్వ నిర్ణయాల్లో ఉన్నంత వేగం, పెట్టుబడులు తీసుకొచ్చి యువతకు ఉపాధి కల్పించాలన్న నిబద్ధత ఇంకెక్కడ చూడలేదని మీడియా సాక్షిగా ఫ్యాక్స్‌కాన్ ప్రతినిధి బృందం చెప్పడం గర్వంగా ఉందన్నారు. తొమ్మిదేండ్లలో దేశ విదేశాలకు తిరిగి పెద్ద ఎత్తున పెట్టుబడులు తీసుకువచ్చి లక్షలాది ఉద్యోగాలు కల్పించినట్టు తెలిపారు.

ఫ్యాక్స్‌కాన్ కంపెనీతో 35 నుంచి 40 వేల ఉద్యోగాలు వస్తాయని, మొత్తంగా లక్ష మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి దొరుకుతుందని వివరించారు. ఇందులో ఉద్యోగాలు స్థానికులకే దక్కాలన్న ఉద్దేశంతో నైపుణ్య శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. దీనికి సంబంధించిన ఏర్పాట్లను మంత్రి సబితా ఇంద్రారెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, ప్రభుత్వ అధికారులతో సమన్వయం చేసుకొని వెంటనే ప్రారంభమయ్యేలా చూడాలని సూచించారు. రాష్ట్రంలో సంపద సృష్టికి, ఉద్యోగ ఉపాధి కల్పనకు తెలంగాణ ప్రభుత్వం ఇంత పెద్ద ఎత్తున కృషి చేస్తుంటే.. ప్రతిపక్ష పార్టీలు మాత్రం విచిత్రంగా ప్రవర్తిస్తున్నాయని విమర్శించారు. రాష్ట్ర అభివృద్ధిని ఓర్వలేని దౌర్భాగ్యపు ప్రతిపక్షాలు కేవలం తెలంగాణలోనే ఉన్నాయన్నారు. తమ ప్రభుత్వం అన్ని రంగాలను, అన్ని వర్గాలను కలుపుకొని సంక్షేమమే ఎజెండాగా ముందుకు పోతుందన్నారు. రాష్ట్రం వ్యవసాయం నుంచి ఐటీ దాకా అన్ని రంగాల్లో అగ్రపథాన దూసుకుపోతుందన్నారు. పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి కావస్తుందన్నారు. మూడు, నాలుగేండ్లలో కొంగర కలాన్, మహేశ్వరం ప్రాంతాలు ప్రగతి బాట పట్టాయని తెలిపారు. 'రజనీకాంత్ లాంటి వ్యక్తులు హైదరాబాద్ న్యూయార్క్ నగరంలా మారిందని ఊరికే అనలేదని, నగరం అద్భుతంగా అభివృద్ధి చెందిందని గుర్తుచేశారు. రాబోయే ఎన్నికల్లో తమ పార్టీ వంద సీట్లు గెలిచి హ్యాట్రిక్ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్స్‌కాన్ కంపెనీ ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వేసవి సెలవుల్లో ఇంటర్ తరగతులు...

(మొదటిపేజీ తరువాయి)

ఉల్లంఘించే కార్పొరేట్ కాలేజీలపై చర్యలు తీసుకోకుండా ఇంటర్ బోర్డు చోద్యం చూస్తున్నదంటూ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఆ విద్యాసంస్థల యాజమాన్యాలు ఇచ్చే మామూళ్లకు ఆశపడి ఇలా చేస్తున్నదంటూ విద్యార్థి సంఘాలు ఆరోపిస్తున్నాయి.

అటకెక్కిన కార్పొరేట్ కాలేజీల నియంత్రణ

తెలంగాణ వస్తే నారాయణ వంటి కార్పొరేట్ కాలేజీలను నియంత్రిస్తామని ఉద్యమ నాయకులు, ప్రస్తుత ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్‌రావు పలుసార్లు ప్రకటించారు. దీంతో ఫీజులు తగ్గుతాయనీ, అందరికీ అందుబాటులో ఇంటర్ విద్య ఉంటుందని ఆశించారు. అధికారంలోకి వచ్చాక దాని సంగతినే ప్రభుత్వం మరిచిపోయిందంటూ విద్యావేత్తలు విమర్శిస్తున్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం కార్పొరేట్ కాలేజీల నియంత్రణ అటకెక్కింది. వాటి విద్యావ్యాపారం విచ్చలవిడిగా సాగుతుండడమే ఇందుకు నిదర్శనం. విద్యాసంస్థలు కూడా విస్తరించాయి. ఇంకోవైపు కార్పొరేట్ విద్యాసంస్థలు పాఠశాల విద్యారంగంలోకి వచ్చాయి. దీంతో నర్సరీ నుంచి ఇంటర్మీడియెట్ వరకు విద్యార్థులు ఆయా విద్యాసంస్థల్లోనే చదువుతున్నారు. అంటే కార్పొరేట్ కాలేజీల విద్యావ్యాపారం మూడు పువ్వులు ఆరుకాయలుగా విలసిల్లుతున్నది. కానీ అధిక ఫీజులతో విద్యార్థుల తల్లిదండ్రులు సతమతమవుతున్నారు. ఫీజులను అరికట్టడంలో ప్రభుత్వం విఫలమైందన్న విమర్శలు వస్తున్నాయి. ఎందుకంటే కార్పొరేట్ కాలేజీలకే ప్రభుత్వం అండగా ఉంటున్నదన్న ఆరోపణలున్నాయి. ఉమ్మడి ఏపీ తరహాలోనే తెలంగాణలో ఇంటర్ బోర్డును కార్పొరేట్ కాలేజీలు శాసిస్తున్నాయన్న విమర్శలొస్తున్నాయి. అయినా అధికారులు చూసీచూడనట్టు వ్యవహరిస్తున్నారు.

ఆ కాలేజీల గుర్తింపు రద్దు చేయాలి : అశోక్‌రెడ్డి, ఎస్ఎఫ్ఐ, రాష్ట్ర సహాయ కార్యదర్శి

వేసవికాలంలో తరగతులను నిర్వహించొద్దని ఇంటర్మీడియట్ బోర్డు అధికారులు చెప్పినా కార్పొరేట్ కళాశాలల్లో విచ్చలవిడిగా తరగతులు నిర్వహిస్తున్నాయని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కె అశోక్‌రెడ్డి విమర్శించారు. విద్యార్థులకు నెల రోజులు సెలవులిచ్చినా తరగతులు నిర్వహించి వారిని మానసికంగా ఒత్తిడికి గురి చేస్తున్నాయని అన్నారు. బోర్డు అధికారులకు తరగతులు నిర్వహిస్తున్నాయంటూ విజ్ఞప్తి చేసినా పట్టించుకోవడం లేదని చెప్పారు. అధికారులు కార్పొరేట్ కాలేజీ యాజమాన్యాలతో కుమ్మక్కయ్యారని విమర్శించారు. అందుకే ఆ కాలేజీలపై చర్యలు తీసుకోకుండా జాప్యం చేస్తున్నారని అన్నారు. సోమవారం సనత్ నగర్‌లో తరగతులు నిర్వహిస్తున్న ఓ కాలేజీ యాజమాన్యాన్ని ప్రశ్నిస్తే దాడి చేయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. అధికారులు వెంటనే స్పందించి ఆ కాలేజీపై చర్యలు తీసుకుని సీజ్ చేయాలని కోరారు. నిబంధనలకు విరుద్ధంగా తరగతులు నిర్వహించే కార్పొరేట్ కాలేజీల గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

గ్రీస్ వర్సిటీ ఎన్నికలు కమ్యూనిస్టు మద్దతుదారుల జయభేరి

ఏథెన్స్ : గ్రీస్‌లోని 266 యూనివర్సిటీలలో ఈ నెల 10న జరిగిన ఎన్నికలలో కమ్యూనిస్టుల మద్దతుతో పోటీ చేసిన విద్యార్థి సంఘం పాన్స్‌పొడస్టికీ కేఎస్ జయభేరి మోగించింది. ఈ విద్యార్థి సంఘం వర్సిటీ ఎన్నికలలో జయకేతనం ఎగరేయడం ఇది వరుసగా రెండోసారి. ఈ సంఘానికి 19,632 ఓట్లు లభించాయి. పోలైన ఓట్లలో పాన్స్‌పొడస్టికీ కేఎస్‌కు 35.04% ఓట్లు వచ్చాయి. గ్రీస్‌లో అధికారంలో ఉన్న న్యూ డెమొక్రసీ పార్టీ బలపరచిన డీఏపీ-ఎన్‌డీకేఎఫ్‌కు 14,441 ఓట్లు (25.77%) మాత్రమే వచ్చాయి. సోషల్ డెమొక్రటిక్ పీఏఎస్‌పీ మద్దతు ఇచ్చిన పీఏఎస్‌ఓకే 5,299 (9.46%) ఓట్లతో మూడో స్థానంలో నిలిచింది. ఈ విజయం నేపథ్యంలో పాన్స్‌పొడస్టికీ కేఎస్, కమ్యూనిస్ట్ యూత్ ఆఫ్ గ్రీస్ (కేఎన్‌ఈ)లు ఏథెన్స్ పాలిటెక్నిక్ సహా పలు ప్రాంతాలలో విజయోత్సవాలు జరుపుకున్నాయి.

పాన్స్‌పొడస్టికీ కేఎస్ సంఘాన్ని 1974లో గ్రీస్ ఉన్నత విద్యా సంస్థలలో ఏర్పాటుచేశారు. దీనికి కమ్యూనిస్టులు మద్దతుగా నిలిచారు. ఉచిత-సార్వత్రిక విద్యను అందించడం, విద్యార్థి వ్యతిరేక విధానాలపై పోరాడడం, విద్యార్థి హక్కులను పరిరక్షించడం దీని అజెండాలోని కీలక అంశాలు. యూనివర్సిటీ క్యాంపస్‌లలో అసమ్మతిని అణచివేసేందుకు పోలీసు నిఘాను, గస్తీని పెంచాలన్న ప్రభుత్వ యోచనను వ్యతిరేకిస్తూ విద్యార్థి లోకం పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టింది. వీటిలో పాన్స్‌పొడస్టికీ కేఎస్ భాగస్వామి అయింది. కోవిడ్ సమయంలో కూడా విద్యార్థులు, యువత భవిష్యత్తు కోసం కృషి చేసింది. తమ హక్కులపై జరిగే దాడులను విద్యార్థులు ప్రతిఘటిస్తారని చెప్పడానికి ప్రస్తుత, రాబోయే ప్రభుత్వాలకు ఈ విజయం ఓ హెచ్చరిక వంటిదని కేఎన్‌ఈ కార్యదర్శి థొడోరిస్ కాట్సాండిస్ వ్యాఖ్యానించారు.

ఆ ఘర్షణలు బీజేపీ కుట్రే

(మొదటిపేజీ తరువాయి)

కుదుర్చుకునేందుకు బ్రిటన్ ప్రధాని రిషి సునాక్ ప్రయత్నిస్తున్న తరుణంలో డెయిలీ మెయిల్ ప్రచురించిన ఈ వార్త రెండు దేశాల మధ్య దౌత్యపరమైన తుపాను సృష్టించే అవకాశం ఉందని భావిస్తున్నారు.

ఏం జరిగిందంటే...

గత వేసవిలో లీసెస్టర్‌లో జాతి ఘర్షణలు చెలరేగాయి. కొత్తగా వచ్చిన హిందూ వలసవాదులు, నగరంలో స్థిరపడిన ముస్లింల మధ్య అంతకు ముందు నెలల తరబడి ఉద్రిక్త వాతావరణం నెలకొంది. బ్రిటన్‌లో జాతుల మధ్య సామరస్యానికి లీసెస్టర్ పెట్టింది పేరు. ఈ ఉద్రిక్తతల కారణంగా ఆ నగరం పేరుప్రతిష్టలకు విఘాతం ఏర్పడింది. గత ఆగస్టులో భారత్-పాకిస్తాన్ క్రికెట్ జట్ల మధ్య మ్యాచ్ జరిగిన తర్వాత హిందూ, ముస్లిం యువకుల మధ్య ఘర్షణలు మొదలయ్యాయి. దీంతో అంతర్జాతీయ మీడియా దృష్టి లీసెస్టర్‌పై పడింది. అదే సమయంలో భారత్‌లో హిందువులపై ముస్లింలు దాడులు చేశారంటూ దుష్ప్రచారం సాగించారు. దీనిపై బీజేపీ కార్యకర్తలు పెద్దఎత్తున సందేశాలు, మీమ్స్ పంపడం మొదలెట్టారు. ఇవి లీసెస్టర్‌లో ఉన్న హిందువుల వాట్సప్ గ్రూపులలో చక్కర్లు కొట్టాయి. గత ఆగస్ట్ 28న భారత్-పాకిస్తాన్ మధ్య క్రికెట్ మ్యాచ్ జరిగిన తర్వాత సెప్టెంబర్ 22 వరకూ లీసెస్టర్‌లో అనేక రాత్రులు నిరసన ప్రదర్శనలు జరిగాయి. హిందూ యువకులు 'జై శ్రీరామ్' అని నినాదాలు చేస్తూ వీధుల్లో తిరిగారు. లీసెస్టర్‌లోని హిందూ, ముస్లింలు, వారి నివాసాలు, ప్రార్థనా మందిరాల పైన దాడులు జరిగాయని వార్తలు వచ్చాయి. దేశంలోని హిందువులందరికీ తానే నాయకుడిగా ప్రచారం చేసుకోవాలన్న మోడీ ఆకాంక్షలో భాగంగానే ఇదంతా జరిగిందని భద్రతా వర్గాలు డెయిలీ మెయిల్ పత్రికకు తెలిపాయి. లీసెస్టర్ దాడులలో సోషల్ మీడియా పాత్రపై ఘర్షణల అనంతరం పలు అధ్యయనాలు జరిగాయి.

ప్రతి కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటాం

- ప్రభుత్వ విప్ రేగా కాంతారావు



నవతెలంగాణ-పినపాక

ప్రతి కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటామని విప్, ఎమ్మెల్యే రేగా కాంతారావు అన్నారు. సోమవారం పినపాక మండలంలో ఆయన పర్యటించారు. మండల పరిధిలోని పాతరెడ్డిపాలెం, చింతల బయ్యారం, జగ్గారం, వెంకటరావుపేట గ్రామపంచాయతీలో పర్యటించారు. పలు కుటుంబాలను పరామర్శించారు. పలు వివాహ శుభకార్యాలకు సైతం హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కెసిఆర్ నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తుందని తెలిపారు. మూడోసారి రాష్ట్రంలో అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సతీష్ రెడ్డి, ఎంపీపీ గుమ్మడి గాంధీ, సీనియర్ నాయకులు వాసు బాబు, భవాని శంకర్, దొడ్డ శ్రీనివాస్ రెడ్డి ,బత్తుల వెంకటరెడ్డి, కొండేరు రాము, శ్రీనివాసరెడ్డి, పలువురు ప్రజా ప్రతినిధులు, సర్పంచులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విజయవంతమైన ఉచిత ఆయేర్వేద వైద్యశిబిరం



నవతెలంగాణ-దుమ్ముగూడెం

మండలంలోని రేగుబల్లి సీఎస్ఐ చర్చి ఆవరణలో ఆర్లగూడెం ఆయుర్వేద వైద్యశాల ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ఉచిత వైద్యశిభిరం విజయవంతమైంది. వైద్యాధికారి ఈసం ఉషారాణి ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్యశిభిరంలో 121 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. వీరిలో ఇద్దరిని వరంగల్ ఆయుర్వేదిక్ వైద్యశాలకు రిఫర్ చేసినట్లు వైద్యురాలు తెలిపారు. ఈ సందర్భంగా వ్యాధుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పారా మెడికల్ సిబ్బంది కందుల వీరభద్రం, విజయ్‌కుమార్ ఆశాకార్యకర్త మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.

పోడు సర్వే చేయాలి

- మంత్రికి సీపీఐ(ఎం) నాయకులు పుల్లయ్య వినతి



నవతెలంగాణ-అశ్వారావుపేట

మండలంలో పోడు సర్వే చేయకుండా నిలిపేసిన మల్లాయిగూడెం, వాగొడ్డుగూడెం, కోయ రంగాపురం పోడు భూముల్లో సర్వే చేసి అర్హులైన గిరిజనులకు పట్టాలు ఇవ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొక్కెరపాటి పుల్లయ్య అన్నారు. సోమవారం తెలంగాణ ఉపరితల రవాణా శాఖా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్‌ను కలిసి వినతి పత్రం అందజేసారు. స్థానిక వ్యవసాయ కళాశాలలో నూతనంగా నిర్మించిన వసతి గృహ సముదాయాన్ని ప్రారంభించడానికి వచ్చిన ఆయనను పార్టీ ముఖ్యనాయకులతో కలిసి విన్నపం చేసారు. ఎన్నో ఏళ్ళుగా పోడు సాగుతో జీవనం చేస్తున్న గిరిజనులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు పిట్టల అర్జున్, మండల కార్యదర్శి చిరంజీవి తదితరులు ఉన్నారు.

ఓసీ 2 కార్మిక సమస్యలు పరిష్కరించాలి

- టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వూకంటి

నవతెలంగాణ-మణుగూరు

మణుగూరు సింగరేణి ఏరియా ఓసీ 2 సమస్యలు పరిష్కరించాలని మొదటి షిఫ్ట్‌లో ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వూకంటి ప్రభాకర రావు అన్నారు. సోమవారం సందర్శించి కార్మిక సమస్యలు పరిష్కరించాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. ముఖ్యంగా క్వారీలో ఎండ తీవ్రత ఎక్కువగా భోజన విరామ సమయంలో క్వారీ నుండి పైకి వచ్చి మరల తిరిగి లోపలికి వెళ్ళాలంటే వేడిమి వల్ల ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందని అన్నారు. రక్షణ పేరుతో యస్‌ఓపీ నిబంధనలు విధించి అధికారులు ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఎస్‌ఓపీ నిబంధనలు సరళీకృతం చేయలని వారు తెలిపారు. వీటితో పాటు మరికొన్ని సమస్యలు వారు ప్రస్తావించగా సంబధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించడానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు కృష్ణ, రవిబాబు, శ్రీనివాస్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.


విద్యుద్ఘాతంతో రెండు ఇండ్లు దగ్ధం

- రూ.6.50 లక్షల ఆస్తి నష్టం



నవతెలంగాణ-దుమ్ముగూడెం

ప్రమాద వశాత్తు జరిగిన విద్యుత్ ప్రమాదంలో రెండు ఇండ్లు పూర్తిగా దగ్గం అయిన సంఘట మండలంలోని కొత్తూరు గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన కంగాల మారయ్య ఇంట్లో షార్ట్ సర్క్యూట్‌తో మంటలు చెలరేగి అదుపులోకి రాక పోగా పక్కనే ఉన్న మారయ్య కుమారుడు కంగాల నాగరాజు ఇంటికి నిప్పు అంటుకుని పెద్ద ఎత్తున మంటలు చేలరేగాయి. గ్రామస్తులు మంటలు ఆర్పే ప్రయత్నం చేసినప్పటికీ మంటలు అదుపులోకి రాక పోవడంతో రెండు ఇండ్లు పూర్తిగా కాలి పోయాయి. అగ్ని ప్రమాదంలో భాదిత కుటుంబాలకు కట్టు బట్టలే మిగిలాయి. ఈ ప్రమాదంలో మారయ్యకు చెందిన నగదు రూ.50 వేలతో పాటు, బంగారపు వస్తువులు, వంట సామాగ్రి, ఆధార్, బ్యాంకు ఖాతా పుస్తకాలు అగ్నికి అహుతి అయ్యాయి. సుమారు రూ.2 లక్షల 50 వేలు ఆస్తి నష్టం సంభవించింది. మరో భాదితుడు కంగాల నాగరాజుకు సైతం రూ.3 లక్షల 80 వేల ఆస్తినష్టం సంభవించినట్లు ఆర్ఐ లక్ష్మయ్య తెలిపారు. భాదిత కుటుంబాలు తమకు కట్టు బట్టలే మిగిలాయి అంటూ రోదిస్తున్నారు.



బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్‌ను వెంటనే అరెస్టు చేయాలి

- ఇఫ్టూ, ఏఐకెంఎం ఎస్, పిఓడబ్ల్యూ జిల్లా కమిటీల డిమాండ్

నవతెలంగాణ-కొత్తగూడెం

మహిళ రెజర్లపై లైంగిక వేధింపులకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని, బిజెపి ఎంపీ బ్రిజ్ భూషణ్‌ను వెంటనే అరెస్టు చేయాలని ఇఫ్టూ, ఏఐకెంఎం ఎస్, పిఓడబ్ల్యూ జిల్లా కమిటీల నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం కొత్తగూడెం రైటర్ బస్తీలో ఐఎఫ్‌టీయు జిల్లా నాయకులు నెమిళ్ళ సంజీవ్ అధ్యక్షతన జరిగిన నిరసన కార్యక్రమంలో ఇఫ్టూ జిల్లా ప్రధాన కార్యదర్శి కొక్కు సారంగపాణి జిల్లా నాయకులు దుబాకుల ప్రసాద్, ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందగట్ల సురేందర్, ఐఎఫ్‌టియూ జిల్లా కోశాధికారి మోతుకూరి మల్లికార్జున్ రావులు మాట్లాడుతూ మహిళా మల్ల యోధులపై లైంగిక వేధింపులకు పాల్పడిన బిజెపి ఎంపి బ్రిజ్ భూషణ్ ను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఐఎఫ్‌టియూ, కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ఏఐకేఎంఎస్, పిఓడబ్ల్యు ఆధ్వర్యంలో ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్ట్ కార్మికులు, ఐఎఫ్‌టియు నాయకులు కరుణ నాగలక్ష్మి, సంధ్య, కొంగ లక్ష్మి, కృష్ణ, నర్సింహా, ప్రదీప్, వెంకటరత్నం, ఎన్.వి.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఐకేపీ కార్యాలయం ఎదుట వీఓఏల ధర్నా

దుమ్ముగూడెం తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ అనుబంధ వీఓఏల ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక సమ్మె సోమవారం నాటికి 29వ రోజుకు చేరుకుంది. సమ్మెలో భాగంగా వీఓఏలు ఐకేపీ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ధర్నాను ఉద్దేశించి సీఐటీయూ మండల కన్వీనర్ కొర్సా చిలకమ్మ, సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గద్దల నాగరాజు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వీఓఏల మండల నాయకులు లక్ష్మీ, పద్మ, వెంకటేశ్వర్లు, అరుణ, శ్రీలత, తిరుపతమ్మ, రమాదేవి, వెంకటలక్ష్మీ, కమల, మణి, నరేంద్ర, అరుణ, రాజేశ్వరి, కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

కనీస గుర్తింపును ఇవ్వండి

- మంత్రికి సీఐటీయూ నాయకుల వినతి



నవతెలంగాణ-అశ్వారావుపేట

గ్రామస్థాయిలో మహిళల ఆర్థిక స్వావలంబనకు కృషి చేస్తున్న వీవోఏలను ప్రభుత్వం పరంగా కనీసం గుర్తింపు అయినా ఇవ్వాలని సీఐటీయూ అనుబంధ వీవోఏలు తరుపున జిల్లా నాయకులు అర్జున్ తెలంగాణ ఉపరితల రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్‌కు వినతి పత్రం అందజేసారు. స్థానిక వ్యవసాయ కళాశాలలో నిర్మించిన నూతన బాలికలు వసతి గృహాన్ని ప్రారంభించడానికి సోమవారం ఆయన అశ్వారావుపేట వచ్చిన సందర్భంగా గత నెల రోజులుగా సమ్మె చేస్తున్న వీవోఏలు మంత్రిని కలిసి వారి సమస్యలను తెలియజేసారు. ఈ కార్యక్రమంలో క్రిష్ణ కుమారి, భాగ్యలత, షాహీనా, పార్వతి, సరిత, లలిత, జ్యోతి ఉన్నారు.

వ్యవసాయ కళాశాల వసతి గృహాం ప్రారంభం

- నేను చదివింది వ్యవసాయ విద్యే
- పీజీ ఏర్పాటుకు కృషి చేస్తా
- మంత్రి పువ్వాడ



నవతెలంగాణ-అశ్వారావుపేట

నాడు వ్యవసాయ విద్యా పట్ట భద్రుడుగా నేడు వ్యవసాయ కళాశాల వసతి గృహాన్ని ప్రారంభించడం ఆనందంగా ఉందని, తాను విద్యార్థి అనుభూతులను తెలంగాణ రాష్ట్ర ఉపరితల రవాణా శాఖా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ స్థానిక వ్యవసాయ కళాశాల విద్యార్థులు సమక్షంలో నెమరు వేసుకున్నారు. కళాశాల ప్రాంగణంలో రూ.7.35 కోట్లతో రెండు అంతస్తుల సామర్థ్యంగా, 55 గదులతో సకల హంగులతో నిర్మించిన బాలికల వసతి గృహాన్ని సోమవారం ఆయన ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావుతో కలిసి ప్రారంభాంచారు. భవన సముదాయాన్ని కలియ తిరిగిన ఆయన బాలికలు తగ్గట్లుగా గదులలో సామగ్రి ఏర్పాటు చేసి సౌకర్యాలు కల్పించాలని పీజేటీఎస్ఏయూ డీఎస్ఏ జె.సత్యనారాయణకు సూచించారు. అనంతరం విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు. వ్యవసాయ రంగానికి సంబంధించిన విద్యాబోధన, మౌలిక సదుపాయాల కల్పన, పరిశోధన, విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నది అని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముఖాముఖీ మాట్లాడుతూ వ్యవసాయ విద్యను ఎంపిక చేసుకున్న విద్యార్థులను మంత్రి అభినందించారు. వ్యవసాయ రంగాన్ని విద్యగా ఎంచుకోవడం దేశ ప్రగతిలో భాగస్వామ్యం కావడమేనని చెప్పారు. మనం చేస్తున్న సేవ దేశానికి చేస్తున్న సేవ లాంటిదని, దేశాన్ని కాపాడే సైనికుడికి కూడా అన్నం పెట్టే విద్యను మనం చేస్తున్నామని అన్నారు. తాను కూడా ఎమ్మెస్సీ అగ్రికల్చరల్ విద్యనభ్యసించాను అని, విద్యలో గోల్డ్ మెడల్ సాధించిన విషయం ఆయన గుర్తు చేశారు. వ్యవసాయంపై ఎంతో మక్కువతో ఈ రంగాన్ని ఎంచుకున్నానని, వ్యవసాయ పట్టభద్రుడనైన నేను నేడు ఈ కళాశాలకు రావడం నా సొంత ఇంటికి వచ్చినట్లు ఉందని, మీతో నా అనుభవాలు పంచుకోడం చాలా సంతోషమని చెప్పారు. మంత్రి హెూదాలో వ్యవసాయ కళాశాలలో ఇంత మంచి కార్యక్రమం నా చేతుల మీదగా ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. 30 ఏళ్ల క్రితం అగ్రికల్చరల్ కోర్స్‌ను ఎంపిక చేసుకున్నపుడు నా స్నేహితులు కొందరు వద్దు అన్న సందర్భాలు ఉన్నాయని, నాకు ఉన్న ఇష్టం, మక్కువతో వ్యవసాయ విద్యలో పిజి పూర్తి చేయడం గర్వంగా అనిపించిందన్నారు. వ్యవసాయంలో విస్తరణ జరగాలని అప్పుడే అనేక కల్పనలు చేయడం జరిగిందని, ముఖ్యమంత్రి కేసీఆర్ సాకారం చేసి చూపించారని పేర్కొన్నారు. వ్యవసాయాన్ని కేసీఆర్ విస్తరించారని రైతులకు అనేక సదుపాయాలు, ఉచిత విద్యుత్, ఎరువులు, విత్తనాలు, అందిస్తూ రైతు బంధు, రైతు భీమా సదుపాయాలు కల్పించి వ్యవసాయాన్ని కన్న బిడ్డలా చూసుకుంటున్నారని వివరించారు. కోట్లు రూపాయలను వ్యవసాయ విస్తరణ అధికారుల ద్వారా రైతులకు అందిస్తున్నారని చెప్పారు.

ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు మాట్లాడుతూ నాడు సీఎంగా ఉన్న ఎన్‌టీఆర్ హయాంలో ఈ కళాశాల రూపు దిద్దుకుందని, ఆయన కేబినెట్‌లో మంత్రిగా ఉన్న ప్రస్తుతం సీఎం కేసీఆర్ హయాంలో విస్తరిస్తుందని హర్షం వ్యక్తం చేసారు.

ఈ కార్యక్రమంలో కలెక్టర్ అనుదీప్, ఎస్పీ డా.వినీత్, డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్, అసోసియేట్ డీన్ ఆఫ్ అగ్రికల్చర్ డా.సయ్యద్ అహ్మద్ హుస్సేన్, ప్రొఫెసర్ గోపాల కృష్ణ మూర్తి, విద్యుత్ శాఖ ఎస్.ఈ.రమేష్, ఉద్యాన అధికారి మరియన్న, డీఆర్డీఓ మధుసూదన్ రాజు, ఎస్టేట్ ఆఫీసర్ మోహన్ రెడ్డి, ఎంపీపీ శ్రీరామమూర్తి, సర్పంచ్ రమ్య, జడ్పీటీసీలు వరలక్ష్మి, పైడి వెంకటేశ్వర రావు, రావు జోగేశ్వరరావులు పాల్గొన్నారు.

పామ్ ఆయిల్ సాగు లక్ష్యంలో మన జిల్లానే ముందు

- కలెక్టర్ అనుదీప్



నవతెలంగాణ-అశ్వారావుపేట

2022-23 సంవత్సరంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 16805 ఎకరాలలో ఆయిల్ పామ్ విస్తీర్ణ లక్ష్యం సాధించి తెలంగాణ రాష్ట్రంలో ప్రధమ స్థానంలో నిలిచిందని కలెక్టర్ అనుదీప్ హర్షం వ్యక్తం చేసారు. జిల్లాలో అత్యధికంగా 5 వేల ఎకరాలలో ఆయిల్ పామ్ సాగు లక్ష్యం సాధించిన అశ్వారావుపేట క్లస్టర్ ఏఈఓ రాయుడు దుర్గారావును రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, కలెక్టర్ అనుదీప్ అభినందించారు. అశ్వారావుపేట క్లస్టర్‌ను ప్రధమ స్థానంలో నిలిపారని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి జినుగు మరియన్న, వ్యవసాయ శాఖ ఏడీ అఫ్జల్ బేగం, ఉద్యాన శాఖ పర్యవేక్షకులు విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే పొదెం



నవతెలంగాణ-భద్రాచలం రూరల్

తెలంగాణ ఇంటర్ బోర్డు విడుదల చేసిన ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాలలో భద్రాద్రి, కొత్తగూడెం జిల్లాలోని అత్యధిక మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలిచిన లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థినీ జి.లోహిత రెడ్డి, సుహానా ఆఫీస్ మహమ్మద్ సమరలను భద్రాచలం శాసనసభ్యులు పొదెం వీరయ్య సోమవారం తన క్యాంపు కార్యాలయంలో అభినందించి శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏజెన్సీ కేంద్రమైన భద్రాచలంలో లిటిల్ ఫ్లవర్స్ విద్యా సంస్థలు ఉత్తమమైన విద్యను ఏజెన్సీ విద్యార్థులకు అందించి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోనే మొదటి స్థానంలో నిలవడం తోపాటు రాష్ట్రంలోనే ఒక ప్రత్యేక స్థానాన్ని పొందటం అభినందించదగ్గ విషయమని అన్నారు. లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థలు స్థాపించిన వాటి నుండి సామాన్యులకు కార్పొరేట్ విద్యను అందిస్తూ మన్నం ప్రశంసలు పొందుతున్న యాజమాన్యానికి ఈ సందర్భంగా నా ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని మొదటి స్థానంలో భద్రాచలం డివిజన్ నిలిపిన లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థలు భవిష్యత్తులో ఈ విజయం పరంపర కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల డైరెక్టర్ మాగంటి ప్రసాద్ బాబుతో పాటు ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

గిరిజనులకు సంక్షేమ పథకాలు అందేలా అధికారులు కృషి చేయాలి



నవతెలంగాణ-భద్రాచలం

ఎండల సైతం లెక్కచేయకుండా సుదూర ప్రాంతాల నుండి ఐటీడీఏ గిరిజన దర్బార్‌కు అర్జీలు సమర్పించడానికి వచ్చే గిరిజనులకు, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందేలా సంబంధిత అధికారులు చూడాలని ఐటిడిఏ పరిపాలన అధికారి భీమ్ అన్నారు. సోమవారం ఐటిడిఏ సమావేశం మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్లో ప్రాజెక్టు అధికారి గౌతమ్ పొట్రు, ఇతర అధికారులు అధికారిక పనులపై వెళ్లినందున గిరిజనుల నుండి దరఖాస్తులను స్వీకరించి, తన పరిధిలో ఉన్నవి వెంటనే పరిష్కరించి, మిగతా వాటిని సంబంధిత అధికారులకు పంపుతూ అర్హులైన ప్రతి గిరిజనులకు ఐటీడీఏ ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందే విధంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన అన్నారు. గిరిజనులు సమర్పించిన అర్జీలలో పోడు భూముల సమస్యలు, వ్యక్తిగత సమస్యలు, జీవనోపాధి పెంపొందించుకోవడానికి స్వయం ఉపాధి పథకాల కోసం, ట్రికార్ ద్వారా బోరు, మోటారు, కరెంటు ఇప్పించుట, కొత్తగా చేపల సొసైటీలు ఏర్పాటు, కిరాణా షాపులు, ఫ్యాన్సీ స్టోర్లు, పై చదువులు చదువుకోవడానికి ఆర్థిక సహాయం, వ్యక్తిగత రుణాల, ఇంటర్ క్యాస్ట్ పెళ్లిళ్ల ప్రోత్సాహాల, ఒంటరి మహిళ వితంతు పెన్షన్లు ఇప్పించుట, షాపింగ్ కాంప్లెక్స్‌ల నిర్మాణానికి సబ్సిడీ రుణాల కోసం, దీర్ఘకాలిక రోగాలకు వైద్యం చేయించుకోవడానికి ఆర్థిక సహాయం, గిరిజనులు అర్జీలు పెట్టుకున్నారని వాటిని క్షుణ్ణంగా పరిశీలించి అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్ఓ ప్రభాకర్ రావు మేనేజర్ ఆదినారాయణ, హెచ్ఈఓ దుర్గయ్య, ఇతర శాఖల సిబ్బంది నాగభూషణం, శ్రీనివాస్, సుగుణ, వెంకటేశ్వర్లు, బాలమల్లు, రాజా చార్యులు పాల్గొన్నారు.

సమస్యల కోసం పోరాడే వారికి అవకాశం ఇవ్వండి

- సమస్యల పరిష్కారం కోసం బీఎస్పీ పోరాటం
- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్



నవతెలంగాణ-చుంచుపల్లి

నియోజకవర్గంలో ఏ చిన్న సమస్య ఎదురైనా ప్రధాన ప్రతిపక్షంగా ప్రజా సమస్యలపై పోరాడేది ఒక్క బీఎస్పీ పార్టీ అని పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ అన్నారు. సోమవారం చుంచుపల్లి మండలం చుంచుపల్లి తండాలో పాదయాత్ర నిర్వహించి, ప్రతిరోజు వెయ్యి మందిని కలిసే కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరిని కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తగూడెం నియోజకవర్గంలో ప్రజా సమస్యలపై ఏ ఒక్క పార్టీ పోరాటం చేయడం లేదని, ప్రతీ సమస్యను భుజాన వేసుకొని వాటి పరిష్కారం కోసం పోరాడుతున్న ఏకైక పార్టీ బీఎస్పీ అని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాలోత్ వీరు, నాయక్, భూక్యా శంకర్, రవికుమార్, రూప్ సింగ్, హరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆరుగురు వ్యక్తులపై బైండోవర్ కేసులు



నవతెలంగాణ-చంద్రుగొండ

మండలంలోని తుంగారం పంచాయతీ పరిధిలోని సుంకర బంజర గ్రామంలో కాపుసార తయారీ కోసం బెల్లం పానకం నిలువ చేసినట్లు సమాచారం మేరకు ఎక్సైజ్ పోలీసులు అట్టి స్థావరాలపై దాడి చేసి బెల్లం పానకమును ధ్వంసం చేయడం జరిగిందని ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ సాయికుమార్ తెలిపారు. సంఘటన స్థలంలో అనుమానితులుగా సంచరిస్తున్న వ్యక్తులను పట్టుకొని చంద్రుగొండ తహసీల్దార్ కార్యాలయంలో ముందస్తుగా వారిపై బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ ఎస్ఐ సాయికుమార్ మాట్లాడుతూ గుడుంబా తయారీలో ఎటువంటి వ్యక్తులు ఉన్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.


మల్ల యోధుల న్యాయ పోరాటానికి మద్దతు

నవతెలంగాణ-టేకులపల్లి

ఢిల్లీలో మహిళా మల్ల యోధులు చేస్తున్న న్యాయపోరాటానికి మద్దతుగా ఐఎఫ్టియు జాతీయ కమిటీ 2023 మే 15న మద్దతుగా ఆందోళన చేయాలని పిలుపునిచ్చిందని ఐఎఫ్టియు జిల్లా నాయకులు డి.ప్రసాద్. న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి కల్తీ వెంకటేశ్వర్లు సోమవారము తెలిపారు. టేకులపల్లి సింగరేణి కాలనీలో నిరసనబ్యాడ్జీలు ధరించి నట్లు తెలిపారు. అంతర్జాతీయ పోటీల్లో పతకాలను సాధించిన మహిళ మల్లయోధులను (రెజ్లర్లను), రెజ్లింగ్ ఆఫ్ ఇండియా ఫెడరేషన్ అధ్యక్షులు, లోక్ సభ సభ్యుడు అయినా బ్రిజ్ భూషణ్ సింగ్, లైంగిక వేధింపులకు పాల్పడ్డాడని ఫిర్యాదులు చేసి, ఆందోళన చేస్తే కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందన్నారు. బీజేపీ ప్రభుత్వం నేరస్తులకు అండగా నిలవడం సిగ్గుచేటన్నారు. మహిళ క్రీడాకారులకు రక్షణ కల్పించాలని, లేనిచో దేశ జనాభాలో సగ భాగమైన మహిళల కోపాగ్నికి బలికాక తప్పదని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ జనరల్ బాడీలో నాగమణి, జ్యోతి, రమణ, శారద, యర్రమ్మ, గణేష్, శివయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని విడనాడాలి

- సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి దొడ్డ రవికుమార్



నవతెలంగాణ-పాల్వంచ

ఐకెపీ వీఓఏల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని విడనాడాలని సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి దొడ్డ రవికుమార్ అన్నారు. పాల్వంచ మండలాల్లో సమ్మె శిబిరాలను సందర్శించి మాట్లాడారు. వీవోఏలు సమ్మెలోకి వెళ్లకుండా నివారించడం కానీ, చర్చలు జరపడం కానీ చేతకాని ప్రభుత్వ అసమర్థత వల్లనే వీవోఏలు సమ్మెలోకి వెళ్లారని అన్నారు. సమ్మె శిబిరాల్లో సీఐటీయూ పట్టణ కన్వీనర్ కే.సత్య మాట్లాడుతూ సమ్మె డిమాండ్ల పరిష్కారంలో ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. ఈ కార్యక్రమం వీఓఏల మండల అధ్యక్ష కార్యదర్శి అనురాధ, ఎస్.రమేష్, రమాదేవి, ఉమా, తదితరులు పాల్గొన్నారు.

ఫామ్ హౌస్ సీఎంను కొద్ది రోజుల్లోనే ఇంటికి పంపుతాం

- ప్రజల సమస్యలు పట్టించుకోని కేసీఆర్
- వీవోఏల నిరసనలకు మద్దతు

తెలిపిన ఎమ్మెల్యే పొదెం



నవతెలంగాణ-పినపాక

ఫామ్ హౌస్ సీఎంను కొద్ది నెలల్లోనే ఇంటికి పంపడం ఖాయమని భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య అన్నారు. సోమవారం కాంగ్రెస్ మండల అధ్యక్షులు రామనాథం ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఐకెపీ వీవోఏలు సమస్యలను పరిష్కరించాలని 29వ రోజులుగా చేపడుతున్న నిరసన సమ్మెకు జిల్లా అధ్యక్షులు, భద్రాచలం శాసన సభ్యులు పొదెం వీరయ్య మద్దతు తెలిపారు. సంఘీభావంగా దీక్షలో వారితో పాటు కూర్చున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వంలో తక్కువ వేతనంతో పనిచేస్తున్న వీవోఏలను సెర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించి, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం, నెలకు రూ.26వేలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఐకెపి వీవోఏలకు ఉద్యోగ భద్రత కల్పించి, రూ.10 లక్షల సాధారణ భీమా, ఆరోగ్య భీమా సౌకర్యం కల్పించాలన్నారు. ప్రజల సమస్యలను తెలియజేయడానికి ప్రగతి భవన్ వద్దకు వెళితే ముఖ్యమంత్రి కేసీఆర్ అందుబాటులో ఉండకుండా ఫాంహౌస్‌లో పండుకుంటున్నారన్నారు. ఐకేపీ వీవోఏ లకు ఎల్లప్పుడూ కాంగ్రెస్ పార్టీ తరుపున అండగా ఉంటానని హామీ ఇచ్చారు. 2024లో తెలంగాణలో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి, సీఎల్పీ నాయకులు బట్టి విక్రమార్కల నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందనీ ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే వివోఏల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు నల్లపు దుర్గ ప్రసాద్, జిల్లా మహిళా అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు మహిమూద్ ఖాన్, ఎల్డిఎం అర్సి పినపాక నియోజకవర్గ కోఆర్డినేటర్ మోత్కూరి ధర్మారావు, పినపాక నియోజకవర్గ కోఆర్డినేటర్ కాటిబోయిన నాగేశ్వరరావు, నియోజకవర్గ నాయకు రాలు శ్రీవాణి, యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఆనంద్, పినపాక నియోజకవర్గ కాంగ్రెస్ మండల అధ్యక్షులు, మహిళలు, అనుబంధ సంఘాలు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

నేడు జాతీయ డెంగీ దినోత్సవం

- ప్రజా చైతన్యంతోనే తగ్గుతున్న కేసులు



నవతెలంగాణ-కొత్తగూడెం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా జాతీయ డెంగీ దినోత్సవం సందర్భంగా పలు కార్యక్రమాలు నిర్వహించేందుకు ఆఖ అన్ని ఏర్పాట్లు చేసింది. మంగళవారం జిల్లాలోని అన్ని ప్రాథమికఆరోగ్య కేంద్రాలలో ర్యాలీలా ద్వారా, సమావేశాల ద్వారా జిల్లా ప్రజలకు అవగాహనా కల్పించడం జరుగుతుంది. గత సంత్సరాలలో పెద్ద ఎత్తున నిర్వహించిన ప్రచారం, ప్రజల్లో చైతన్యం కల్పించిన నేపద్యంలో డెంగ్యూ కేసులు తగ్గినట్లు తెలుస్తుంది. ముందస్తు ప్రణాళికతో వైద్యశాక నిర్వహించిన కార్యక్రమం ఫలితాలు చూపాయని చెప్పవచ్చు. ముఖ్యంగా గత సంవత్సరం వచ్చిన డెంగీ కేసులతో పోల్చితే ప్రతి సంత్సరం తగ్గుతున్నాయని వైద్యశాఖ వెల్లడిస్తుంది. 2021లో 413, 2022లో 351, ప్రస్తుతం ఈ ఏడాది ఇప్పటి వరకు కేవలం 89 డెంగీ కేసులు మాత్రమే నమోదు అయినట్లు అధికారులు తెలిపారు. డెంగీ నిర్ధారణ కోసం జిల్లాలో అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుండి జిల్లా డైగ్నోసిస్ కొత్తగూడెంలోని టి-హబ్ కేంద్రానికి ప్రత్యేక వాహనాలలో రక్త నమూనాలను తీసుకొని రావడం జరుగుతుంది. ఒక ప్రత్యేక పద్ధతిలో నమూనాలను మచ్ఎలిషియా పద్ధతి పరీక్షించి డెంగీ ఉన్నదా..? లేదా...? అని నిర్ధారించడం జరుగుతుంది. జిల్లా వ్యాప్తంగా 7 సబ్ యూనిట్లుగా విభజించి ప్రణాళిక ప్రకారం జిల్లా కలెక్టర్, భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు ఆఫీసర్, జిల్లా వైద్య అండ్ ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జేవిఎల్.శిరీష సలహా సూచనలతో జిల్లాలోని అందరు పనిచేస్తున్నారని ఆశాఖ అధికారులు స్పష్టం చేస్తున్నారు. ఈ విద్దంగా చెయ్యడం వలన ఆరోగ్యశాఖలో డెంగీగా నిర్ధారణ అయినా ఒక్క కేసు కూడా చనిపోలేదని తెలుస్తుంది. ప్రజలందరూ తగిన అవగాహనతో ఆరోగ్య శాఖకు సహకరిస్తూ, డెంగీ లక్షణాలు ఉంటే ప్రభుత్వ ఆసుపత్రులను ఉపయోగించాలని జిల్లా సహాయ మలేరియా అధికారి డాక్టర్ గొంది వెంకటేశ్వర్లు కోరుతున్నారు.

దేవస్థానంకు ట్రాలీ ఆటో విరాళం

నవతెలంగాణ-భద్రాచలం

భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంకు పట్టణ హెచ్.పి గ్యాస్ నిర్వాహకులు డి.జానకిరామ్ విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి రమాదేవి, ఏఈఓ శ్రవణ్ కుమార్, సూపర్డెంట్ రామకృష్ణ ఆలయ ఉద్యోగులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కండక్టర్ కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-భద్రాచలం

భద్రాచలం ఆర్టీసీ డిపోలో కండక్టరుగా పనిచేస్తున్న కే.నాగరాజు గతేడాది ఎఔతి చెందారు. కాగా డిపోలో కండక్టర్లు సోమవారం ఆ బాధిత కుటుంబానికి రూ.15 వేలు ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ సహాయాన్ని డిపో మేనేజర్ రామారావు చేతులమీదుగా నాగరాజు కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ కండక్టర్లు అందరూ కలిసి తోటి కండక్టర్ కుటుంబానికి ఆర్థిక చేయూత ఇవ్వడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ నరసింహారావు, ఆర్టీసీ సీఐ గౌతమి, ఓపీఆర్ఎస్ వీర వెంకన్న, ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.

www.praja.khammam@gmail.com
అనుదినం..జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
భద్రాద్రి కొత్తగూడెం
మంగళవారం 16, మే 2023
11

డార్విన్ పరిణామ క్రమ సిద్ధాంతాన్ని వెంటనే పాఠ్యాంశాలలో చేర్చాలి

• తాండ్ర వెంకటేశ్వరరావు

నవతెలంగాణ-కొత్తగూడెం

పాఠ్యపుస్తకాల్లో ఎన్‌సీఆర్టీ తొలగించిన డార్విన్ పరిణామ క్రమ సిద్ధాంతాన్ని తిరిగి పాఠ్యాంశాలలో చేర్చాలని పలువురు నాయకులు డిమాండ్ చేశారు. ప్రజా సంఘాల నాయకులు తాండ్ర వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కొత్తగూడెం సింగరేణి ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆఫీసులో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ జీవం పుట్టుకకు మునగడలో మార్పుకు ఏక కణ జీవిగాప్రారంభమైన జీవం పుట్టుక అనేక పరిణామాలు చెంది జలచరాలుగా తర్వాత క్రమంలో ఉదయచరాలుగా, తరువాత క్షీరదాలుగా మార్పు చెందిందన్నారు. మానవ రూపం రావడానికి కొన్ని వేల సంవత్సరాలు గడిచిందని, శాస్త్రీయ ఆధారాన్ని ముందు తరాలకు అందకుండా శాస్త్రీయ దుఃఖదాన్ని దూరం చేయడం దురదృష్టకరమన్నారు. ఈ కార్యక్రమంలో కేటీపీఎస్ జెన్కో బీఎంఎస్ అధ్యక్షులు గొర్రె వేణుగోపాల్, గిరిజన సంఘ నాయకులు బిక్కులాలు, దండోరా రాష్ట్ర నాయకులు కూసపాటి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు ఆంతోటిపాల్, బిసి సంఘ నాయకులు మునలయ్య, ప్రముఖ హేతువాది చారువాక, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు గొర్రె బాబురావు తదితరులు పాల్గొన్నారు.

అర్హత కలిగిన గిరిజన రైతులకు హక్కులు కల్పించాలి

నవతెలంగాణ-దుమ్ముగూడెం

మండలంలో అర్హత కలిగి ఉన్న గిరిజన రైతులకు వెంటనే పట్టాపాసు పుస్తకాలు అందజేయాలని కోరుతూ సోమవారం ఏఎస్పి డివిజన్ అధ్యక్షులు సోంది మల్లూరు, పర్ణశాల సర్పంచ్ తెల్లం వరలక్ష్మీలు తహశీల్దార్ గంటా ప్రతాప్‌కు వినతి పత్రం అందజేశారు. ఒకే కుటుంబానికి చెందిన కొంత మంది గిరిజన రైతులు పట్టా పాసు పుస్తకాల విషయంలో ఇబ్బందులు పడుతున్నారని వారు తహశీల్దార్ దృష్టికి తీసుకు వెళ్లారు. సీతమ్మ సాగర్ ప్రాజెక్టు కరకట్టల నిర్మాణం పేరుతో రెండవ విడత సర్వే పనులు చేపడుతున్నారని అర్హులైన వారి పరిహారం అదేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

కమిషన్ మెంబర్‌కి ఆదివాసీ సంఘాల వినతి

నవతెలంగాణ-ములకలపల్లి



జిల్లా ఏజెన్సీ ఏరియా ప్రాంత సమస్యలపై ముఖ్యంగా పాల్వంచ, ములకలపల్లి, భద్రాచలానికి సంబంధించినటువంటి వివిధ రకాల భూ సమస్యలు, పోడు భూములపై ఆదివాసులకు జరుగుతున్న అన్యాయాలను సోమవారం ఖమ్మానికి వచ్చినటువంటి జాతీయ ఎస్టీ కమిషన్కు ఆదివాసి సంఘాల నాయకులు కమిషన్ వారి దృష్టికి అనేక రకాల సమస్యలను తీసుకువెళ్లి సత్వరమే ఏజెన్సీ ప్రాంత సమస్యలను పరిష్కరించాలని పాల్వంచలో ఉన్న సర్వే నంబరు 1 నుండి 999 మొత్తం విస్తీర్ణం 15525 ఎకరాలు వరకు భూములు అన్యాక్రాంతం అయ్యాయని, అలానే సీతారాంపురం గ్రామ పంచాయతీలో పూసుగూడెం రెవెన్యూ లో సర్వే నంబర్ 241లో 3425.36 గంటల భూమి, 229లలో 5.18 గుంటలలో ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం అయినది అని, ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకొని జీవనం సాగిస్తున్న ఆదివాసులకు ఇంటి స్థలాలను ఇవ్వాలనిచ కనీసం పీసా గ్రామ సభ ఏర్పాటు కొరకు నోటీసులు అధికారులకు ఇచ్చినా గ్రామ సభకు హాజరు కాలేదని, అలాగే ములకలపల్లిలో సర్వే నెం.416, జగన్నదపురం రెవిన్యూలో సర్వే నెం.626 పూర్తిగా అన్య క్రాంతమైనదని పూర్తిగా గ్రామ సభ, ఏజెన్సీ ప్రాంత చట్టాలను అధికారులు అమలు చెయ్యటంలేదన్నారు. అన్నపురెడ్డిపల్లి మండలం పెంట్లం గ్రామ పంచాయతీలో నామవరం, కంపగుడెం గ్రామాల్లో సుమారు 70 మంది ఆదివాసులు 2005 పుర్వేమే పోడు వ్యవసాయం చేస్తున్నారని, వారిపై అనేక అక్రమ కేసులు నమోదు చేస్తూ గ్రామ సభ తీర్మానాలు, హై కోర్టు ద్వారా మార్గదర్శకాలు వచ్చినా ఇంకా పోడు పట్టాలు ఇవ్వటం లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ తెగల సమన్వయకర్త సోయం కన్నారాజు, ఆదిమ ఆదివాసీ తెగల రాష్ట్ర నాయకులు సోయం సత్యనారాయణ, సోయం బాబురావు, ఊకె ముక్తేశ్వరరావు, బాడిశ బిక్షం, శ్రీను, పూసమ్ సుధీర్ పాల్గొన్నారు.

ఐకేపీ కార్యాలయం ఎదుట గ్రామ దీపికల ధర్నా

నవతెలంగాణ-భద్రాచలం రూరల్

ఐకేపీ వీఓఏలు 29వ రోజు నిరవధిక సమ్మెను భద్రాచలం మండల మహిళా సమాఖ్య వెలుగు ఆఫీస్ ముందు సమ్మెను ప్రారంభించారు. సీఐటీయూ జిల్లా నాయకులు బ్రహ్మాచారి, మండలం సీఐటీయూ నాయకులు నాగరాజు ప్రారంభించి, మాట్లాడారు. వీఓఏల సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకుండా మొండి వైఖరి చూపడం సరికాదన్నారు. కనీసం వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కలిగించాలని, ఐడీ కార్డులు ఇవ్వాలని, గ్రేడింగ్‌తో సంబంధం లేకుండా వీవోఏ వేతనాలు వ్యక్తిగత ఖాతాలోనే వేయాలని తదితర సమస్యలను నెరవేర్చాలన్నారు.

బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్‌ను వెంటనే అరెస్టు చేయాలి

• ఐఎఫ్టీయూ, ఏఐకేఎంఎస్, పీఓడబ్ల్యు ఆధ్వర్యంలో ప్లకార్డులతో నిరసన

నవతెలంగాణ-ఇల్లందు

మహిళా మల్ల యోధులపై లైంగిక వేధింపులకు పాల్పడిన బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్‌ను వెంటనే అరెస్టు చేయాలని, భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్టియు) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు తోడేటి నాగేశ్వరరావు, కొక్కు సారంగపాణి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహిళా మల్ల యోధులపై లైంగిక వేధింపులకు నిరసనగా ఐఎఫ్టియు జాతీయ కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు సోమవారం ఇల్లెందు మండలం రొంపేడులో ఐఎఫ్టియు, ఏఐకేఎంఎస్, పీఓడబ్ల్యు ఆధ్వర్యంలో ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశాన్ని భారతమాతగా పోల్చుతూ ఉపన్యాసాలు ఇచ్చే బిజెపి పార్టీకి భారత మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ మండల నాయకులు ఎల్.చిన్నస్వామి, పూసం వీరస్వామి, ఇరుప బద్రమ్మ, ఏపే మల్లేశ్వరి, జోగా రాంబాబు, నాగమణి, కుమారి, భద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

వీఓఏల పట్ల అనుచిత వ్యాఖ్యలు మానుకోవాలి

• సీఐటీయూ జిల్లా నాయకులు అబ్దుల్ నబీ

నవతెలంగాణ-ఇల్లందు



చీఫ్ విప్ రేగా కాంతా రావు వీఓఏల సమస్యలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి వీరి సమస్యలు పరిష్కారం చూపకుండా వీఓఏల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని సీఐటీయూ జిల్లా నాయకులు అబ్దుల్ నబి, తాళ్లూరి కృష్ణ అన్నారు. 29వ రోజు సోమవారం ఐకేపి ఆఫీసు ముందు నిరాహార దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. సమస్యలు పరిష్కారం కోసం కృషి చేయాలని మంత్రులు, ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు ఎంపీలకు, రాష్ట్ర అధికారులు, కలెక్టర్‌లకు విజ్ఞప్తి చేశారు. అయినా సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ స్పందించి సమస్యలు పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు, సంఘం అధ్యక్షురాలు నవ్య అధ్యక్షతన జరిగిన సభలో ప్రమీల పాపారావు, మోతిలాల్, వసంతరావు, సురేష్, రమేష్, ప్రతాప్, సుల్తానా, లీలావతి, బేబీ, రమ, వెంకట లక్ష్మీ, వసంత, మంగ లత, నిర్మల, కోటమ్మ, ధనలక్ష్మి, మనోరమ, తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులను ప్రోత్సహించడంలో ప్రభుత్వం ముందంజ

క్రీడలు మానసిక ఉల్లాసాన్నిస్తాయి

• సీఎం కప్ క్రీడలను ప్రారంభించిన విప్ రేగా

నవతెలంగాణ-మణుగూరు



ప్రభుత్వం క్రీడాకారులను ప్రోత్సహించడంలో ముందంజలో ఉంటుందని, క్రీడలు మానసిక ఉల్లాసాన్నిస్తాయని, విప్, ఎమ్మెల్యే రేగా కాంతారావు అన్నారు. మణుగూరు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సీఎం కప్ క్రీడలను రేగా ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. తొలిత క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 15 ఏళ్ల నుంచి 36 ఏళ్ల వయసు ఉన్న యువతీ, యువకులు సీఎం కప్ పోటీలో పాల్గొనేందుకు అర్హులని ఆయన పేర్కొన్నారు. నేటి నుండి 17వ తేదీ వరకు మండల స్థాయిలో క్రీడాలు జరుగుతాయని ఆయన అన్నారు. జిల్లా స్థాయిలో గెలుపొందిన జట్లు రాష్ట్రస్థాయిలో నిర్వహించే పోటీలలో పాల్గొంటారని ఆయన తెలిపారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో దూసుకుపోతుంది అన్నారు. అన్ని రకాల క్రీడలను అనుకూలంగా పనిచేసే క్రీడలకు క్రీడా రంగానికి కూడా ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. క్రీడాకారులు మంచిగా ఆడి జాతీయ స్థాయిలో విజయం సాధించడానికి దేశానికి మన తెలంగాణ రాష్ట్రానికి సీఎం కేసీఆర్‌కి మంచి పేరు తేవాలని కోరారు.

నాకు క్రీడలు అంటే ఇష్టం అని క్రీడలకు క్రీడాకారులకు నా వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు. ప్రతి గ్రామంలో క్రీడా ప్రాంగణం ఏర్పాటుకు తెలంగాణ ప్రభుత్వం కృషి చేసింది అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులకు సదుపాయాలు కల్పించి వారి నైపుణ్య ప్రదర్శించే అవకాశం కల్పించింతదన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నాగరాజు, జడ్పీటీసీ నరసింహారావు, ఐచ్చల భారతి, గుడిపూడి కోటేశ్వరరావు, కోఆప్షన్ సభ్యులు జావిద్ భాష, తదితరులు పాల్గొన్నారు.

గాయాలైన బీఆర్ఎస్ పార్టీ నాయకుని పరామర్శించిన ఎమ్మెల్యే హరిప్రియ

నవతెలంగాణ-టేకులపల్లి



టేకులపల్లి మండలం సులానగర్ గ్రామపంచాయతీకి చెందిన బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు కుమ్మరి గురవయ్య గత కొన్ని రోజుల క్రితం ద్విచక్ర వాహనం అదుపుతప్పి కింద పడి గాయాలైన విషయం తెలుసుకున్న ఇల్లందు శాసనసభ్యురాలు బానోత్ హరిప్రియ నాయక్ వారి స్వగృహానికి వెళ్లి పరామర్శించి వివరాలు సోమవారం తెలుసుకున్నారు. దురదృష్టవశాత్తు జరిగిన సంఘటన పై వారి నుండి పూర్తి సమాచారం తెలుసుకుని విచారం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బొమ్మెర్ల వరప్రసాద్, స్థానిక ఉప సర్పంచ్ ఉండేటి బసవయ్య, నాయకులు బానోత్ కిషన్ నాయక్, చీమల సత్యనారాయణ, బర్మావత్ శివకృష్ణ, బానోత్ రవి, కృష్ణ, కుమ్మరి కిరణ్, కొట్టే సురేష్, గ్యార పృధ్వి, తదితరులు ఉన్నారు.

బెస్ట్ అవైలబుల్ స్కూల్లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

• ఐటీడీఏ పీవో

నవతెలంగాణ-భద్రాచలం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గల (3) బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ నందు 2023-24 విద్యా సంవత్సరంనకు గాను ఇంగ్లీష్ మీడియంలో మూడవ, ఐదవ, ఎనిమిదో తరగతిలో బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ నందు గిరిజన సంక్షేమ శాఖ ద్వారా లాటరీ పద్ధతిలో భర్తీ చేయుటకు గాను అర్హత గల గిరిజన విద్యార్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి గౌతమ్ పోట్రూ ఒక ప్రకటనలో తెలిపారు. మూడవ తరగతిలో 57 సీట్లు, ఐదవ తరగతిలో 29 సీట్లు, 8వ తరగతిలో 29 సీట్లు మొత్తం 115 సీట్లు కలవని ఆయన అన్నారు. దరఖాస్తులు చేసుకునే గిరిజన విద్యార్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయము రూ.1,50,000, గ్రామీణ ప్రాంతం వారికి రూ.2,00,000 పట్టణ ప్రాంతం వారు అర్హులని ఆయన అన్నారు. దరఖాస్తు చేయువారు సంబంధిత మండల తహసీల్దారు వారి నుంచి, మీసేవ ద్వారా జారీ చేయబడిన కులము, ఆదాయము, నివాసము, జనన ధ్రువీకరణ పత్రము, స్టడీ సర్టిఫికెట్ (బోనఫైడ్) సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల నుంచి జారీ చేయబడినవి జతపరిచి, 02 జూన్ 23 సాయంత్రం 5.00 గంటల లోపు ఉపసంచాలకులు, గిరిజన సంక్షేమ శాఖ, ఐటీడీఏ భద్రాచలం వారి కార్యాలయం నందు దరఖాస్తు నమూనాలో సమర్పించాలని, దరఖాస్తులు చేసుకున్న గిరిజన విద్యార్థులకు 7 జూన్ 23న లాటరీ నిర్వహించబడునని, లాటరీలో ఎంపిక కాబడిన వారికి 15 జూన్ 23 నాడు కౌన్సిలింగ్ నిర్వహించబడునని, పూర్తి వివరములకు ఉపసంచాలకులు, గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయం, ఐటీడీఏ భద్రాచలం నందు సంప్రదించగలరని ఆయన తెలిపారు.

పర్యావరణహిత జీవనశైలి పై అవగాహన

ఏరియా జనరల్ మేనేజర్ జక్కం రమేష్

నవతెలంగాణ-కొత్తగూడెం

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ జీవన విధానాన్ని మార్చుకోవాలని సింగరేణి కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ జక్కం రమేష్ అన్నారు. రీజినల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల ఇంచార్జ్ భూక్యా రవీందర్ సూచనల మేరకు సోమవారం కొత్తగూడెం ఏరియాలోని జీఎం ఆఫీస్‌లో టిబిజికేఎస్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్‌తో కలిసి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. సింగరేణి ప్రాంతంలో ఒకప్పటితో పోలిస్తే ఇప్పుడు ఎంతగానో మారి ఉన్నాయని పెరుగుతున్న కాలుష్యాన్ని నివారించేందుకు మన నిత్య జీవితంలోని అలవాట్లను మార్చుకోవాలని సూచించారు. ఇళ్ళ నుండి బయటకు వెళ్లేటప్పుడు విద్యుత్ దీపాలను ఆర్పివేయాలని, ట్రాఫిక్ సిగ్నల్ వద్ద గ్రీన్ లైటు వెలిగే వరకు వాహన ఇంజన్ నిలిపివేయాలని, పబ్లిక్ ట్రాన్స్ పోర్ట్ వాడడం కొద్దికొద్ది దూరాలకు సైకిల్ వాడటం లాంటివి చేయలని కార్మికులకు, ఉద్యోగులకు, అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా ఎస్ఓటు జి.ఎం జీవి. కోటిరెడ్డి, ఏజిఎం (పర్సనల్) పి.సామ్యూల్ సుధాకర్, ఏరియా ఎన్విరాన్మెంట్ మేనేజర్ టి.సత్యనారాయణ, క్వాలిటీ మేనేజర్ మదనమోహన్, పర్చేస్ ఆఫీసర్ బి.మాధవ్, పర్సనల్ మేనేజర్ డి.కిరణ్ బాబు, సీనియర్ పిఓ జి.సుధాకర్, జిఎం.ఆఫీస్ వివిధ శాఖల ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నూతన జీఎం (సివిల్)గా టి.సూర్యనారాయణ

నవతెలంగాణ-మణుగూరు



జీఎం (సివిల్)గా బాధ్యతలు స్వీకరించిన టి.సూర్యనారాయణకు మంగళవారం ఘన స్వాగతం లభించింది. మణుగూరు ఏరియా పర్యటనలో భాగంగా ముందుగా కసిహెచ్ పి, పికెఓసి-11 ఎక్స్ టెన్షన్ ఏరియాలో నూతనంగా నిర్మిస్తున్న సైట్ ఆఫీస్ భవనాలను, బేస్ వర్క్ షాప్ భవనాలను తనిఖీ చేశారు. అనంతరం సివిల్ డిపార్ట్మెంట్ స్టాఫ్, సివిల్ కాంట్రాక్టర్లను ఉద్దేశించి మాట్లాడుతూ ఆయిన పేర్కొన్న భవనాలను షెడ్యూల్ ప్రకారం త్వరితగిన పూర్తి చేసి బొగ్గు ఉత్పత్తి చేసేందుకు దోహదపడాలని ఆదేశించారు. సింగరేణి కాలరీస్ సివిల్ జనరల్ మేనేజర్ (కార్పొరేట్)గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన టి.సూర్యనారాయణ మొట్ట మొదటి సారిగా మణుగూరు పర్యటనకు విచ్చేసిన సందర్భాన్ని పురస్కరించుకొని జీఎం ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ కలిశారు. ఈ సందర్భంగా దుర్గం రామచందర్ సివిల్ జనరల్ మేనేజర్(కార్పొరేట్)గా నూతనంగా బాధ్యతలు స్వీకరించినందుకు గాను టి.సూర్యనారాయణకి అభినందనలు తెలియజేస్తూ వారిని ఆత్మీయ సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో డి.లలిత్ కుమార్ ఏజిఎం(సివిల్), వెంకటేశ్వర్లు ఏరియా ఇంజినీర్, 9 ఏం సర్వే రెడ్డి, డిజిఎం (పర్సనల్), ఎస్.రమేశ్ డిజిఎం (ఐఈడి), కే.వెంకట్ రావు, శ్రీనివాస్ మూర్తి డిజిఎం(క్వాలిటీ), వెంగళ రావు డిజిఎం (ఫీనాన్స్), అనురాధ ఎంవిటిసి మేనేజర్, నాగేశ్వర రావు ఎస్ఈ ఓసి స్టోర్స్, కిశోర్ కుమార్ డివై.ఎస్ఈ రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం కప్ క్రీడలు ప్రారంభం

నవతెలంగాణ-టేకులపల్లి



మండల కేంద్రమైన టేకులపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో సీఎం కప్ టోర్నమెంట్‌ను సోమవారం ఎంపీపీ భూక్య రాధా ప్రారంభించారు. ఆమె మాట్లాడారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక ఆరోగ్యానికి దోహదపడతాయని తెలిపారు. యువత చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని అందుకు తల్లిదండ్రులు కూడా వారిని ప్రోత్సహించాలని సూచించారు. యువత సీఎం కప్ టోర్నమెంట్‌ను సద్వినియోగం చేసుకొని తమలో ఉన్న ప్రతిభను కనబరచాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో వీర రాజు, తహసీల్దార్ వీరభద్రం, ఎంపీఓ గాంధీ, ఎంఈఓ రాంసింగ్, పీఈటీలు పంచాయతీ కార్యదర్శులు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

చంద్రుగొండ క్రీడలతో శారీరిక మానసిక ఉల్లాసం కలుగుతుందని ఎంపీపీ బానోత్ పార్వతి అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో జరిగిన సీఎం కప్ క్రీడలు పోటీలను ఆమె లాంఛనంగా ప్రారంభించారు. క్రీడాకారులను ఉద్దేశించి ప్రసంగిస్తూ యువతకు క్రీడల ద్వారా ఉపాధిని సైతం పొందవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ లంక విజయలక్ష్మి, సర్పంచ్ బాలాజీ, ఎంపీడీవో రేవతి, తహసీల్దార్ వరుస రవికుమార్, ఎంఈఓ సత్యనారాయణ, మండల పంచాయతీ అధికారి తులసి రామ్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అశ్వారావుపేట మంగళవారం నుండి నిర్వహించనున్న సీఎం కేసీఆర్ కప్ ట్రోఫీ ఆటల పోటీలకు అన్ని ఏర్పాట్ల పూర్తి అయ్యాయని ఎంపీడీఓ శ్రీనివాసరావు సోమవారం తెలిపారు. స్థానిక వ్యవసాయ కళాశాల క్రీడా మైదానంలో ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. మంచి నీటి సౌకర్యం, ప్రథమ చికిత్స విభాగాలను ఏర్పాటు చేసామని అన్నారు. ఆయన వెంట ఎంఈఓ క్రిష్ణయ్య, ఎంపీఈఓ సీతారామ రాజు, పేరాయిగూడెం కార్యదర్శి శ్రీరామ మూర్తి ఉన్నారు.

దుమ్ముగూడెం మండలంలోని ఆర్లగూడెం గిరిజన బాలుర వసతి గృహంలో సీఎం కప్ క్రీడలను ఎంపీపీ రేసు లక్ష్మీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించాలని ప్రభుత్వం మండల స్థాయిలో సీఎం కప్ క్రీడలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ గంటా ప్రతాప్, ఎంపిడిఓ ముత్యాలరావు, ఆర్లగూడెం జిపి సర్పంచ్, ఉపసర్పంచ్ కొర్సా సునీత, నర్సింహారావు, పంచాయితీ కార్యదర్శి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

నవతెలంగాణ-లక్ష్మీదేవి పల్లి

లక్ష్మీదేవిపల్లి మండలంలో హేమ చంద్రాపురం గ్రామంలో ఓ ఇంట్లో అక్రమంగా నిలువ ఉంచిన 36 క్వింటాల రేషన్ బియ్యాన్ని విశ్వసనీయ సమాచారం మేరకు దాడి చేసి పట్టుకొని లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ ఘటనపై విచారణ చేసి కేసు నమోదు చేస్తామని లక్ష్మీదేవిపల్లి ఎస్ఐ ప్రవీణ్ తెలిపారు.

పెట్రోల్ బంక్ ఎదుట డ్రైవర్‌ల ధర్నా

ఆళ్ళపల్లి(గుండాల)

గుండాల మండల కేంద్రంలోని పెట్రోలు బంక్ ఎదుట సోమవారం స్థానిక ఆటో డ్రైవర్‌లు నిరసన వ్యక్తం చేసి, ధర్నా నిర్వహించారు. గత నెల రోజులుగా మండల కేంద్రంలో ఐటీడీఏ వారి ఆధ్వర్యంలో నడుస్తున్న పెట్రోల్ బంక్‌లో పెట్రోలు, డీజిల్ లేక రైతులు, వాహనాలు నడుపుకుంటూ జీవనం సాగిస్తున్న యజమానులు, డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో సంబంధిత అధికారులకు, ప్రజా ప్రతినిధులకు చెప్పినా సమస్య పరిష్కారం కాలేదని డ్రైవర్లు, వాహనాల యజమానులు మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించి, ఇక నుంచైనా పెట్రోలు డీజిల్ కొరత లేకుండా చూడాలని నినాదాలు చేసి, వినతి పత్రం ద్వారా విజ్ఞప్తి చేశారు.



ఇది యువ సంబురం

సిఎం కప్ మండల స్థాయి పోటీల ప్రారంభోత్సవంలో శాట్స్ చైర్మెన్ ఆంజనేయ గౌడ్

- రాష్ట్ర వ్యాప్తంగా సిఎం కప్ పోటీలు ఆరంభం
- ఐదు క్రీడాంశాల్లో పోటీలు షురూ



నవతెలంగాణ-హైదరాబాద్ :
' ఇది యువ సంబురం. గుడి, బడి మాదిరిగానే మైదానాలనూ గౌరవించాలి. యువత ఐక్యత, ఆరోగ్య తెలంగాణకు క్రీడలే కీలకమని' రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మెన్ డాక్టర్ ఈడిగ ఆంజనేయ గౌడ్ అన్నారు. సిఎం కప్ 2023 మండల స్థాయి పోటీల ఆరంభోత్సవంలో శాట్స్ చైర్మెన్ పాల్గొన్నారు. అబ్దుల్లాపూర్‌మెట్‌లో జరిగిన మండల స్థాయి పోటీలకు ముఖ్య అతిథిగా హాజరైన శాట్స్ చైర్మెన్ సిఎం కప్ టోర్నీని అధికారికంగా ప్రారంభించారు. మండల ప్రజాప్రతినిధులు, స్థానిక అధికారులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసిన ఆంజనేయ గౌడ్ పోటీల ఆరంభం సందర్భంగా వాలీబాల్ ఆడి అలరించారు. కబడ్డీ పోటీలను ఆరంభించి ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి పోటీలను తిలకించారు. మండల స్థాయిలో సిఎం కప్ పోటీలు సోమ, మంగళ, బుధ వారాల్లో జరుగుతాయి. మండల స్థాయి పోటీల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులను జిల్లా స్థాయి సిఎం కప్ పోటీలకు ఎంపిక చేయనున్నారు.

క్రీడలకు పెద్దపీట : సిఎం కప్ 2023 మండల స్థాయి పోటీలను ఆరంభించిన శాట్స్ చైర్మెన్ ఆంజనేయగౌడ్ ఈ సందర్భంగా మాట్లాడారు. ' తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తుంది. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి గ్రామంలో క్రీడా ప్రాంగణాల ఏర్పాటుతో క్రీడలకు పెద్దపీట వేసింది. క్రీడాకారులకు ఉద్యోగాల్లో రెండు శాతం, ప్రొఫెషనల్ కోర్సుల ప్రవేశాల్లో 0.5 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తుంది. యువత ఐక్యత, ఆరోగ్య తెలంగాణకు క్రీడలే కీలకం. 615 మండలాల్లో సిఎం కప్ పోటీలతో రాష్ట్ర వ్యాప్తంగా క్రీడా స్ఫూర్తి వెల్లివిరిసింది. ఇది తెలంగాణ యువ సంబురం. ఇక నుంచి ప్రతి ఏడాది సిఎం కప్ పోటీలు నిర్వహిస్తాం. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు శాట్స్ అకాడమీల్లో శిక్షణ ఏర్పాటు చేస్తామని' ఆంజనేయ గౌడ్ తెలిపారు.

పండుగలా పోటీలు : చీఫ్ మినిస్టర్ కప్ 2023 పోటీలు రాష్ట్ర వ్యాప్తంగా పండుగ వాతావరణంలో మొదలయ్యాయి. 615 మండల కేంద్రాల్లో ఐదు క్రీడాంశాల్లో పోటీలు షురూ చేశారు. గజ్వేల్‌లో జరిగిన పోటీల ఆరంభోత్సవంలో ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మెన్ వంటేరు ప్రతాపరెడ్డి, మున్సిపల్ చైర్మెన్ రాజమౌళి గుప్త తదితరులు పాల్గొన్నారు. మేడ్చల్‌లో జరిగిన పోటీలను రాష్ట్ర కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి ప్రారంభించారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, క్రీడాభిమానులు మండల స్థాయి పోటీల ఆరంభ కార్యక్రమంలో విశేష సంఖ్యలో పాల్గొన్నారు.

పకడ్బందిగా ఏర్పాట్లు! : ఇక రాష్ట్ర స్థాయిలో నిర్వహించే సిఎం కప్ పోటీలకు ఏర్పాట్లు పకడ్బందిగా సాగుతున్నాయి. నాలుగు రోజుల పాటు సాగే క్రీడా సంబురంలో 33 జిల్లాల నుంచి సుమారు 10,000 మంది క్రీడాకారులు రాజధానికి రానున్నారు. క్రీడాకారులు, కోచ్‌లు, అధికారులకు వసతి, బస, భోజన ఏర్పాట్లు సహా రాష్ట్ర క్రీడల నిర్వహణకు ఇప్పటికే రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ (శాట్స్) 14 సబ్ కమిటీలను ఏర్పాటు చేసింది. పోటీలు నిర్వహించే స్టేడియాలు, క్రీడాకారులు బస చేసే హోటళ్లలపై శాట్స్ వీసీ అండ్ ఎండీ సందీప్ కుమార్ సుల్తానియ సోమవారం తన కార్యాలయంలో సమీక్ష చేశారు. రాష్ట్ర స్థాయి సిఎం కప్ పోటీలకు ఏర్పాట్లు పక్కాగా చేయాలని, ఎటువంటి అడ్డంకులు రాకూడదని ఈ సందర్భంగా శాట్స్ అధికారులను ఆదేశించారు.

ప్రణీత్‌కు రూ.2.5 కోట్లు, నందినికి రూ.50 లక్షలు

చెస్ క్రీడాకారులకు సిఎం కెసిఆర్ భారీ నగదు ప్రోత్సాహకం





నవతెలంగాణ-హైదరాబాద్
పిన్న వయసులోనే చదరంగంలో రాణించి, తెలంగాణ రాష్ట్రం గర్వపడే విజయాలు సాధించిన ఉప్పల ప్రణీత్ (16), వీర్లపల్లి నందిని (19)లకు రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు భారీ నగదు ప్రోత్సాహకం ప్రకటించారు. చెస్‌లో గ్రాండ్‌మాస్టర్ హోదా సాధించిన ఐదో తెలంగాణ క్రీడాకారుడిగా నిలిచిన ఉప్పల ప్రణీత్‌ను సోమవారం డా.బిఆర్ అంబెద్కర్ సచివాలయంలో ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రత్యేకంగా అభినందించారు. ' ప్రణీత్ భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించాలి. ఉన్నత విజయాలు సాధించి భారత దేశానికి, తెలంగాణ రాష్ట్రానికి గొప్ప పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలి. ప్రణీత్‌కు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుంది. ప్రణీత్ రానున్న కాలంలో సూపర్ గ్రాండ్‌మాస్టర్‌గా ఎదిగేందుకు అవసరమైన శిక్షణ, ఇతర ఖర్చుల నిమిత్తం రూ. 2.5 కోట్లను అందిస్తున్నామని' సిఎం కెసిఆర్ తెలిపారు. ప్రణీత్ తల్లిదండ్రులను ఈ సందర్భంగా కెసిఆర్ అభినందించారు.

ఇక అంతర్జాతీయ స్థాయిలో చెస్ క్రీడలో రాణిస్తున్న దళిత క్రీడాకారిణి వీర్లపలి నందినికి సైతం సిఎం కెసిఆర్ నగదు బహుమతి అందించారు. ప్రపంచ చెస్ సమాఖ్య నుంచి ఉమెన్ క్యాండిడేట్ మాస్టర్‌గా గుర్తింపు పొందిన వీర్లపల్లి నందిని భవిష్యత్‌లో ఉన్నత విజయాలు సాధించాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. ప్రణీత్, నందినిలకు నగదు బహుమతి అందించేందుకు అవసరమైన ఏర్పాట్లు చూడాల్సిందిగా కార్యదర్శి భూపాల్‌రెడ్డిని సిఎం కెసిఆర్ ఆదేశించారు.

గిల్ శతక గర్జన

శుభ్‌మన్ సూపర్ షో గుజరాత్ టైటాన్స్ 188/9



నవతెలంగాణ-అహ్మదాబాద్: యువ ఓపెనర్ శుభ్‌మన్ గిల్ (101, 58 బంతుల్లో 13 ఫోర్లు, 1 సిక్స్) శతక విన్యాసంతో చెలరేగాడు. 56 బంతుల్లోనే ఐపీఎల్‌లో తొలి సెంచరీ నమోదు చేసిన శుభ్‌మన్ గిల్ గుజరాత్ టైటాన్స్‌కు భారీ స్కోరు అందించాడు. శుభ్‌మన్ గిల్‌కు తోడుగా సాయి సుదర్శన్ (47, 36 బంతుల్లో 6 ఫోర్లు, 1 సిక్స్) రాణించాడు. గిల్, సుదర్శన్ మినహా టైటాన్స్ శిబిరంలో మరో బ్యాటర్ రెండెంకల స్కోరు సాధించలేదు. అయినా, శుభ్‌మన్ శతక గర్జనతో గుజరాత్ టైటాన్స్ 20 ఓవర్లలో 9 వికెట్లకు 188 పరుగులు చేసింది. సన్‌రైజర్స్ హైదరాబాద్ స్టార్ పేసర్ భువనేశ్వర్ కుమార్ (5/30) ఐదు వికెట్ల ప్రదర్శనతో విజృంభించాడు.

ఇద్దరే అదరగొట్టారు: అహ్మదాబాద్‌లో టాస్ నెగ్గిన సన్‌రైజర్స్ హైదరాబాద్ తొలుత బౌలింగ్ ఎంచుకుంది. ఛేదనలో టైటాన్స్ రికార్డును దృష్టిలో ఉంచుకుని సన్‌రైజర్స్ తొలుత బౌలింగ్ ఎంచుకుంది. హైదరాబాద్ ప్రణాళిక బాగానే సాగుతుందని అనిపించినా.. టైటాన్స్ శిబిరంలో ఇద్దరు బ్యాటర్లు అదరగొట్టారు. ఓపెనర్ వృద్ధిమాన్ సాహా (0)ను తొలి ఓవర్లోనే భువనేశ్వర్ కుమార్ అవుట్ చేశాడు. మరో ఓపెనర్ శుభ్‌మన్ గిల్ (101)తో జతకలిసిన సాయి సుదర్శన్ (47) మూడో వికెట్‌కు 146 పరుగుల భారీ భాగస్వామ్యం నమోదు చేశాడు. తొమ్మిది ఫోర్ల సాయంతో 22 బంతుల్లో అర్థ సెంచరీ సాధించిన శుభ్‌మన్ గిల్.. అదే ఊపులో కెరీర్ తొలి ఐపీఎల్ శతకం కొట్టాడు. అర్థ సెంచరీ ముంగిట సాయి సుదర్శన్ నిష్క్రమణతో.. టైటాన్స్ బ్యాటర్ల వైఫల్యం మొదలైంది. కెప్టెన్ హార్దిక్ పాండ్య (8), డెవిడ్ మిల్లర్ (7), రాహుల్ తెవాటియ (3), రషీద్ ఖాన్ (0), నూర్ అహ్మద్ (0), మహ్మద్ షమి (0) తేలిపోయారు. భువనేశ్వర్ కుమార్ ఐదు వికెట్ల ప్రదర్శనతో చెలరేగాడు. గిల్, సుదర్శన్ మెరుపులతో తొలుత బ్యాటింగ్ చేసిన గుజరాత్ టైటాన్స్ 188 పరుగులు నమోదు చేసింది.

సాఫ్ట్ సిగ్నల్‌కు తెర

జూన్ 1 నుంచి ఐసీసీ కొత్త రూల్స్



దుబాయ్ : అంతర్జాతీయ క్రికెట్ కమిటీ (ఐసీసీ) జూన్ 1, 2023 నుంచి సరికొత్త నిబంధనలు అమలు చేయనుంది. ఇటీవల ప్రపంచ క్రికెట్‌లో దుమారానికి కారణమైన పలు సంఘటనలతో మేల్కొన్న ఐసీసీ క్రికెట్ కమిటీ.. పలు నిబంధనల్లో మార్పులు, చేర్పులకు సిద్ధమైంది. మ్యాచ్‌లో ఫీల్డర్ క్యాచ్ అందుకున్న సమయంలో క్యాచ్‌పై స్పష్టత కోసం ఫీల్డ్ అంపైర్లు సాఫ్ట్ సిగ్నల్ అనంతరమే మూడో అంపైర్‌ను సంప్రదించాలి. టీవీ రిప్లేలో ఫీల్డ్ అంపైర్ల సాఫ్ట్ సిగ్నల్‌ను తిరస్కరించేందుకు థర్డ్ అంపైర్‌కు ఆధారం దొరకపోతే.. అప్పుడు సాఫ్ట్ సిగ్నల్‌నే తుది నిర్ణయంగా పరిగణిస్తున్నారు. ఐసీసీ నూతన నిబంధనలతో ఇది మారనుంది. సాఫ్ట్ సిగ్నల్ (అవుట్, నాటౌట్) నిర్ణయం అవసరం లేకుండానే ఫీల్డ్ అంపైర్లు నేరుగా టీవీ అంపైర్‌కు నివేదిస్తారు. టీవీ అంపైర్ ఈ విషయంలో తుది నిర్ణయం ప్రకటిస్తారు. ఇక ఇటీవల ఐసీసీ టీ20 ప్రపంచకప్‌లో భారత్, పాకిస్థాన్ మ్యాచ్‌లో నో బాల్‌కు విరాట్ కోహ్లి బౌల్డ్ అయ్యాడు. వికెట్లను తగిలిన బంతి బౌండరీకి చేరువగా వెళ్లటంతో కోహ్లి వికెట్ల మధ్య కీలక పరుగులు తీశాడు. దీనిపై అప్పట్లో పెద్ద దుమారమే రేగింది. అప్పట్లో ఐసీసీ ఆ పరుగులను ఎక్స్‌ట్రాలుగా పరిగణించింది. కానీ, కొత్త రూల్స్ ప్రకారం నో బాల్ (ఫ్రీ హిట్)కు బ్యాటర్ బౌల్డ్ అయితే.. ఆ పరుగులు సైతం బ్యాటర్ ఖాతాలోకే వెళ్తాయి. దీనితో పాటు బ్యాటర్లకు చేరువగా ఫీల్డింగ్ చేసున్న ఫీల్డర్లు కచ్చితంగా ప్యాడ్లు, హెల్మెట్ ధరించాలనే నిబంధనను ప్రవేశపెట్టారు. జూన్ 7-11న ది ఓవల్ మైదానంలో జరిగే ఐసీసీ 2023 ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్ కొత్త నిబంధనల ప్రకారం జరుగనుంది. భారత్, ఆస్ట్రేలియా ఐసీసీ ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్లో తలపడనున్న సంగతి తెలిసిందే. సౌరవ్ గంగూలీ సారథ్యంలోని ఐసీసీ మెన్స్ క్రికెట్ కమిటీ నూతన నిబంధనలను రూపొందించగా.. ఐసీసీ ఉమెన్స్ క్రికెట్ కమిటీ అంగీకారం తెలిపింది. ఐసీసీ ఎగ్జిక్యూటివ్ కమిటీ నూతన నిబంధనలకు ఆమోద ముద్ర వేసింది.

ఐపీఎల్‌లో నేడు
లక్నో X ముంబయి
వేదిక : లక్నో సమయం : రా: 7.30
స్టార్‌స్పోర్ట్స్,జియో సినిమాలో ప్రసారం

భారత్ నిష్క్రమణ

- 0-5తో మలేషియా చేతిలో ఓటమి
- సుదీర్మన్ కప్ ఫైనల్స్



సుజోవు (చైనా) : ప్రతిష్టాత్మక సుదీర్మన్ కప్ ఫైనల్స్ నుంచి భారత్ నిష్క్రమించింది. మలేషియా, చైనీస్ తైపీ, ఆస్ట్రేలియాతో కూడిన గ్రూప్-సిలో నిలిచిన టీమ్ ఇండియా.. గ్రూప్ దశలో తొలి రెండు జట్టు మ్యాచుల్లో దారుణ పరాజయాలు చవిచూసింది. పతకంపై ఆశలతో చైనాకు వెళ్లిన టీమ్ ఇండియా ఆరంభ రెండు మ్యాచుల్లో ఓటమితో టోర్నీ నుంచి నిష్క్రమించింది. సోమవారం మలేషియాతో జరిగిన జట్టు మ్యాచ్‌లో భారత్ 0-5తో పరాజయం పాలైంది. మిక్స్‌డ్ డబుల్స్‌లో ధ్రువ్ కపిల, అశ్విని పొన్నప్ప జంట 16-21, 17-21తో పరాజయంతో మొదలెట్టగా.. మెన్స్ సింగిల్స్‌లో కిదాంబి శ్రీకాంత్ 16-21, 11-21తో, మెన్స్ డబుల్స్‌లో సాత్విక్‌సాయిరాజ్, చిరాగ్ శెట్టి 18-21, 19-21, మహిళల డబుల్స్‌లో ట్రెసా జాలి, పుల్లెల గాయత్రి 15-21, 13-21తో పరాజయాలు చవిచూశారు. మహిళల సింగిల్స్‌లో పి.వి సింధు తొలి గేమ్‌ను 21-14తో నెగ్గి గెలుపు ఆశలు రేపినా.. తర్వాతి రెండు గేముల్లో 10-21, 20-22తో నిరాశపరిచింది. 0-5తో వైట్‌వాష్ పరాజయం చవిచూసిన భారత్ గ్రూప్ దశ దాటే అవకాశాలు కోల్పోయింది. తొలుత చైనీస్ తైపీతో జరిగిన మ్యాచ్‌లో భారత్ 1-4తో ఓడిన సంగతి తెలిసిందే. ఆస్ట్రేలియా, భారత్ మ్యాచ్ ఇంకా జరుగలేదు. ఆస్ట్రేలియాపై భారత్ 5-0తో నెగ్గినా.. గ్రూప్-సి నుంచి ముందుకు వెళ్లే పరిస్థితులు లేవు.

'విక్టరీ' మధుసూదనరావు శత జయంతి ఉత్సవం

ప్రముఖ దర్శక దిగ్గజం విక్టరీ మధుసూదనరావు శత జయంతి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. వీరమాచినేని మధుసూదనరావు జూన్ 14, 1923లో జన్మించారు. ఆయన శత జయంతి ఉత్సవం జూన్ 11వ తేదీన హైదరాబాద్‌లోని హోటల్ దస్పల్లాలో జరుగనుంది. ఈ కార్యక్రమానికి మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యానాయుడు ముఖ్య అతిథిగా విచ్చేయనున్నారు. ఈ సందర్భంగా నిర్మాతల మండలి కౌన్సిల్ హాల్‌లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో దర్శకుడు కోదండరామిరెడ్డి మాట్లాడుతూ, 'మధుసూదన రావు వంటి మహానుభావుడి దగ్గర నేను శిష్యరికం చేయడం అదృష్టంగా భావిస్తున్నాను. యన్‌టిఆర్, ఏఎన్నార్, కృష్ణ, శోభన్‌బాబు, కృష్ణంరాజు ఇలా చాలా మంది స్టార్ హీరోలకు సూపర్‌హిట్‌లు ఇచ్చారు. మనిషిగా ఆయన మన ముందు లేకపోయినా దర్శకుడిగా ఆయన ప్రతిభ మరికొన్ని వందల యేళ్లు బతికే ఉంటుంది' అని చెప్పారు.
మధుసూదనరావు కుమార్తె వాణిదేవి మాట్లాడుతూ,'మా అమ్మా, నాన్నలు కమ్యూనిజం భావాలుగల వ్యక్తులు. ఇద్దరూ ప్రజానాట్య మండలిలో పనిచేశారు. అందుకే వారికి ఆప్యాయతలు, ప్రేమలు తప్ప అంతస్తుల తారతమ్యాలు ఉండేవి కావు. ఆయన సినిమాల్లోని పాటలు, మాటలు ఎంతో అర్థవంతంగా ఉండేవి. పరిశ్రమ మనుగడకు నిర్మాతే ప్రాణమని భావించారు. ఆయన శత జయంతిని ఘనంగా జరుపుతున్నాం' అని తెలిపారు.


శివాజీరాజా, వాణిదేవి, కోదండరామిరెడ్డి

రింగా రింగా రోసే..

సస్పెన్స్, క్రైమ్ థ్రిల్లర్ జోనర్‌లో వచ్చే సినిమాల్లో రొమాంటిక్, లవ్ ట్రాక్ సాంగ్స్ ఎక్కువగా ఉండవు. కానీ 'అథర్వ' చిత్రంలో అన్ని రకాల ఎమోషన్స్, సాంగ్స్ ఉన్నాయి. తాజాగా ఈ చిత్రం నుంచి ఓ క్యాచీ పాటను మేకర్లు విడుదల చేశారు. నూతలపాటి నరసింహం, అనసూయమ్మ సమర్పణలో పెగ్గో ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై ఈ చిత్రం రూపొందుతోంది. ఈ సినిమాలో కార్తీక్‌రాజు, సిమ్రాన్ చౌదరి, ఐరా హీరో,హీరోయిన్లుగా నటిస్తున్నారు. మహేష్‌రెడ్డి దర్శకత్వం వహిస్తుండగా సుభాష్ నూతలపాటి నిర్మిస్తున్నారు. విజయ, ఝాన్సీ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్స్‌గా వ్యవహరిస్తున్నారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ సినిమాని తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో ఏకకాలంలో ఎంతో గ్రాండ్‌గా రిలీజ్ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.మ్యూజిక్ డైరెక్టర్ శ్రీ చరణ్ పాకాల పుట్టిన రోజు సందర్భంగా ఈ సినిమా నుంచి 'రింగా రింగా రోసే.. పిల్లా నిన్ను చూసే..' సాంగ్‌ను చిత్రబృందం విడుదల చేసింది. శ్రీచరణ్ పాకాల బాణీ, కిట్టు విస్సాప్రగడ సాహిత్యం, జావెద్ అలీ గాత్రం అన్నీ చక్కగా కుదిరాయి. ఇక డ్యాన్స్ మాస్టర్ రాజ్ కృష్ణ కొరియోగ్రఫీ చూడచక్కగా ఉంది. ఈ సాంగ్ రిలీజ్ ఈవెంట్‌లో దర్శక, నిర్మాతలు మాట్లాడుతూ,'మేం విడుదల చేసిన టీజర్‌కు ప్రేక్షకులనుండి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఆ టీజర్‌లోనే ఇది ఒక ఇన్వెస్టిగేషన్ థ్రిల్లర్ అని తెలియజేశాం. హీరో చిన్నతనం నుండి హీరోయిన్‌ను ప్రేమిస్తుంటాడు కానీ చెప్పలేక పోతాడు. ఆలా తన ఫీలింగ్‌ను సినిమాలో ఈ పాటతో చెప్పే ప్రయత్నం చేస్తాడు' అని అన్నారు.


సిమ్రాన్ చౌదరి, కార్తీక్‌రాజు

నవచిత్రం


నాని, సంతోష్ శోభన్, దుల్కర్ సల్మాన్

వేసవిలో చల్లని చిరుగాలి లాంటి సినిమా..

స్వప్న సినిమా నిర్మాణంలో నందిని రెడ్డి దర్శకురాలిగా సంతోష్ శోభన్, మాళవిక నాయర్ ప్రధాన పాత్రలలో రూపొందిన చిత్రం 'అన్నీ మంచి శకునములే'. మిత్ర వింద మూవీస్‌తో కలిసి ప్రియాంక దత్ ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈనెల 18న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతున్న నేపథ్యంలో ప్రీ రిలీజ్ ఈవెంట్ శిల్పకలావేదికలో ఆహ్లాదకరంగా జరిగింది. ఈ సందర్భంగా దుల్కర్ సల్మాన్ మాట్లాడుతూ, వైజయంతి మా ఫ్యామిలీ లాంటి సంస్థ. వీరితో అవకాశం వస్తే వదులుకోను. సంతోష్ ఇందులో చాలా ఛార్మింగ్‌గా ఉన్నాడు. కామెడీ టైమింగ్ బాగుంది' అని అన్నారు.నాని మాట్లాడుతూ, 'దర్శకురాలు నందినీ స్పెషల్ మూవీ చేసింది. ఈ సినిమా ట్రైలర్ లడ్డూలా ఉంది. అన్ని శాఖలు బాగా కుదిరాయి. మాళవిక నటించిన 'ఎవడే సుబ్రహ్మణ్యం'కు మంచి పేరు వచ్చింది. సంతోష్‌లో చాలా ఈజ్ ఉంది. నందినికి మరో నాని సంతోష్ రూపంలో దొరికాడు. అందరికీ గుర్తుండేలా ఈ సినిమా స్పెషల్ మూవీ అవుతుంది. 18న మార్నింగ్ షోకు వస్తున్నాను. మీరూ రండి. రిలీజ్ కు ముందు అన్నీ మంచి శకునములే కనిపిస్తున్నాయి' అని చెప్పారు. నటి గౌతమి మాట్లాడుతూ,'సమ్మర్‌లో కూల్ సినిమా అంటున్నాం. కానీ ఫ్యామిలీలో గొడవలు ఉన్నాయి. అలాగే అన్నీ అంశాలు ఉన్న ఈ సినిమా హృదయాన్ని టచ్ చేస్తుంది' అని తెలిపారు. 'ఈ సినిమాతో 24 ఏళ్ల తర్వాత రీ ఎంట్రీ ఇచ్చాను. సినిమా బాగా వచ్చింది. లెజెండ్రీ నటీనటులు నటించారు. ఇందులో నటించడం చాలా ఆనందంగా ఉంది' అని తెలిపారు. నిర్మాత స్వప్నాదత్ మాట్లాడుతూ, 'ఈనెల 18న గొప్ప సినిమా మీ ముందుకు వస్తుంది. మన అమ్మమ్మగారి ఇంటికివెళ్లి మామిడికాయ తిన్నంత హ్యాపీ ఫీలింగ్ కలుగుతుంది' అని అన్నారు. 'నానితో 'అలా మొదలైంది' సినిమా తీశాను. ఈ రోజు తనతోపాటు దుల్కర్ ముఖ్య అతిథిగా రావడం ఆనందంగా ఉంది. వైజయంతిలో సినిమా చేయటం అదృష్టం. ఓ మంచి సినిమాని మీ ముందుకు తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నాం. ఆశీర్వదించండి' అని చెప్పారు.

నాకు మొదటగా చెక్ ఇచ్చిన ప్రియాంక అక్కని మర్చిపోలేను. నా మొదటి సినిమాను నాని చూసినప్పుడు థియేటర్‌లో నిల్చుని చూశారు. అదేమిటంటే, తన సినిమా కూడా అలాగే చూస్తానని అన్నారు. ఆయన సపోర్ట్‌కు థ్యాంక్స్. ఇక దుల్కర్ సల్మాన్ చాలా నార్మల్‌గా ఉంటారు. నేను సీతారామం మ్యూజికల్ ఫేవరేట్ అయ్యాను. వైజయంతి మూవీస్ నుంచి చాలా నేర్చుకున్నాను. స్వప్న అక్క చాలా హార్డ్ వర్కర్. నందినీ రెడ్డి దర్శకత్వంలో నటించడం చాలా హ్యాపీగా వుంది. ఇంతమంది సీనియర్స్‌తో పనిచేయడం గౌరవంగా, అదృష్టంగా భావిస్తున్నాను. ఈ సినిమా చూశాక మీ మనసు తేలిక అవుతుంది.
- హీరో సంతోష్ శోభన్

నటిగా నాకు చక్కటి గౌరవాన్ని ఇచ్చారు. 'ఎవడే..' సినిమా నుంచి మంచి గ్రోత్ ఇచ్చారు. రాజేంద్రప్రసాద్, వాసుకీ, నరేష్ ఇలా అందరితో, ముఖ్యంగా సంతోష్‌తో నటించడం చాలా సంతోషంగా ఉంది. ఈ సినిమా వేసవికి చిరుగాలిలా ఉంటుంది.
- హీరోయిన్ మాళవిక నాయర్

ఛూ మంతర్ షురూ..

'ఛూ మంతర్' అంటూ మంత్రగాడు మంత్రం వేసి మాయ చేస్తాడని అందరికి తెలిసిన విషయమే. ఇలా మాయ చేయటానికి అద్వితీయ మూవీస్ పతాకంపై బి.కల్యాణ్ కుమార్‌ని దర్శకునిగా పరిచయం చేస్తూ వెంకట్ కిరణ్ కుమార్ కాళ్లకూరి నిర్మాతగా 'ఛూ మంతర్' చిత్రాన్ని నిర్మిస్తున్నారు. చరణ్ లక్కరాజు, యశ శ్రీ జంటగా నటిస్తోన్న ఈ సినిమాని ఫిలింనగర్‌లోని కాఫీషాపులో లాంఛనంగా మేకర్స్ ప్రారంభించారు. ముహూర్తపు సన్నివేశానికి 'ఎబిసిడి' చిత్ర దర్శకుడు సంజీవ్‌రెడ్డి క్లాప్‌నివ్వగా, నిర్మాత కిరణ్ తల్లి శ్రీలక్ష్మి కెమెరా స్విచ్చాన్ చేశారు. 'ఉరి' చిత్ర దర్శకుడు శ్రీనివాస్ తొలిషాట్‌కు దర్శకత్వం వహించారు. ఈ సందర్భంగా నిర్మాత మాట్లాడుతూ, 'తొలిషెడ్యూల్ రెగ్యులర్ చిత్రీకరణ ఈ రోజునుండి స్టార్ట్ చేస్తాం. ఇదే బ్యానర్‌లో నిర్మించిన 'గ్రే' సినిమా ఈనెల 26న రిలీజ్ చేస్తున్నాం. రెండవ సినిమాగా 'హాష్‌టాగ్ కృష్ణారామ' చిత్రాన్ని, ఓ సరికొత్త కాన్సెప్ట్‌తో రాబోతున్న 'ఛూ మంతర్'ని మా బ్యానర్లో మూడో సినిమాగా నిర్మిస్తున్నాం' అని చెప్పారు.


చరణ్ లక్కరాజు, యశ శ్రీ

ఆగస్ట్ 12న దుబాయ్‌లో టీఎఫ్‌సీసీ నంది అవార్డులు

రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వ సహాయ సహకారాలతో తెలంగాణ ఫిలిం ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో 'టీఎఫ్‌సీసీ నంది అవార్డ్స్ - సౌత్ ఇండియా 2023' వేడుకలు ఆగస్టు 12న దుబాయ్‌లోని వరల్డ్ ట్రేడ్ సెంటర్‌లో ఘనంగా నిర్వహించబోతున్నారు. దీని కోసం 13 మంది జ్యూరీ సభ్యులను ఎంపిక చేసుకున్న సందర్భంగా ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో టియఫ్‌సీసీ ఛైర్మన్ డా.ప్రతాని రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ,'2021-22 సంవత్సరంలో విడుదలైన చిత్రాల వాళ్లు టీఎఫ్‌సీసీ వెబ్‌సైట్‌లో అప్లయ్ చేసుకోవచ్చు. దీని చివరి తేదీ జూన్ 15. ఆగస్టు 12న దుబాయ్ ప్రిన్స్ చేతుల మీదుగా నంది అవార్డులు ఇవ్వనున్నాం. మురళీ మోహన్, సుమన్, ప్రసన్న కుమార్, యస్.వి. కృష్ణారెడ్డి, రోజా రమణి, శివాజీరాజా, బి.గోపాల్, విజయేంద్ర ప్రసాద్, మాదాల రవి, మిట్టపల్లి సురేంద్ర, రేలంగి నరసింహారావు, ఎం.వి.రాధాకృష్ణ, సెంథిల్, జర్నలిస్ట్ ప్రభు, శేఖర్ మాస్టర్ తదితరులు నంది అవార్డు జ్యూరీ కమిటీ సభ్యులు. వీరు సెలెక్ట్ చేసిన వారికి ఈ వేడుకల్లో గోల్డ్, సిల్వర్, బ్రోంజ్, కాపర్ అవార్డ్స్ ఇస్తారు. ఎన్టీఆర్ స్మారక అవార్డు, ఎఎన్‌ఆర్ స్మారక అవార్డు, సూపర్ స్టార్ కృష్ణ స్మారక అవార్డు, రెబల్ స్టార్ కృష్ణం రాజు స్మారక అవార్డు, అల్లు రామలింగయ్య స్మారక అవార్డు, దర్శకరత్న దాసరి నారాయణరావు స్మారక అవార్డు, కాంతారావు స్మారక అవార్డులతోపాటు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు ప్రత్యేక అవార్డులను బహూకరించనున్నారు' అని చెప్పారు.



సుమన్, మురళీమోహన్, ఆర్.కె.గౌడ్, ప్రసన్నకుమార్, బి.గోపాల్

ప్రత్యక్ష దైవం షిర్డిసాయి

దత్త ఫిలిమ్స్ నిర్మాణంలో మచ్చా రామలింగారెడ్డి షిర్డిసాయిగా ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'ప్రత్యక్ష దైవం షిర్డిసాయి'. భానుచందర్, సీత ముఖ్య పాత్రలు పోషించిన ఈ చిత్ర ఆడియో, వీడియో పాటల ప్రదర్శన ప్రసాద్ ల్యాబ్‌లో జరిగింది. శ్రీభంసాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో విశ్రాంత ఇన్ కంటాక్స్ ప్రిన్సిపల్ చీఫ్ కమీషనర్ నరసింహప్ప అధ్యక్షతన జరిగిన ఈ పాటల ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా దర్శకులు ఓం సాయి ప్రకాష్ మాట్లాడుతూ, 'సాయితత్వాన్ని ప్రచారం చేయడానికే తనను కర్ణాటక పంపించారు. మచ్చా రామలింగారెడ్డి సాయిపాత్రను ధరించి సాయిభక్తుల అనుభవాలతో చిత్రం తీయడం అభినందనీయం' అని చెప్పారు. చీఫ్ కమీషనర్ నరసింహప్ప మాట్లాడుతూ, 'సాయితత్వాన్ని జనంలోకి తీసుకొనిపోవడానికి సినిమా మీడియా బాగా ఉపయోగపడుతుంది. యువతరంలో ఆధ్యాత్మికతను పెంపొందించడానికి ఈ చిత్రాన్ని మచ్చా రామలింగారెడ్డి నిర్మించడం గొప్ప విషయం. భక్తిరస చిత్రాన్ని యం.ఆర్.రెడ్డి నిర్మించడం అభినందనీయమని కమీషనర్ జీవన్ లాల్ అన్నారు. ఈ కార్యక్రమంలో దర్శకులు కొండవీటి సత్యం, నిర్మాతలు వెంకట్, సుబ్బారావు, సంగీతదర్శకులు కిషన్ కవాడియా రేలంగి నరసింహారావు, పాటల రచయిత బిక్కికృష్ణ, ఎసిపి రామ్‌దాస్ తేజ, లయన్ డా.విజయ్ కుమార్, వి.డి.రాజగోపాల్, శ్రీమతి గిడుగు కాంతికృష్ణ, తదితరులు పాల్గొని చిత్ర విజయాన్ని ఆకాంక్షించారు.


మచ్చా రామలింగారెడ్డి, సీత

Printed and Published by Nandayla Narsimha Reddy on behalf of Navatelangana Printers Private Limited, Printed at Navatelangana Printers Private Limited Nallapaneni Kasaiah Nagar, Tallampadu, Khammam-507170, Telangana State, Published at Navatelangana Printers Private Limited, Nallapaneni Kasaiah Nagar, Tallampadu, Khammam-507170, Editor : R.Sudha Bhaskar. TEL TEL/2015/60886